అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
మంగళవారం 14-11-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 313
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
10 పేజీలు + టాబ్లాయిడ్ 12 పేజీలు వెల : 6.50

ఆర్థిక నేరస్థులకు సంకెళ్లు వేయొద్దు

- కొత్త క్రిమినల్ చట్టాలకు మార్పులు
- సిఫార్సు చేసిన పార్లమెంటరీ కమిటీ



న్యూఢిల్లీ : ఆర్థిక నేరాలకు పాల్పడి కస్టడీకి తీసుకున్న వారి చేతికి సంకెళ్లు వేయొద్దని పార్లమెంటరీ కమిటీ సిఫారసు చేసింది. బీజేపీ ఎంపీ బ్రిజ్‌లాల్ నేతృత్వంలోని హెూం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కొత్త క్రిమినల్ చట్టాలకు మార్పులను సూచించింది. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్) ప్రకారం ఒక ఆర్థిక నేరగాడిని అరెస్టు చేసిన మొదటి ...9లో


ఎన్నికల ప్రచారంలో సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం

పాలేరులో ఎర్రజెండా ఎగరటం ఖాయం

ఇది ధన బలానికి.. జన బలానికి.. మధ్య పోటీ

- రంగులు మార్చే రాజకీయాలను చిత్తుగా ఓడించాలి
- జనం కోసం నికరంగా నిలిచే వారినే గెలిపించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని
- పలు నియోజకవర్గాల్లో ప్రచారాలు

నవతెలంగాణ-నేలకొండపల్లి/విలేకరులు

ఈనెల 30న పాలేరులో జరుగుతున్న ఎన్నికల్లో ధన బలానికి.. జన బలానికి.. మధ్య పోటీ జరుగుతుందని, ఈ ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరటం ఖాయమని సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మోటాపురం, రాజేశ్వరపురం, అమ్మగూడెం, చెన్నారం, కొత్తూరు, మంగ్రాజుపల్లి గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు ...6లో



ఇండ్ల స్థలాలు, సాగు భూమి పంచిన చరిత్ర ఎర్రజెండాదే

- నల్లగొండ అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

వివరాలు 6లో..

అపార్టుమెంట్‌లో అగ్నిప్రమాదం



తొమ్మిది మంది మృతి

- మృతుల్లో ఆరుగురిది ఒకే కుటుంబం
- పలువురికి తీవ్ర అస్వస్థత
- సెల్లార్‌లో అక్రమంగా నిల్వచేసిన రసాయనాలే ప్రమాదానికి కారణం
- ఘటన స్థలాన్ని సందర్శించిన మంత్రులు
- కెమికల్ డబ్బాల వల్లనే ఇంత తీవ్రత : అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖ



నవతెలంగాణ -సుల్తాన్ బజార్/మెహిదీపట్నం/సిటీబ్యూరో

హైదరాబాద్ నడి బొడ్డులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నివాస సముదాయంలో అక్రమంగా నిల్వచేసిన రసాయనాలు పేలిన ఘటనలో తొమ్మిది మంది మృతి చెందారు. అపార్ట్‌మెంట్‌లోని పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రమాదంలో చిక్కుకున్న 21 మందిని అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, డీఆర్ఎఫ్ బృందాలు రక్షించాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నాంపల్లి ప్రాంతంలోని బజార్‌ఘాట్‌కు చెందిన వ్యాపారవేత్త రమేష్ జైశ్వాల్‌కు చెందిన బాలాజీ రెసిడెన్సీ (జీ ప్లెస్ ఫోర్) నాలుగు అంతస్తుల భవనంలో సోమవారం ఉదయం 9.30గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగింది. భవనంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో అనుమానస్పదంగా మంటలు చెలరేగాయి. అదే సమయంలో అక్కడ అక్రమంగా ప్లాస్టిక్ డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన బెంజీన్ నైట్రేట్ ద్రావణానికి మంటలు అంటుకోవడంతో నిమిషాల వ్యవధిలోనే నాలుగు ఫ్లోర్లకు వ్యాపించాయి. మండే గుణం కలిగిన రసాయనాలు కావడంతో మంటల తీవ్రతతో పాటు దట్టమైన పొగలు కమ్మేయడంతో అపార్ట్‌మెంట్లో నివాసం ఉంటున్నవారు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. అయితే అప్పటికే మెట్ల మార్గంలో నల్లటి పొగలు కమ్మేయడంతో ...6లో

గవర్నర్, సీఎం దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు 5 లక్షల పరిహారం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నాంపల్లి బజార్‌ఘాట్ అగ్నిప్రమాదలో 9 మంది మృతి చెందిన ఘటనపై, గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం ...6లో

విచారణ జరిపించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నాంపల్లి బజార్‌ఘాట్ ప్రమాదంపై విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 9 మంది వ్యక్తుల ...6లో

రేవంత్ రెడ్డి విచారం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నాంపల్లి బజార్‌ఘాట్‌లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ అగ్ని ప్రమాదాలకు ...6లో

ఉపసంహరణకు రేపటి వరకు గడువు

- ప్రారంభమైన బుజ్జగింపుల పర్వం



వివరాలు 9లో..

17న తెలంగాణకు రాహుల్..



- ఆరు రోజులపాటు ఎన్నికల ప్రచారం

వివరాలు 9లో..

మోడీది మొసలి కన్నీరు

- ఇన్నేండ్లు వర్గీకరణ బిల్లు ఎందుకు పెట్టలేదు?
- మాదిగల ఓట్ల కోసమే నాటకం..
- మనువాద బీజేపీకి మాదిగల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టొద్దు : కేవీపీఎస్

వివరాలు 9లో..

కాంగ్రెస్ వస్తే ఆగమాగమే

వ్యవసాయం గురించి రాహుల్‌కు ఏం తెలుసు?

- గోదావరి వరదల కట్టడికి కరకట్ట కట్టి తీరుతాం..
- ఆరునూరైనా... గెలుపు తథ్యం : ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్



నవతెలంగాణ-బూర్గంపాడు/నర్సంపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వస్తే ఆగమాగమేనని, అందుకే ఓటు అలవోకగా వేయొద్దని, మీరు వేసే ఓటు ఐదేండ్ల భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని సీఎం కేసీఆర్ అన్నారు. ధరణి తీసి బంగాళాఖాతంలో వేస్తమని కాంగ్రెస్ అంటుందని, ధరణిని వేస్తారా? రైతులను వేస్తారా? అసలు మీ పాలసీ ఏంది? అంటూ ఎన్నిసార్లు అడిగినా కాంగ్రెస్ నుంచి సమాధానం రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి వరదల ముంపు నివారణకు కరకట్టను కట్టితీరుతామని హామీ ఇచ్చారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం, పినపాక, వరంగల్ జిల్లా నర్సంపేట ...9లో

కుట్రలతో గెలిచేందుకు బీఆర్ఎస్ యత్నం



గువ్వల బాలరాజుపై దాడి అంతా డ్రామా

- ప్రశాంత్ కిషోర్ వ్యూహకర్తగా ఉంటే ఇలాంటి కుట్రలు సాధారణం
- రాజకీయ లబ్ది కోసమే ఇలాంటి నాటకాలు
- ప్రభాకర్ రెడ్డిపై దాడి చేసిన రాజు రిమాండ్ రిపోర్ట్‌ను ఎందుకు బయటపెట్టడం లేదు? : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ నేతలు కుట్రలతో గెలవాలని చూస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి ఆదివారం తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. గువ్వల బాలరాజుపై దాడి విషయంలో తమపై కేటీఆర్ ఆరోపణలు తగవన్నారు. గువ్వల బాలరాజే అడ్డువచ్చిన వారిపై దాడి చేశారని ఆరోపించారు. ఇదంతా ప్రశాంత్ కిషోర్ స్ట్రాటజీ అని.. ఆయన ఎక్కడ ఉంటే అక్కడ ఇలాంటి డ్రామాలు సాధారణమని అన్నారు. గువ్వల బాలరాజు ...9లో

శ్రామికవర్గ నేత బాసుదేవ ఆచార్య ఇకలేరు



అనారోగ్యంతో హైదరాబాద్‌లో కన్నుమూత

- కార్మికోద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆచార్య
- బెంగాల్ నుంచి తొమ్మిదిసార్లు ఎంపీగా గెలిచిన ఘనత
- సీపీఐ (ఎం), సీఐటీయూ సంతాపం...
- బెంగాల్‌కు భౌతికకాయం తరలింపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శ్రామికవర్గ సీనియర్ నేత, ప్రముఖ పార్లమెంటేరియన్ బాసుదేవ ఆచార్య (82) ఇక లేరు. సుదీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో సోమవారం తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్‌లోని డీఏవీ స్కూల్‌లో పనిచేసిన ఆయన భార్య ఇటీవల మరణించారు. ఆచార్యకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన మరణం పట్ల సీఐటీయూ అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కే.హేమలత, ...6లో

ఈఎస్ఐలో మరో కుంభకోణం..?

టెలిమెడిసిన్ సేవల పేరుతో డబ్బు కాజేసే యత్నం

- సంబంధం లేని ఐఎంఓల సంతకాల కోసం ఒత్తిడి
- దీంతో రోగులుగా మారుతున్న డాక్టర్లు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రాజకీయ వేడి రంజుగా సాగుతున్నది. మంత్రులు వారి వారి నియోజకవర్గాల్లో మళ్లీ గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. అదే బాటలో కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి కూడా ప్రచారంలో బిజీ బిజీగా గడుపుతున్నారు. అదే సమయంలో ఆ శాఖలో మరో కుంభకోణానికి కొంతమంది ఉన్నతాధికారులు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో వెలుగులోకి వచ్చిన కుంభకోణం నుంచి పూర్తిగా కోలుకోక ముందే... ప్రస్తుతమున్న కొంతమంది ఉన్నతాధికారులు టెలి మెడిసిన్ సేవల పేరుతో డబ్బు కాజేసే ప్రయత్నం చేస్తున్నట్టు సమాచారం.

ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో టెలి మెడిసిన్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని గతంలో నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు డిస్పెన్సరీలను రెండుగా విభజించారు. కొన్ని డిస్పెన్సరీలను వీఆర్ టెలిహెల్త్ పరిధిలోకి తీసుకొచ్చారు. 2017 నుంచి 2019 వరకు ఆయా డిస్పెన్సరీల్లో అవసరమైన రోగులకు ఈసీజీలు తీసి వారి ప్యానెల్ ఆఫ్ డాక్టర్స్‌కు పంపించి అవసరమైన సలహాలిప్పించడం ఈ సేవల లక్ష్యం. వారికి ఈ సేవలను అప్పగించే క్రమంలో ఆయా డిస్పెన్సరీల ఇన్‌ఛార్జ్ మెడికల్ ఆఫీసర్లను స్థలాన్ని సమకూర్చాలని ఉన్నతాధికారులు కోరారు. దీంతో ఆయా ఐఎంఓలు తమ డిస్పెన్సరీల్లో వారికి అవసరమైన స్థలాన్ని కేటాయించారు. అయితే వీఆర్ టెలిహెల్త్ సర్వీసెస్ సిబ్బంది హాజరు, సేవల పర్యవేక్షణ వంటి అంశాలను ఐఎంఓల పరిధిలోకి తీసుకురాలేదు. ఇదే కాలంలో ఈఎస్ఐలో మందుల కుంభకోణం వెలుగులోకి రావడం, ఇతర కారణాలతో వీఆర్ టెలీ హెల్త్ సంస్థకు చెల్లింపులు సాధ్యం కాలేదు.

తాజాగా మరోసారి ఈ అంశాన్ని అధికారులు తెరపైకి తీసుకువచ్చారు. వీఆర్ టెలీ హెల్త్ కు చెల్లింపులు చేయాలని నిర్ణయించారు. వెంటనే ఏ సంబంధం లేని ఐఎంఓలకు వీఆర్ టెలిహెల్త్‌కు సంబంధించిన ప్రూఫ్ ఆఫ్ వర్క్‌ను సమర్పించాలని ఐఎంఓలను కోరుతూ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ జాయింట్ డైరెక్టర్ (మెడికల్) ఈ ఏడాది ఏప్రిల్ 28న మెమో జారీ చేశారు. మే ఐదులోపు సమర్పించాలని కోరారు. దీంతో సమస్య మొదలైంది. వీఆర్ టెలిహెల్త్‌కు సంబంధించిన రికార్డుల మెయింటనెన్స్ డిస్పెన్సరీల స్థాయిలో చేయకపోవడంతో ప్రూఫ్ ఆఫ్ వర్ ను ఎలా సమర్పించాలో అర్థం కాక ఐఎంఓలు తలలు పట్టుకున్నారు. కొంత మంది మా వల్ల కాదంటూ తేల్చి చెప్పినట్టు సమాచారం. అలాంటి వారిని టార్గెట్ చేసిన అధికారులు సంతకం చేయాలని లేదంటే ...9లో



స్కామ్‌ను అడ్డుకోండి

- టెలి మెడిసిన్ పేరుతో బోగస్ కంపెనీలకు..కోట్ల రూపాయల చెల్లింపులు ఆపాలి
- ఉన్నతాధికారులు చేస్తున్న దందాపై విచారణ చేపట్టాలి : సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం. శ్రీనివాస్

నవతెలంగాణ - ముషీరాబాద్

ఈఎస్ఐలో కొనసాగుతున్న స్కామ్‌ను అడ్డుకోవాలని, టెలి మెడిసిన్ పేరుతో బోగస్ కంపెనీలకు కోట్ల రూపాయల చెల్లింపులు ఆపాలని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ అన్నారు. సోమవారం హైదరాబాద్ గోల్కొండ క్రాస్ రోడ్డులోని సీపీఐ(ఎం) నగర కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ...9లో

ముచ్చటగా మూడోసారి ఎగరనున్న గులాబీ జెండా

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణలో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగర నుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ సంకలనం చేసిన, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై విశ్లేషణ "కాంగ్రెస్ చేసిందేంది?" అనే పుస్తకాన్ని సోమవారం ప్రగతి భవన్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎంత స్థితప్రజ్ఞత కలవారో గతంలో రెండుసార్లు ఎన్నికల్లో రుజువు అయ్యిందని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న అభివద్ధి మరింత ముందుకు సాగాలంటే కేసీఆర్ మరోసారి అధికారంలోకి రావాలని ప్రజలు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వానికి ఆత్మలాంటిదని, కాంగ్రెస్ ఎన్ని టక్కుటమార గజకర్ణ గోకర్ణ విద్యలను ప్రదర్శించినా గులాబీ గెలుపును ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ కన్నీళ్ళను తుడిచి బీడు భూములపై గంగమ్మను ప్రవహింపచేస్తున్న కేసీఆర్ ను తెలంగాణ తన గుండెల్లో దాచుకుంటుందని అన్నారు. కాంగ్రెసు మోసాలను కళ్ళకు కట్టినట్టుగా పుస్తకాన్ని వెలువరించిన జూలూరు గౌరీశంకర్‌ను ఈ సందర్భంగా కేటీఆర్ అభినందించారు. తెలంగాణలో విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా విశ్వకర్మల చేతివత్తులను ఆధునీకరించి వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

ముదిరాజ్‌లను అణిచేసింది కాంగ్రెసే..

- పిట్టల రవీందర్ ముదిరాజ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వెనుకబడిన తరగతుల్లో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజ్ సామాజిక తరగతిని రాజకీయ, ఆర్థిక, సామాజి కంగా కాంగ్రెస్ పార్టీ అణచి వేసిందని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మెన్ పిట్టల రవీందర్ ముదిరాజ్ విమర్శించారు.

సోమ వారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ కాసు బ్రహ్మానంద రెడ్డి కాలంలో నియమిం చిన అనంత రామన్ కమిషన్ నివేదికలో బీసీలను ఏబీసీడీ లుగా వర్గీకరించే క్రమంలో ముదిరాజులను బీసీఏ లో చేర్చటానికి బదులుగా బీసీ డీ లోకి మార్చారని తెలిపారు. దీంతో వారికి రిజర్వేషన్లలో అన్యాయం జరుగు తున్నదని పేర్కొన్నారు.

12 ఏండ్లుగా సుప్రీం కోర్టులో పెండింగ్ లో ఉన్న ముదిరాజుల రిజర్వేషన్ అంశాన్ని పరిష్కరించాలనే కృత నిశ్చయంతో బీఆర్ఎస్ ప్రభుత్వం చొరవ తీసుకున్న దని తెలిపారు. సుప్రీం కోర్టు నుంచి తెలంగాణ బీసీ కమిషన్ అంతిమ పరిష్కారం సూచించే విధంగా చర్యలు తీసుకున్న దని గుర్తుకు చేశారు. కాంగ్రెస్ పార్టీ మత్స్య రంగాన్ని కూడా మరిచి పోయిందని తెలిపారు.

చర్యలు తీసుకోండి

- హైదరాబాద్ కలెక్టర్‌కు రెవెన్యూశాఖ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నాంపల్లి అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆదుకోవాలని హైదరాబాద్ కలెక్టర్‌ను రెవెన్యూ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో రెవెన్యూ శాఖ జీవో నెంబర్ 2 (తేదీ 15.06.2015) ప్రకారం తీసుకున్న ఉపశమన చర్యల వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాలని సూచించారు.

ఒక్క ఓటుతో మూడు పార్టీలను దెబ్బకొట్టాలి

సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఒక్క ఓటుతో మూడు పార్టీలను దెబ్బకొట్టాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ఓటర్లకు పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో ఆ పార్టీ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ, ఎన్.బాలమల్లేశ్, ఇటి నర్సింహాలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ దాని మిత్రులైన ఎంఐఎం, బీజేపీలకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని కాంగ్రెస్‌తో పాటు కొత్తగూడెంలో సీపీఐకి ఓటేసి గెలిపించాలని కోరారు. కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఎం, టీజేఎస్, ప్రజాపంథా మద్దతిస్తున్న సీపీఐకి గెలుపుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన కోదండరామ్, సీపీఐలను కేసీఆర్ పక్కనబెట్టారని తెలిపారు. ఆ పోరాటాన్ని వ్యతిరేకించిన తలసాని , ఎర్రబెల్లి వంటి వారిని క్యాబినెట్ మంత్రులుగా పెట్టుకున్నారని విమర్శించారు. తెలంగాణను వ్యతిరేకించిన ఎంఐఎం బీఆర్ఎస్ మిత్రులయ్యారనీ, మరో పక్క బీజేపీతోనూ స్నేహం చేస్తున్నారని తెలిపారు. అందుకే ఆ మూడు పార్టీలను ఓడించాల న్నారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేసిన బీజేపీకి ఓటేయడమేనని తెలిపారు. అభివృద్ధి చేశామని అందుకే తమకు ప్రజలు ఓట్లేస్తారని బీఆర్ఎస్ భావిస్తోందనీ, కానీ.. క్షేత్ర స్థాయిలో దానికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకం నుంచి మొదలు పేపర్‌లీకేజీలు, దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు తదితర హామీలన్నింటిలో ఫెయిలయ్యారని తెలిపారు. కాళేశ్వరం కడితే పిల్లర్ సహా కూలిపోయిందని ఎద్దేవా చేశారు. పది శాతం ఉన్న కమిషన్‌ను బీఆర్ఎస్ 50 శాతానికి పెంచిందని విమర్శించారు. అజీజ్‌పాషా మాట్లాడుతూ హైదరాబాద్‌లో రిగ్గింగ్ ఆపాలని డిమాండ్ చేశారు. చాడ మాట్లాడుతూ ఇటీవల బీఆర్ఎస్ అభ్యర్థులపై జరిగిన దాడులపై నిష్పాక్షిక విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఫామ్ నెం. యుఆర్‌సి-2

చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి ఇస్తున్న ప్రకటన (కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (బి) మరియు కంపెనీస్ (అథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క సబ్-సెక్షన్ (2)ను అనుసరించి, కంపెనీల చట్టం, 2013 యొక్క చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద మెసర్స్ **టెక్ ఏరో డివైసెస్**, భాగ్యస్వామ్య సంస్థ, ట్యాడ్ ఏరోస్పేస్ ఫాస్టనర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే పేరుతో వాటాల ద్వారా లిమిటెడ్ కంపెనీగా నమోదు చేసుకునేందుకు రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ ఎఫైర్స్ (ఐఐసిఏ) ప్లాట్ నెం.6,7,8 సెక్టార్ 5, ఐఎంటి మనెసర్, గురుగావ్-122050, హర్యానా, ఇండియా వారికి దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించుచున్నారు.

2) కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి:
స్క్రూలు, బోల్టులు, నట్లు మొదలైన అన్ని రకాల ఫాస్టెనింగ్ ప్రొడక్ట్స్ త్రెడెడ్ ఫాస్టనర్స్, నట్స్, బోల్టులు (బోల్ట్ స్టడ్స్ ఫాస్టనర్స్) స్క్రూలు, స్టడ్స్, క్లించింగ్ ఫాస్టనర్స్, హెక్స్ బోల్ట్స్, సెల్ఫ్-ట్యాపింగ్ స్క్రూలు, క్యాప్‌స్క్రూలు, ట్యాప్-ఎండ్ స్టడ్స్, డబుల్-ఎండ్ స్టడ్స్, కంటిన్యూయస్ త్రెడ్ స్టడ్స్, నాన్ త్రెడెడ్ ఫాస్టెనర్స్, ఫిన్ ఫాస్టనర్స్, రిటైనింగ్ రింగ్ ఫాస్టనర్స్, రివిట్ ఫాస్టనర్స్, బ్లైండ్ ఫాస్టనర్, రివిట్స్, డోవెల్ పిన్స్, స్నాప్ ఫాస్టనర్స్‌తో సహా తయారుచేయుట, ఎగుమతి, దిగుమతి, అమ్మకం, కొనుగోలు, వ్యాపారం చేయుట, రెసిడెన్షియల్, కమర్షియల్ మరియు ఇండస్ట్రియల్ కన్‌స్ట్రక్షన్ పరిశ్రమల కోసం మెటల్ స్ట్రిప్స్ మరియు గ్రేడ్స్ ఫాస్టెనింగ్ ప్రొడక్ట్స్ విస్తృతశ్రేణిలో ఇండస్ట్రియల్ బోల్ట్స్, నట్స్, వాషర్స్, స్క్రూల్ మొదలైన వాటితో ఇంజినీరింగ్ సెక్టార్స్ మరియు ఇతర హైటెక్ ఫీల్డ్స్ మరియు ఏరోస్పేస్ గ్రేడ్ ఓఇయం మెటీరియల్స్, టైటానియం, సూపర్‌ఎల్లాయిస్, కొర్రొసివ్ రెసిస్టెంట్ స్టీల్స్, స్టెయిన్‌లెస్ స్టీల్, ఏరోస్పేస్ సోలార్ ఎనర్జీతో తయారుచేయబడిన స్పెషల్ ఫాస్టనర్స్ మరియు ఏరోస్పేస్, మిలటరీ ఆర్మమెంట్, ఎవియానిక్స్‌తో ఎన్విరాన్‌మెంటల్ కండిషన్స్ మరియు ఆపరేటింగ్ విస్తృతశ్రేణి కొరకు ప్రెసిషన్-ఇంజనీర్డ్ హింజెస్, లేచస్ మరియు ఫాస్టనర్స్ తయారుచేయుట.
II. కట్టింగ్ టూల్స్, త్రెడ్డింగ్ టూల్స్, గ్రైండింగ్ టూల్స్, గేజులు, మెజరింగ్ టూల్స్, ప్రెస్ టూల్స్ మరియు అన్ని రకాల ప్రెసిషన్ ఇన్‌స్ట్రుమెంట్స్, చిన్న టూల్స్, ఇన్‌స్ట్రుమెంట్స్ మరియు అనుబంధ పరికరాలు, అన్ని రకాల మెషిన్ టూల్స్, యంత్రాలు మరియు అన్ని రకాల అనుబంధ పరికరాలు ప్రిన్సిపల్స్ లేదా ఏజన్సీగా తయారు చేయుట, ఉత్పత్తి చేయుట, కొనుగోలు, అమ్మకం, ఎగుమతి, దిగుమతి, డీల్ చేయుట.
III టెస్ట్ రిగ్స్, టెస్ట్ పరికరాలు, గ్రౌండ్ హ్యాండ్లింగ్ పరికరాలు మరియు సర్వీసెస్ అసెంబ్లీ, ఎయిర్‌క్రాఫ్ట్, మిస్సైల్స్ మరియు స్పేస్ క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్. ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్స్ డిస్‌మాంటిలింగ్, అసెంబ్లీ, సెక్షన్స్ తయారి యొక్క ఇన్ సోర్సింగ్ వర్క్.

3) ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండమ్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క కాపీని టెక్ ఏరో కాంప్లెక్స్ కార్యాలయం, నెం.5-5-35/274, ప్లాట్ నెం.10 శక్తిపురం, ప్రశాంతి నగర్, ఐడిఏ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500 072, తెలంగాణ, ఇండియా వద్ద తనిఖీ చేసుకోవచ్చును.

4) ఇందుమూలంగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ దరఖాస్తుకు సంబంధించి అభ్యంతరాలున్న ఎవరైనా వ్యక్తి ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి ఇరవై ఒకటి రోజులలోగా రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఏ), ప్లాట్ నం.6,7,8, సెక్టర్ 5, ఐఎంటి, మానేసర్, గుర్గావ్ జిల్లా (హర్యానా)-122050 వారికి తెలియచేయవలెను. ఒక కాపీని కంపెనీ నమోదిత కార్యాలయంకు ఒక కాపీని కంపెనీ కార్యాలయంనకు మరియు తెలంగాణ రాష్ట్రంలోని కంపెనీల రిజిస్ట్రార్, 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్ఐ పోస్టు, తట్టిఅన్నారం, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్-500 068, తెలంగాణ, ఇండియా వారికి పంపవలెను.

తేది: 13-11-2023
ప్రదేశం : హైదరాబాద్
మెసర్స్ టెక్ ఏరో డివైసెస్ తరపున

ఫారం A
బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 6 క్రింద)
మెసర్స్ హెమారస్ థెరప్యూటిక్స్ లిమిటెడ్ యొక్క
రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు
సంబంధిత వివరాలు

1.	కార్పొరేట్ డెటార్ పేరు	మెసర్స్ హెమారస్ థెరప్యూటిక్స్ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేది	16/09/2003
3.	ఇన్‌కార్పొరేటెడ్ చేసిన/ రిజిస్టర్డు చేసిన కార్పొరేట్ డెటార్ క్రింది అథారిటీ	రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్‌ఓసి) హైదరాబాద్
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నెం./ లిమిటెడ్ లియబిలిటీ గుర్తింపు నెంబరు	U74220TG2003PLC041698
5.	కార్పొరేట్ డెటార్ యొక్క రిజిస్టర్డు ఆఫీసు మరియు ప్రిన్సిపల్ ఆఫీసు (ఏదేనిఉన్నచో) చిరునామా	ఇంటి నెం.770ఇ, పాత మా టీవీ కార్యాలయం ఎదురుగా, రోడ్ నెం.44, జూబ్లిహిల్స్, హైదరాబాద్, హైదరాబాద్,తెలంగాణ, ఇండియా-500033.
6	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది	07-11-2023 (ఆర్డర్ జారీ చేయబడిన తేదీ 07-11-2023 మరియు సర్టిఫైడ్ కాపీ ముట్టిన తేదీ: 10-11-2023)
7	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రక్రియ ముగింపు అంచనా తేది	05.05.2024
8	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	మలిరెడ్డి రమణారెడ్డి IBBI/IPA-003/IP-N-00308/2020-2021/13452
9	బోర్డుతో నమోదుచేసుకొన్నట్లు ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.202, ఇంటి నెం.8-3-191/155 (16/ఎ)సాయి సురభి రె సిడెన్సి, వెంగళరావు నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ, ఇండియా Email: hemarus.cirp@gmail.com ramanareddycsrp@gmail.com
10	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపుల కొరకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	మలిరెడ్డి రమణారెడ్డి,ఫ్లాట్ నెం.403,నిర్మల్ టవర్, ద్వారకాపురి కాలనీ, సాయిబాబా టెంపుల్ దగ్గర, పంజాగుట్ట,హైదరాబాద్-500082,తెలంగాణ, ఇండియా Email: hemarus.cirp@gmail.com ramanareddycsrp@gmail.com
11	క్లెయింలు దాఖలు చేయుటకు చివరి తేది	24-11-2023
12	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌చే నిర్ధారించిన సెక్షన్ 21లోని సబ్-సెక్షన్ (6ఎ) యొక్క సంబంధిత (బి)లో క్రెడిటార్ల తరగతులు, ఏవైనా ఉన్నచో	తరగతి/తరగతుల యొక్క పేరు వర్తించదు
13	తరగతిలోని క్రెడిటర్స్ యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు గుర్తించిన ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ యొక్క పేర్లు (ప్రతి తరగతికి మూడు పేర్లు)	1. వర్తించదు 2. వర్తించదు 3. వర్తించదు
14	(ఎ) సంబంధిత ఫారాలు మరియు (బి) అధీకృత ప్రతినిధుల వివరములు ఇక్కడ లభించును.	IBBI website or email to hemarus.cirp@gmail.com

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా గౌరవ **నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ వారి యొక్క ఆదేశాల మేరకు మెసర్స్ హెమారస్ థెరప్యూటిక్స్ లిమిటెడ్** యొక్క కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రక్రియ 07-11-2023 తేది నుండి ప్రారంభమైనది.

మెసర్స్ హెమారస్ థెరప్యూటిక్స్ లిమిటెడ్ యొక్క క్రెడిటర్లను రుజువులతో వారి క్లెయింలను 24-11-2023 తేదీన లేదా అంతకంటే ముందుగా ఎంట్రీ నెం.10లో పేర్కొన్న చిరునామాలో ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.

ఫైనాన్షియల్ క్రెడిటర్లు రుజువులతో వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే దాఖలుచేయాలి. అందరు ఇతర క్రెడిటర్లు రుజువులతోవారి క్లెయింలను నేరుగా, పోస్టుద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా దాఖలుచేయాలి.

తప్పుడు లేదా తప్పుదోవ పట్టించు క్లెయిం దాఖలుచేసినట్లయితే జరిమానాలు విధించబడతాయి.

సం/-
తేది:13-11-2023
ప్రదేశం: హైదరాబాద్
మలిరెడ్డి రమణారెడ్డి
ఇంటరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS

బ్రాంచ్ ఆఫీసు : # 5-122, అనుటెక్స్ ఎదురుగా, కెనరా నగర్, బోడుప్పల్ మెయిన్ రోడ్ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా-500092, మొబైల్ : 7625079230
ఇ-మెయిల్: ghatkesar@canfinhomes.com (CIN : L85110KA1987PLC008699)

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

క్రింది సంతకందారుడు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు అధీకృత అధికారి. సదరు అధికారివారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఋణగ్రహీత /సహ-ఋణగ్రహీత / హామీదారులకు నోటీసులో తెలిపిన బకాయి నోటీసు అందిన 60రోజుల లోగా చెల్లించమని కోరుతూ ఈ దిగువ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీతలు చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తిని సదరు నిబంధనలులోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని ఈ దిగువ తెలిపిన తేదీన క్రింది సంతకందారుడు స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

క్ర సం	ఋణగ్రహీతలు మరియు హామీదారుల పేర్లు	స్థిరాస్తుల వివరములు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనత తేది.
1)	శ్రీ పాముకుంట్ల రవిచంద్ర, తండ్రి : పి. నరసయ్య (దరఖాస్తుదారు) & శ్రీమతి పాముకుంట్ల సుగుణ, భర్త : పి. నరసయ్య (సహ-దరఖాస్తుదారు)	మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మండలం, ఎల్‌బి నగర్ సర్కిల్, జిహెచ్ఎంసి పరిధిలో, కొత్తపేట, మోహన్ నగర్, సర్వే నెం.లు.128, 130, 131లో ప్లాటు నెం.6లో, పడమర భాగంలో (మొత్తం 174.5 చ॥గ॥లు)లో 87.25 చ॥గ॥లు లేదా 72.94 చ॥మీ॥ల భూమి అవిభాజ్యమైన వాటా 50%, 1500 చ॥అ॥లు ప్లింత్ ఏరియా నిర్మించిన ఆర్‌సిసి, బ్లాక్ నెం.1, మొదటి అంతస్తు, సెమి ఫినిష్ ఇల్లు నందు 400 చ॥అ॥లు కార్ పార్కింగ్ స్పెస్ ఫ్లోర్ ఫ్లోర్ కలిగిన యావత్తు ఆస్తిని హద్దులు : ఉత్తరం : ప్లాటు నెం.1, దక్షిణం : 25 వెడల్పు గల రోడ్, తూర్పు : ప్లాటు నెం.6 తూర్పు భాగం, పడమర : ప్లాటు నెం.5.	01.08.2023	రూ. 63,31,615/- (అక్షరాలా అరవై మూడు లక్షల ముప్పై ఒక్క వేల ఆరు వందల పదిహేను రూపాయలు మాత్రమే)	13.11.2023
2)	శ్రీ ఎస్. విద్యాసాగర్, తండ్రి : రాజు మున్న స్వామి సిరిగుమల్ల (దరఖాస్తుదారు) & శ్రీ ఎస్. రాజు మున్న స్వామి, తండ్రి : శ్రీగులంతయ్య (సహ-దరఖాస్తుదారు) & శ్రీమతి గుండు శిల్ప, భర్త : ఎస్. విద్యాసాగర్ (సహ-దరఖాస్తుదారు-2) & శ్రీమతి ఎస్. సుజాత, భర్త : ఎస్ రాజు మున్నస్వామి (సహ-దరఖాస్తుదారు-3) & శ్రీ ఎస్. వినయ్ భరద్వాజ్, తండ్రి : రాజు మున్న స్వామి సిరిగుమల్ల సహ-దరఖాస్తుదారు) రాధా కృష్ణ & శ్రీమతి మాటూరి రేణుక	తెలంగాణ రాష్ట్రం, హైదరబాద్, మూసారాంబాగ్, మున్సిపల్ డోర్ నెం.16-11-150 (GHMC PTIN No 1061602247) లో ప్లింత్ ఏరియా 550 చ॥అ॥లులో 62.2 చ॥గ॥లు లేదా 51.83 చ॥మీ॥ల నందు ఉన్న ఎసిసి యావత్తు ఆస్తి. హద్దులు: ఉత్తరం : ఇంటి నెం.16-11-149, దక్షిణం : ఇంటి నెం.16-11-152, తూర్పు : లేన్, పడమర : 15-0 వెడల్పు గల రోడ్.	01.08.2023	రూ.40,99,983/- (అక్షరాలా నలభై లక్షల తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే)	13.11.2023

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను. సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన బకాయి మరియు వడ్డీ **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది : 13.11.2023, ప్రదేశం : ఘట్‌కేసర్
సం/- అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

అస్సెట్ రికన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ (ఆర్సిల్)

Arcil Premier ARC

ఆర్సిల్ యొక్క ట్రస్టీ-సిపిఎస్-001-6 ట్రస్ట్ & ఆర్సిల్-సిపిఎస్-021-1 యొక్క సామర్థ్యంలో- శ్రీ లలితా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) యొక్క ఆర్థిక ఆస్తులకు సంబంధించి ట్రస్ట్ ఏర్పాటు చేయబడింది.
ఆర్సిల్ కార్యాలయం: రిజిస్టర్డు ఆఫీసు: ది రూబి, 10వ అంతస్తు, 29 సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028. Website : www.arcil.co.in
CIN-U65999MH2002PLC134884

ఆన్‌లైన్ ఇ-వేలంతో పాటు బహిరంగ ప్రకటన ద్వారా విక్రయ ప్రకటన
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002తో (సర్ఫేసి యాక్ట్) పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9 కు అనుగుణంగా సంక్రమించిన అధికారాల ప్రకారం ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన జారీ చేయబడింది.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత/లకు మరియు హామీదారుడు(లు)కు లేదా తనఖాపెట్టినవారికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ అయినటువంటి అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, ఆర్సిల్-సిపిఎస్-001-6 ట్రస్ట్ (ఎస్‌బిఐ) మరియు ఆర్సిల్-సిపిఎస్-021-1 ట్రస్ట్ (ఎస్‌బిటిపి) ("ఆర్సిల్")& స్టేట్ బ్యాంక్ ఆఫ్ పటియాలా (ఎస్‌బిటిపి) వారు ఆర్సిల్ ప్రకారం రిజిస్టర్డ్ అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది:30,జూన్,2014 (ఎస్‌బిఐ) మరియు జూన్27, 2014 (ఎస్‌బిటిపి) యొక్క అధీకృత అధికారి వద్ద తనఖాపెట్టిన /ఛార్జ్ చేయబడిన దిగువ పేర్కొన్న స్థిరాస్తి/స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఏదైతో ఎలా ఉందో అలాగే" ప్రాతిపదికన బకాయి ఉన్న మొత్తాలను రాబట్టుకునేందుకు వడ్డీతో పాటుగా, ఛార్జీలు మరియు కాస్ట్స్‌తో కలుపుకొని వసూలుచేసేందుకు వీలుగా ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా విక్రయించనున్నారు.సదరు స్థిరాస్తి/స్థిరాస్తులను సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9 కు అనుగుణంగా ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా నిర్వహించబడును.

రుణగ్రహీత పేరు	శ్రీ లలితా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో) చిరునామా: ఫ్లాట్ నెం.301, 304, సమ్మిట్ అపార్ట్‌మెంట్స్, 5-1-188/2, మూడో అంతస్తు, హిల్ ఫోర్ట్ రోడ్డు, సైఫాబాద్, హైదరాబాద్-500004.
హామీదారులు/ సహ-రుణగ్రహీతలు/ తనఖాపెట్టినవారి పేరు	1) పి.పార్వతి 2.ఎస్ మధు చంద్రా 3. పి.పద్మావతి 4.గుట్టా సుధీర్ 5.బి.యాదగిరి 6. పి.సుబ్బారాజు 7.పి.నాగజాపతి రాజు 8.పి.లక్ష్మీపతి రాజు 9. నిరుపమ (ఎస్.అనూప్ కుమార్& స్వర్గీయ ఎస్ అశ్విన్ కుమార్- మృతి చెందారు కాబట్టి వారి యొక్క చట్టబద్ధమైన వారసులు) 10.ఎస్.నారాయణ రాజు 11.ఎ.వెంకటేశ్వర రెడ్డి 12. నాగమణి 13.మెసర్స్ రాయుడు ఎంటర్‌ప్రైజెస్
సర్ఫేసి నోటీసు తేదీ: 27-08-2012 ప్రకారం బకాయి ఉన్న మొత్తం	రూ.309.91 కోట్లు (రూపాయలు మూడు వందల తొమ్మిది కోట్ల తొంభై ఒకటి లక్షలు మాత్రమే) తేది:27-08-2012 నాటికి భవిష్య వడ్డీతో పాటుగా కాంట్రాక్చువల్/డాక్యుమెంట్ సంబంధిత ఇన్సిడెంటల్ వ్యయాలు తదితరమైనవాటిని కలుపుకొని
స్వాధీనత	ఆర్సిల్ వారు సర్ఫేసి యాక్ట్,2002లోని నిబంధనలకు అనుగుణంగా తేది:17,ఆగస్టు,2021న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు.
తనఖీ తేదీ	14,నవంబర్, 2023 నుంచి 06,డిసెంబర్,2023 వరకు
ధరావత్తు (ఇఎండి)	రూ.25.00 లక్షలు (రూపాయలు ఇరవై ఐదు లక్షలు మాత్రమే) ధరావత్తును ఆర్‌టీజీఎస్ ద్వారా "అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్" యొక్క పేరిట కరెంట్ ఖాతా నెంబర్ : 02912320000561,హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచ్: లోయర్ పారెల్, ముంబయి, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0000291 వద్ద జమ చేయాల్సి ఉంటుంది.
బిడ్& ఇఎండి సమర్పణకు చివరి తేదీ&	డిసెంబర్07, 2023, ఉ.గం.10-00 వరకు
రిజర్వ్ ధర	రూ.2.50కోట్లు (రూపాయలు రెండు కోట్ల యాభై లక్షలు మాత్రమే)
బిడ్ పెంపు	రూ.30,000/- (రూపాయలు ముప్పై వేలు మాత్రమే) & దీని యొక్క గుణిజాల్లో
ఇ-వేల తేదీ & సమయం	డిసెంబర్ 07, 2023, మ.గం.3-30
ఆర్సిల్‌కు తెలిసిన సమాచారం మేరకు పెండింగ్‌లో ఉన్న వివాదాలు	తెలియదు
ఆర్సిల్‌కు తెలిసిన సమాచారం మేరకు బకాయిలు/రుణ భారం	తెలియదు

వేలం నిర్వహించనున్న సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు:

మెసర్స్ రాయుడు ఎంటర్‌ప్రైజెస్ వారికి సంబంధించి ఆస్తి: ఆస్తికి సంబంధించి స్థలం యొక్క విస్తీర్ణం 304చ.గ.దీనితో పాటుగా గ్రౌండ్ యొక్క భవనం మరియు నాలుగు అంతస్తులు సర్వే నెం.4, ఖాజాగూడ గ్రామం, శేరిలింగంపల్లి మండలం మరియు మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: సర్వే నెం.3లోని స్థలం, దక్షిణం: ఖాజాగూడ మెయిన్ రోడ్డు, తూర్పు: సర్వే నెం.4లోని పొరుగువారి స్థలం, పడమర: సర్వే నెం.4లోని విక్రేత యొక్క స్థలం.

షరతులు మరియు నిబంధనలు:

1) సర్ఫేసి యాక్ట్‌లోని నిబంధనల మేరకు అధీకృత అధికారి ద్వారా ఇ-వేలం ప్రక్రియ ద్వారా వేలం నిర్వహించబడును. www.arcil.co.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వేలం/బిడ్డింగ్ నిర్వహించబడును.
2) బిడ్ డాక్యుమెంట్ యొక్క షరతులు మరియు నిబంధనల మేరకు వేలం నిర్వహించబడును మరియు దీనిలో పేర్కొన్న విధానం ద్వారా నిర్వహించబడును. వేలంలో పాల్గొనే బిడ్డర్లంతా దయచేసి ARCIL, www.arcil.co.in వెబ్‌సైట్‌ను సందర్శించగలరు మరియు పైన పేర్కొన్న లింక్‌ను సందర్శించి బిడ్ డాక్యుమెంట్స్, వేలం/బిడ్ ఫామ్స్ ద్వారా వేలం నిర్వహించనున్న సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు పొందవచ్చును.
3) బిడ్డర్లు ఇ-వేలంలో వారి యొక్క కోటింగ్‌ను పొందుపర్చి/వారి యొక్క కార్యాలయాల నుంచి/వారి యొక్క ఇష్టం వచ్చిన ప్రదేశం నుంచి పాల్గొనవచ్చును. ఈక్రమంలో ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని వారే స్వయంగా సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఇంటర్‌నెట్ సౌకర్యం, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ సరఫరాలో వైఫల్యం తదితర సమస్యలకు అధీకృత అధికారి/ఆర్సిల్/సర్వీస్ ప్రొవైడర్ వారు బాధ్యత వహించరని తెలియజేయునైనది.
4) పూర్తి వివరాలకు, సహాయం కోసం, ఇ-వేలం విధానం మరియు ఆన్‌లైన్ ట్రైనింగ్ కోసం ఔత్సాహిక బిడ్డర్లంతా దయచేసి శ్రీ మేరాజ్ సయెద్, సంప్రదించాల్సిన నెంబర్: +91 9820485425, ఇ-మెయిల్ ఐడి: meraj.sayed@arcil.co.in మరియు శ్రీనివాస్ యెకబోటె, సంప్రదించాల్సిన నెంబర్: +91 9821232244, ఇ-మెయిల్: srinivasa.yekabote@arcil.co.in వద్ద సంప్రదించగలరు.
5) ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లకు అభ్యర్థించునది ఏమనగా వారి యొక్క పేరును పైన పేర్కొన్న www.arcil.co.in వెబ్‌సైట్‌లోని పోర్టల్‌లో సందర్శించి దీని యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొంది ఇ-వేలం తేదీ మరియు సమయంలో పైన పేర్కొన్న విధంగా పొందవచ్చును.
6) ఆస్తికి సంబంధించిన వివరాలు, పూర్తి సమాచారం కోసం ఔత్సాహిక వేలందారులంతా దయచేసి శ్రీ మేరాజ్ సయెద్, సంప్రదించాల్సిన నెంబర్: +91 98204 85425, ఇ-మెయిల్ ఐడి: meraj.sayed@arcil.co.in మరియు శ్రీనివాస్ యెకబోటె, సంప్రదించాల్సిన నెంబర్: +91 9821232244, ఇ-మెయిల్: srinivasa.yekabote@arcil.co.in వద్ద సంప్రదించగలరు.
7) వేలం క్రమంలో ఎప్పుడైనా, అధీకృత అధికారి వారు ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా , ఎలాంటి కారణం చూపకుండా వేలంను అంగీకరించవచ్చును/రద్దు చేయవచ్చును/సవరణలు చేయవచ్చును/రద్దు చేయవచ్చును/ ఆఫర్ లేదా వేలాన్ని వాయిదా వేయవచ్చును.
8) వేలంలో సఫలీకృతులైన కొనుగోలుదారులు/బిడ్డరు చట్టబద్ధమైన బకాయిలు, పన్నులు, చెల్లించాల్సిన ఫీజులు, వర్తించదగిన జీఎస్‌టీ తదితరమైన వాటిని పరిగణనలోకి తీసుకొని చెల్లించాల్సి ఉంటుంది. వర్తింపదగిన చట్టాలకు అనుగుణంగా సెక్యూర్డ్ ఆస్తులను కన్వేయన్స్ చేయబడం/అతడు/ఆమె పేరిట మార్చబడును.
9) ఔత్సాహిక వేలందారులంతా తాకట్టులు తదితర అంశాలకు సంబంధించి ముందస్తుగా స్వతంత్ర్య విచారణ చేపట్టుకోవాలి/ సెక్యూర్డ్ ఆస్తుల యొక్క హక్కుల గురించి విచారణ చేపట్టాలి, చట్టబద్ధమైన బకాయిలు తదితరమైన వాటి గురించి బిడ్‌లో పాల్గొనే ముందుగా విచారించుకోవాలి. ఈ వేలం ప్రకటన వేలందారులకు ఎలాంటి హక్కునుప్రకటించదు. ఆర్సిల్ తరఫున ఎలాంటి ప్రాతినిధ్యం చూపించదు. ఆర్సిల్ యొక్క అధీకృత అధికారి థర్డ్ పార్టీ క్లెయిమ్‌లకు/హక్కులకు/బకాయిలకు బాధ్యత వహించబోరని తెలియజేయునైనది.
10) పైన పేర్కొన్న వేలం నోటీసులో పేర్కొన్న వివరాలకు అనుగుణంగా వార్తా పత్రికలో ప్రచురించిన సమాచారం మేరకు దిగువ సంతకందారుకు ఈ ప్రకటనలో ప్రచురితమైన ఎలాంటి అక్షర దోషాలు, తప్పులకు బాధ్యత వహించబోరని తెలియజేయనైనది.
11) కోర్టు లేదా ట్రిబ్యునల్ వారి యొక్క కలగజేసుకోవడం/ఆర్డర్ ప్రకారం ఆర్సిల్ వద్ద ఉన్న రెమిడీకి అనుగుణంగా, ఒకవేళ విక్రయం రద్దు చేయాలని భావించినట్లయితే ఆర్సిల్ వారు "ఇఎండి"ని రిఫండ్ చేస్తారు మరియు సదరు మొత్తం పై కొనుగోలు/బిడ్డర్‌కు ఎలాంటి వడ్డీ చెల్లించడం జరగదు. కొనుగోలుదారు/బిడ్డర్ హక్కుకు సంబంధించి ఎలాంటి ఆర్సిల్‌కు వ్యతిరేకంగా లేదా దీని యొక్క అధీకృత అధికారికి వ్యతిరేకంగా ఎలాంటి నష్టం, డ్యామెజెస్, కాస్ట్స్/వ్యయాలు, వాణిజ్య అవకాశానికి సంబంధించిన నష్టం తదితరమైన వాటి గురించి లేవనెత్తే హక్కును కలిగి ఉండరని తెలియజేయునైనది.
12) రుణగ్రహీత/హామీదారులు/తనఖాపెట్టినవారు సదరు బకాయి ఉన్న మొత్తానికి ఈ యొక్క సేల్ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్‌లోని రూల్ 8 మరియు 9 ప్రకారం నోటీసుగా పరిగణించాలి, పైన పేర్కొన్న వేలం ద్వారా విక్రయం కోసం పేర్కొనబడింది.
13) ఒకవేళ పైన పేర్కొన్న వివరాలకు సంబంధించి వేలం విఫలమైనట్లయితే, ఆర్సిల్ వారు సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించేందుకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 మరియు సర్ఫేసి యాక్ట్,2002లోని నిబంధన 8(5)కు అనుగుణంగా విక్రయించే అధికారాన్ని కల్గివున్నారు.

ప్రదేశం: ముంబయి
తేది: 14, నవంబర్,2023
సం/- అధీకృత అధికారి
అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
ఆర్సిల్ యొక్క ట్రస్టీ-సిపిఎస్-001-6 ట్రస్ట్ & ఆర్సిల్-సిపిఎస్-021-1 ట్రస్ట్

SHALIMAR AGENCIES LIMITED

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు

(ఇపిఎస్ మినహా మొత్తం రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన ప్రస్తుత త్రైమాసికం 30-09-2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన ముందరి 3 నెలలకు 30-06-2023 (ఆడిట్‌చేయనివి)	గత సంవత్సరం కొరకుముగిసిన త్రైమాసికం 30-09-2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన గత సం॥లో సం॥ నుండి తేది అంకెలు 31-03-2023 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	-	-	-	
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(0.22)	(0.13)	(1.07)	(8.61)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(0.22)	(0.13)	(1.07)	(8.61)
పన్ను తరువాత కాలవ్యవధి నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(0.21)	(0.03)	(1.05)	(8.57)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) & ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(0.21)	(0.03)	(1.05)	(8.57)
ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున ఒక్కొక్కటి)	300.10	300.10	300.10	300.10
వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ.10/- చొప్పున ఒక్కొక్కటి)				
బేసిక్	(0.007)	(0.001)	(0.03)	(0.29)
డైల్యూటెడ్	(0.007)	(0.001)	(0.03)	(0.29)

పై ఫలితాలు నిర్వహించబడిన వీరి సమావేశంలో ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు అదే తేదిన నిర్వహించబడిన సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. గత సంవత్సరం/కాలవ్యవధి యొక్క అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/రీ-క్లాసిఫైడ్ చేయబడినవి.

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేయబడిన పై పేర్కొన్నవి ముగిసిన సెప్టెంబర్, 2023 యొక్క 2వ త్రైమాసికం కొరకు ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం. ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా www.msei.in & www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.shalimaragencieslimited.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

For Shalimar Agencies Limited
సం/-
సోముల శ్రీనివాస్
DIN: 07496152
పూర్తికాలిక డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-11-2023

అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ (ఆర్సిల్)

Arcil Premier ARC

ఆర్సిల్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తు-ఆర్సిల్-సిపిఎస్-001-6 ట్రస్ట్& ఆర్సిల్-సిపిఎస్-021-1 అనునది శ్రీ లలిత సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు సంబంధించిన ఆర్థిక ఆస్తులకు సంబంధించి నెలకొల్పబడిన ట్రస్ట్.
ఆర్సిల్ ఆఫీసు: ది రూబీ, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్) ముంబయి-400028.
Website: www.arcil.co.in; CIN-U65999MH2002PLC134884

సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్స్ 6,8&9తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (షార్ఫసీ యాక్ట్) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఆన్-లైన్ ద్వారా అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు/ హామీదారులు/ తాకట్టుదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి& చరాస్తిని **అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్**, దీని సామర్థ్యం మేరకు **ఆర్సిల్-సిపిఎస్-001-6 ట్రస్ట్ (ఎస్‌బిఐ) & ఆర్సిల్-సిపిఎస్-021-1 ట్రస్ట్ (ఎస్‌బిటిపి)("ఆర్సిల్")** యొక్క ట్రస్టీగా (తేది జూన్ 30, 2014 (ఎస్‌బిఐ) & జూన్ 27,2014 (ఎస్‌బిటిపి) నాటి రిజిస్టర్డు అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ఆధారంగా, ఆర్సిల్‌కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)& స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాల (ఎస్‌బిటిపి) చేత ఆర్థిక ఆస్తుల అసైన్‌మెంట్ అనుసరించి), దిగువ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్స్ 6,8&9తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాలలో ఇందు దిగువ వివరించినట్లు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులు మొ॥వాటితోపాటు బకాయి మొత్తాలను రికవరీచేయుట కొరకు, ఆన్‌లైన్ ఇ-వేలం రూపేనా **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

రుణగ్రహీత పేరు	శ్రీ లలిత సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్), చిరునామా: ఫ్లాట్ నం.301, 304, సుమ్మిత్ అపార్టుమెంట్స్, 5-1-188/2, 3వ అంతస్తు, హిల్ ఫోర్ట్ రోడ్, సైఫాబాద్, హైదరాబాద్-500004.
హామీదారులు/ సహ-రుణగ్రహీతలు/ తాకట్టుదారుల పేరు	1. పి. పార్వతి, 2. ఎస్. మధు చంద్ర, 3. పి. పద్మావతి, 4. గుట్ట సుధీర్, 5. బి. యాదగిరి, 6. పి. సుబ్బరాజు, 7. పి. నాగజపతి రాజు, 8. పి. లక్ష్మిపతి రాజు, 9. మిస్ నిరుపమ (మరణించిన కీ॥శే॥ ఎస్. అనూప్ కుమార్ & కీ॥శే॥ ఎస్. అశ్విని కుమార్ యొక్క చట్టబద్ద వారసులు), 10. ఎస్. నారాయణ రాజు, 11. ఎ. వెంకటేశ్వర రెడ్డి, 12. పి. నాగమణి, 13. మెసర్స్ రాయుడు ఎంటర్‌ప్రైజెస్.
తేది: 27.08.2012 నాటి షార్ఫసీ నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు	27.08.2021 నాటికి రూ.309.91 కోట్లు (రూపాయలు మూడు వందల తొమ్మిది కోట్ల తొంభై ఒక లక్షలు మాత్రమే) కాంట్రాక్చువల్/డాక్యుమెంటెడ్ రేట్ల మరియు ఇతర ఇన్సిడెంటల్ వ్యయాలు, మొ॥వాటితో దానిపై తదుపరి వడ్డీతోసహా.
స్వాధీనతా	ఆర్సిల్ అనునది షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం 09.07.2018న భౌతిక స్వాధీనంచేసుకొన్నది.
పరిశీలన తేది	నవంబర్ 14, 2023 నుండి డిసెంబర్ 06, 2023.
ధరావత్తు (ఇఎండి)	రూ.9.00 కోట్లు (రూపాయలు తొమ్మిది కోట్లు మాత్రమే), ధరావత్తును "అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్", కరెంట్ అకౌంట్: 02912320000561, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: లోయర్ ప్యారెల్, ముంబయి, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0000291 పేరున ఆర్‌టిజిఎస్ రూపేనా డిపాజిట్‌చేయవలెను.
బిడ్ & ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది	డిసెంబర్ 07, 2023న మ॥1:00గం.లు
రిజర్వు ధర	రూ. 90.00 కోట్లు (రూపాయలు తొంభై కోట్లు మాత్రమే)
బిడ్ పెంపుదల	రూ. 5.00 లక్షలు & అట్టి గుణాంకాలు
ఇ-వేలం తేది& సమయం	డిసెంబర్ 07, 2023న మ॥03:00గం.లు
ఆర్సిల్‌కు తెలిసిన ఏవేని పెండింగులోని లిటిగేషన్స్	తెలియరాలేదు.
రుణ భారాలు/ ఆర్సిల్‌కు తెలిసిన బకాయిలు	1. చెల్లించబడు వేతనం- రూ.2.30 కోట్లు, 2. చట్టబద్ధ బకాయిలు (బ్రేకప్ అందుబాటులో లేవు)- రూ.1.62 కోట్లు, 3. చెల్లించాల్సిన బకాయి (వివరాలు అందుబాటులో లేవు)- రూ.20.60 కోట్లు, 4. తేది: జులై 09, 2022 నాటి విద్యుత్ శాఖచే అందిన లేఖ- రూ.1.18కోట్లు, సోర్సు: ఆర్థిక సం॥13 కొరకు ఆడిట్‌చేసిన వార్షిక నివేదిక ప్రకారం క్ర.సం.1 నుండి 3.

వేలం వేయబడు సెక్యూర్డ్ అసెట్ వివరణ:-

శ్రీ లలిత సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు చెందిన ఆస్తి:

సెక్యూర్డ్ అసెట్స్ వివరణ:

1. రిజిస్ట్రేషన్ జిల్లా, నల్లగొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హుజూర్‌నగర్, మట్టంపల్లి మండలం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం& గ్రామపంచాయతి పద్దగల సర్వే నం.300/ఇ/8 లో 4-04 హెక్టార్లకు సమానమై ఎక.10.00గం.ల ల్యాండ్ మొత్తం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ ల్యాండ్, రఘునాథపాలెం, **దక్షిణం:** గుండ కోటేశ్వర రావు ల్యాండ్, **తూర్పు:** ఆర్& బి రోడ్, **పడమర:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ ల్యాండ్, రఘునాథపాలెం,
2. రిజిస్ట్రేషన్ జిల్లా, నల్లగొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హుజూర్‌నగర్, మట్టంపల్లి మండలం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం& గ్రామపంచాయతి పద్దగల సర్వే నం.300/డి/1/2 లో 2-41 హెక్టార్లకు సమానమై ఎక.6.00గం.ల ల్యాండ్ మొత్తం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ ల్యాండ్, రఘునాథపాలెం, **దక్షిణం:** రెడ్డివెర్ల సీతారామ రాజు ల్యాండ్, చెన్నపాయి సుధాకర్ రాజు ల్యాండ్, **తూర్పు:** రోడ్ & ప్రభుత్వ ల్యాండ్, **పడమర:** కనపర్తి దుర్గా ప్రసాద్ ల్యాండ్.
3. రిజిస్ట్రేషన్ జిల్లా, నల్లగొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హుజూర్‌నగర్, మట్టంపల్లి మండలం, గుండ్లపల్లి రెవెన్యూ గ్రామం& గ్రామపంచాయతి పద్దగల సర్వే నం.132 లో 4-04 హెక్టార్లకు సమానమై ఎక.10.00గం.ల ల్యాండ్ మొత్తం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** సాలవాడి, సీతారామయ్య& ఇతరుల ఎల్.సి.ఎల్ యొక్క ల్యాండ్, **దక్షిణం:** సాలవాడి సుబ్బారావు& ఇతరుల ల్యాండ్, **తూర్పు:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ ల్యాండ్, రఘునాథపురం, **పడమర:** కర్నాటి చెన్నా రెడ్డి ల్యాండ్.
4. జిల్లా కలెక్టర్, నల్లగొండ, ప్రొసీలింగ్స్ నం. ఇ2/13405/2006 తేది: 12.6.2007 ప్రకారం నల్లగొండ జిల్లా, మట్టంపల్లి మండలం, రఘునాథపురం గ్రామం యొక్క సర్వే నం.318లో ఎక.9.32గుంటల ల్యాండ్ మొత్తం.
5. రిజిస్ట్రేషన్ జిల్లా, నల్లగొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హుజూర్‌నగర్, మట్టంపల్లి మండలం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం& గ్రామపంచాయతి పద్దగల సర్వే నం.300/డి/1/3లో ఎక.0.30 గుంటలు, సర్వే నం.300/డి/1/4లో ఎక.7-10గుంటలు, పూర్తి విస్తీర్ణం ఎక 8-00గుంటలు లేదా 3-23హెక్టార్లుగల మొత్తం ల్యాండ్ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** అబ్దుల్ సత్తార్ & చాగంటి వేంకటేశ్వర్లు ల్యాండ్, **దక్షిణం:** లలిత సిమెంట్స్ లిమిటెడ్, గుంటక, సైది రెడ్డి ల్యాండ్, **తూర్పు:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ ల్యాండ్, **పడమర:** చల్వాడి సీతారామయ్య& కర్నాటి చెన్నా రెడ్డి ల్యాండ్.
6. రిజిస్ట్రేషన్ జిల్లా, నల్లగొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హుజూర్‌నగర్, మట్టంపల్లి మండలం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం& గ్రామపంచాయతి పద్దగల సర్వే నం.300/డి/5లో ఎక.3-00 గుంటలు, సర్వే నం.300/డి/6లో ఎక.3-00గుంటలు, పూర్తి విస్తీర్ణం ఎక 6-00గుంటలు లేదా 2-41హెక్టార్లుగల మొత్తం ల్యాండ్ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** కానపర్తి, దుర్గా ప్రసాద్ మరియు వేంకటేశ్వర్లు ల్యాండ్, **దక్షిణం:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ ల్యాండ్, రఘునాథపాలెం, **తూర్పు:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ ల్యాండ్, రఘునాథపాలెం **పడమర:** కానపర్తి, దుర్గా ప్రసాద్& వేంకటేశ్వర్లు ల్యాండ్.
7. రిజిస్ట్రేషన్ జిల్లా, నల్లగొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హుజూర్‌నగర్, మట్టంపల్లి మండలం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం& గ్రామపంచాయతి పద్దగల సర్వే నం.300/డి లో ఎక.12.34 గుంటలు, సర్వే నం.300/డి/1/4 లో ఎక.3-06గుంటలు, పూర్తి విస్తీర్ణం ఎక 16-00గుంటలు లేదా 6-47హెక్టార్లుగల మొత్తం ల్యాండ్ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ ల్యాండ్, రఘునాథపాలెం **దక్షిణం:** బొబ్బల లచ్చిరెడ్డి ల్యాండ్, **తూర్పు:** ఆర్& బి రోడ్, **పడమర:** లలిత సిమెంట్స్ లిమిటెడ్, గుంటక, సైది రెడ్డి ల్యాండ్.
8. రిజిస్ట్రేషన్ జిల్లా, నల్లగొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హుజూర్‌నగర్, మట్టంపల్లి మండలం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం& గ్రామపంచాయతి పద్దగల సర్వే నం.300/డి/1/3 లో ఎక.6.17 గుంటలు, సర్వే నం.300/డి/1/2 లో ఎక.11-23గుంటలు, పూర్తి విస్తీర్ణం ఎక 18-00గుంటలు లేదా 7-29హెక్టార్లుగల మొత్తం ల్యాండ్ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** అబ్దుల్ సత్తార్& ఇతరుల ల్యాండ్ **దక్షిణం:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ ల్యాండ్, రఘునాథపాలెం, **తూర్పు:** ఆర్& బి రోడ్, **పడమర:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ ల్యాండ్.
9. రిజిస్ట్రేషన్ జిల్లా, నల్లగొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హుజూర్‌నగర్, మట్టంపల్లి మండలం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం& గ్రామపంచాయతి పద్దగల సర్వే నం.318 లో ఎక.10.00 గుంటలు లేదా 4-01 హెక్టార్లుగల మొత్తం ల్యాండ్ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** డొంక, **దక్షిణం:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ ల్యాండ్, రఘునాథపాలెం **తూర్పు:** రోడ్, **పడమర:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ ల్యాండ్, రఘునాథపాలెం.
10. రిజిస్ట్రేషన్ జిల్లా, నల్లగొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హుజూర్‌నగర్, మట్టంపల్లి మండలం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం& గ్రామపంచాయతి పద్దగల సర్వే నం.300/అర్ లో ఎక.2.00 గుంటలు లేదా 0-81హెక్టార్లుగల మొత్తం ల్యాండ్ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** డొంక, **దక్షిణం:** గుండ్లపల్లి రెవెన్యూ, **తూర్పు:** శ్రీ లలిత సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, **పడమర:** పెదవీడు రెవెన్యూ (సల్వాది సీతారామయ్య).
11. రిజిస్ట్రేషన్ జిల్లా, నల్లగొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హుజూర్‌నగర్, మట్టంపల్లి మండలం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం& గ్రామపంచాయతి పద్దగల సర్వే నం.247/ఎ లో ఎక.5-06 గుంటలు లేదా 2-07హెక్టార్లుగల మొత్తం ల్యాండ్ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** డొంక **దక్షిణం:** గుండ్లపల్లి రెవెన్యూ, **తూర్పు:** శ్రీ లలిత సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, **పడమర:** పెదవీడు రెవెన్యూ (సల్వాది సీతారామయ్య).

నియమాలు& నిబంధనలు:

1. వేలం అమ్మకం అనునది షార్ఫసీ యాక్ట్ యొక్క నియమాల క్రింద అధీకృత అధికారిచేత ఇ-వేలం ద్వారా నిర్వహించబడుతుంది. వేలం/బిడ్డింగ్ అనునది వెబ్‌సైట్: www.arcil.co.in ద్వారా **"ఆన్ లైన్ ఎలక్ట్రానిక్ విధానం"** ద్వారా మాత్రమే నిర్వహించబడుతుంది.
2. వేలం అనునది బిడ్ పత్రం యొక్క తదుపరి నియమాలు& నిబంధనల ప్రకారం అందు ఇవ్వబడిన విధానం ప్రకారం నిర్వహించబడుతుంది. బిడ్డరుదారులు ఆర్సిల్ యొక్క వెబ్‌సైట్ www.arcil.co.in మరియు వెబ్‌సైట్‌లో అదే విధంగా ఇందు పై పేర్కొన్న లింకు ద్వారా బిడ్ పత్రాలు, వేలం కొరకు పెట్టు సెక్యూర్డ్ అసెట్ వివరలు, బిడ్ ఫారాలు పొందుట కొరకు వినియోగించుకోవచ్చును.
3. బిడ్డరుదారులు వారి స్వంత ఆఫీసులు/వారి ఇష్టమైన ప్రదేశం నుండే ఇ-వేలం కోటింగ్/ బిడ్డింగ్‌లో పాల్గొనవచ్చును. అధీకృత అధికారి/ఆర్సిల్/సర్వీస్ ప్రొవైడర్ కాని ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ ప్రాబ్లమ్స్, సిస్టమ్ క్రాష్ డౌన్, పవర్ ఫెయిల్యూర్ మొ॥వాటికి బాధ్యులు కారు.
4. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలం పై ఆన్‌లైన్ శిక్షణ కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు సంప్రదించవచ్చును: **శ్రీ మెరాజ్ సయ్యద్, సంప్రదించాల్సిన నంబరు: +91 9820485425, ఇమెయిల్ ఐడి:** meraj.sayed@arcil.co.in **మరియు శ్రీనివాస యేకబోటె, సంప్రదించాల్సిన నంబరు: +91 9821232244, ఇ-మెయిల్ ఐడి:** srinivasa.yekabote@arcil.co.in
5. ఆసక్తిగల కొనుగోలుదారులు/ బిడ్డరుదారులు www.arcil.co.in. గా పై పేర్కొన్న పోర్టల్ లో వారి పేరును రిజిస్టర్‌చేసుకొని మరియు పై చెప్పిన తేది& సమయంన ఇ-వేలంలో పాల్గొనుటకు ఉచితంగా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.
6. ఆస్తి పరిశీలన లేదా మరింత సమాచారం కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు సంప్రదించండి: పై పేర్కొన్న చిరునామా వద్ద **శ్రీ మెరాజ్ సయ్యద్, సంప్రదించాల్సిన నంబరు: +91 9820485425, ఇమెయిల్ ఐడి:** meraj.sayed@arcil.co.in **మరియు** పై పేర్కొన్న చిరునామా వద్ద **శ్రీనివాస యేకబోటె, సంప్రదించాల్సిన నంబరు: +91 9821232244, ఇ-మెయిల్ ఐడి:** srinivasa.yekabote@arcil.co.in
7. వేలం యొక్క ఏదేని స్థాయిలో, అధీకృత అధికారి ఏదేని ముందస్తు ప్రకటన ఇవ్వకుండానే ఏకారణం చూపకుండానే బిడ్ ఆఫర్‌ను ఆమోదించు/ తిరస్కరించు/ఆధునీకరించు/రద్దుచేయు లేదా వేలంను వాయిదావేయు అధికారాలు కలిగియుంటారు.
8. గెలుపొందిన కొనుగోలుదారు/బిడ్డరుదారులు వారి పేరున సెక్యూర్డ్ అసెట్ కన్వీయెన్స్/ డెలివర్ అగుటకు, వర్తించబడు చట్టం ప్రకారం ఏవేని చట్టబద్ధ బకాయిలు, పన్నులు, చెల్లించాల్సిన ఫీజులు, కొనుగోలుచేసిన ఆమోదం పొందుటకు వర్తించబడు జిఎస్‌టి, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు అతని/ఆమె/ దాని పేరున ఆర్డర్‌లో చెల్లించుట అవసరం.
9. ఆసక్తిగల బిడ్డరుదారులు వేలంకు పెట్టు సెక్యూర్డ్ అసెట్ యొక్క రుణభారాలు, టైటిల్‌కు సంబంధించిన ఏవేని సందేహాలు/ వివాదాలు, రుణాలుభారాలపై బిడ్ దాఖలుచేయుటకు ముందే వారంతట వారుగా స్వతంత్ర విచారణ జరుపుకోవలెను. ఈ వేలం ప్రకటన అనునది **ఆర్సిల్** దేనికి కమిట్‌మెంట్ లేదా ఏదేని బాధ్యత తీసుకోదు. **ఆర్సిల్** యొక్క అధీకృత అధికారి, ఏదేని థర్డ్-పార్టీ క్లెయింలు/హక్కులు/బకాయిలకు బాధ్యులు కారు.
10. ఈ దినపత్రికలో ప్రచురించబడిన వేలం యొక్క సంక్షిప్త సూచనలు క్రింది సంతకందారుకు తెలిసినంత వరకు చూపబడినవి; ఏవేని తప్పులు, లోపాలుకు క్రింది సంతకందారు బాధ్యులు కారు.
11. ఏదేని కోర్టు లేదా ట్రిబ్యునల్ యొక్క ఏవేని ఇంటర్వెన్షన్/ఆర్డర్ కారణంగా తరువాత అభివృద్ధి కారణంగా, సరైన చట్టబద్ధ అభిప్రాయాలు మరియు చట్టబద్ధ అంశాలు **ఆర్సిల్** కు అందుబాటులో ఉంటాయి, ఒకవేళ ఆర్సిల్ అమ్మకాన్ని రద్దుచేసిన, కొనుగోలుదారు/బిడ్డరుదారుకు వడ్డీలేకుండా "ధరావత్తు" తిరిగి ఇచ్చివేయబడుతుంది మరియు/లేదా "అమ్మకంకు పోవుతుంది". కొనుటగోలుదారు/బిడ్డరుదారు ఆర్సిల్ పై ఏదేని క్లెయింకు లేదా దానిపై నష్టాలు, డ్యామేజెస్, ఖర్చులు/ వ్యయాలు, వ్యాపార అవకాశాలపై నష్టాలు పట్ల ఏదేని విధంగా ఆరోపనలు చేయలేరు.
12. రుణగ్రహీత/ హామీదారులు/ తాకట్టుదారులు సదరు బకాయిలను చెల్లించగలరు, దీనిని పై పేర్కొన్న వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8&9 క్రింద నోటీసును అమ్మకం నోటీసుగా కూడా భావించగలరు.
13. ఏ కారణం చేతనైనా వేలం షెడ్యూలు నిర్వహించుట విఫలం చెందినచో, ఆర్సిల్ అనునది షార్ఫసీ యాక్ట్, 2002 మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(5) క్రింద ఏదేని విధానంలో సెక్యూర్డ్ అసెట్స్‌ను విక్రయించుటకు అధికారాలు కలిగియుంటుంది.

ప్రదేశం: ముంబయి
తేది: నవంబర్ 14, 2023
సం/- అధీకృత అధికారి,
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
ట్రస్టీ ఆఫ్ ఆర్సిల్-సిపిఎస్-001-6 ట్రస్ట్& ఆర్సిల్-సిపిఎస్-021-1 ట్రస్ట్.



మింగ మెతుకు లేదు...

- అప్పులు పెరుగుతున్నా 'ఉచితాల'పై బీజేపీ హామీల వరద
- అదే బాటలో కాంగ్రెస్
- స్వర్గం చూపిస్తామంటూ ఓటర్లకు ఎర
- హిందూత్వ పాచిక వేస్తున్న కమలదళం
- దిగజారుతున్న మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి



భోపాల్ : మింగ మెతుకు లేదు...మీసాలకు సంపెంగ నూనె అన్న చందంగా ఉంది మధ్యప్రదేశ్‌లో బీజేపీ ఎన్నికల హామీల తీరు. ఓ వైపు రాష్ట్రం నెత్తిన రుణభారం పెరిగిపోతుంటే మరోవైపు వాస్తవ పరిస్థితిని దాచిపెట్టి, ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తన ఎన్నికల ప్రణాళికలో హామీల వరద పారించింది. తమను గెలిపిస్తే స్వర్గం ఎక్కడో ఉండదు...మన రాష్ట్రంలోనే ఉంటుంది అంటూ ఎర వేస్తోంది. రాష్ట్ర శాసనసభ ఎన్నికల కోసం బీజేపీ రెండు రోజుల క్రితం మేనిఫెస్టో విడుదల చేసింది. రాష్ట్రంలోని పేద కుటుంబాలన్నింటికీ ఉచిత రేషన్ అందజేయడంతో పాటు అందుబాటులో ఉన్న మేరకు పప్పులు, ఆవనూనె, పంచదారను కూడా సబ్సిడీ రేట్లపై విక్రయిస్తామని ప్రకటించింది. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు పన్నెండో తరగతి వరకూ ఉచితంగా విద్యను అందిస్తామని తెలిపింది. ఈ హామీలతో పాటు ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పలు ప్రకటనలు చేశారు. రాష్ట్రంలోని 30 లక్షల మంది జూనియర్ స్థాయి ఉద్యోగులకు వేతనాలు, అలవెన్సులు పెంచుతామని, అంగన్‌వాడీ కార్యకర్తల జీతాలను కూడా రూ.13 వేలకు పెంచుతామని, రోజ్‌గార్ సహాయకుల గౌరవ వేతనాన్ని రెట్టింపు చేస్తామని ఆయన చెప్పారు. జిల్లా పంచాయతీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఉప సర్పంచ్‌లు వంటి నేతల గౌరవ వేతనాన్ని మూడు రెట్లు పెంచుతామని తెలిపారు.

మైనారిటీ విద్యార్థులకు రూ.135 కోట్ల ఖర్చుతో ఈ-స్కూటర్లు అందజేస్తామని, రూ.196 కోట్ల వ్యయంతో 78 వేల మంది విద్యార్థులకు లాప్‌టాప్‌లు ఇస్తామని శివరాజ్ సింగ్ అన్నారు. అయితే వీటన్నింటికీ అవసరమైన నిధులు ఎక్కడి నుండి సమకూరుస్తారో మాత్రం ఆయన చెప్పలేదు. అటు ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా ఉచితాలపై హామీల వరద పారిస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత పాలకులు పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఉచితాల కోసం పందారం చేస్తారని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

పోటాపోటీ హామీలు

రాష్ట్ర బడ్జెట్ పరిమాణం రూ.3.14 లక్షల కోట్లు. మరోవైపు రాష్ట్రం నెత్తిన ఉన్న అప్పు అక్షరాలా రూ.3.50 లక్షల కోట్లు. గత ఆరు నెలల కాలంలో చౌహాన్ ప్రభుత్వం ఏకంగా పది వేల కోట్ల రుపాయల అప్పు తీసుకుంది. జనాకర్షక హామీలు గుప్పించే విషయంలో బీజేపీ, కాంగ్రెస్ పోటీ పడుతున్నాయి. చౌహాన్ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళల కోసం లడ్లీ బెహనా యోజన పథకాన్ని ప్రారంభించింది. దీనికి పోటీగా కాంగ్రెస్ పార్టీ నారీ సమ్మాన్ యోజన పథకాన్ని ప్రకటించి మహిళలకు ప్రతి నెలా రూ.1,500 ఇస్తానని హామీ ఇచ్చింది. చౌహాన్ తక్కువ తిన్నారా? లడ్లీ బెహనా పథకం కింద మహిళలకు ఇస్తున్న రూ.1,500ను రూ.2,500కు పెంచారు. ఇప్పుడు ఆ మొత్తాన్ని ఏకంగా మూడు వేలకు పెంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ఉచితాలపై కాంగ్రెస్ కూడా ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. రూ.500కే గ్యాస్ సిలిండర్, వంద యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, సగం రేటుకే 200 యూనిట్ల వరకూ కరెంట్ వంటి హామీలు కురిపించింది. ఆవు పేడ పథకం విజయవంతం కావడంతో కిలో ఆవు పేడను రెండు రూపాయలకు కొనుగోలు చేస్తానని తెలిపింది. బియ్యం, గోధుమలకు కాంగ్రెస్ పార్టీ కనీస మద్దతు ధరలు ప్రకటించగానే బీజేపీ కూడా తానేం తక్కువ తినలేదన్నట్లు ఆ మొత్తాన్ని పెంచింది.

అధికారుల ఆందోళన

రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు మాత్రం ఈ పోటాపోటీ హామీలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో మరింత ఆర్థిక క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉన్నదని, పార్టీలు ప్రకటిస్తున్న ఉచితాలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్షీణించే ప్రమాదం ఉన్నదని వారు తెలిపారు. జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత ఎక్సైజ్ సుంకంతో పాటు పెట్రోల్, డీజిల్ సెస్‌లు మాత్రమే రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరులని వారు చెప్పారు. పార్టీలు ఇస్తున్న హామీల్లో అధిక భాగం ప్రకటనలుగానే మిగిలిపోతాయని వారు స్పష్టం చేశారు.

ఆలయాల నిర్మాణం కోసం నిధులు

ఉచితాలతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేయడంతో పాటు అధికార బీజేపీ హిందూత్వ వాదనను మరింత ముందుకు తెస్తోంది. తద్వారా ఓ వర్గం ఓట్లను గంపగుత్తగా తన ఖాతాలో వేసుకునే ఎత్తుగడ పన్నింది. రాష్ట్రంలో నాలుగు ఆలయాల ఏర్పాటు కోసం బీజేపీ ప్రభుత్వం రూ.358 కోట్లు కేటాయించింది. సాగర్‌లోని రవిదాస్ ఆలయానికి ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టులో భూమిపూజ కూడా చేశారు. ఈ ఆలయాన్ని రూ.100 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. చింద్వారాలో పురాతన హనుమాన్ దేవాలయాన్ని ఆధునీకరించేందుకు చౌహాన్ ప్రభుత్వం రూ.350 కోట్ల నిధులను ప్రకటించింది. ఓంకారేశ్వర్‌లో రూ.2,400 కోట్ల వ్యయంతో 108 అడుగుల ఎత్తయిన ఆదిశంకరాచార్య విగ్రహాన్ని ఇప్పటికే ఏర్పాటు చేసింది.

ఆర్థికమంత్రి సూచన బేఖాతరు

పదిహేను నెలల క్రితం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఓ మాట చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన 'ఉచిత' హామీలతో అధికారంలోకి వచ్చే పార్టీ వాటికి బడ్జెటరీ కేటాయింపులు చేయాలని ఆమె సూచించారు. ఆమె చెప్పింది సబబే. కానీ చౌహాన్ ప్రభుత్వం ఈ సూచనను పట్టించుకోలేదు. ఆయన లడ్లీ బెహనా పథకాన్ని ప్రకటించినప్పుడు దానికి బడ్జెటరీ కేటాయింపులు లేవని ప్రభుత్వ ఉన్నతాధికారులు చెప్పారు. పథకం అమలు కోసం పలు ప్రభుత్వ శాఖల నుండి పెద్ద ఎత్తున నిధులు డ్రా చేశారు. ఫలితంగా అనేక ప్రభుత్వ పనులు నిధుల కొరత కారణంగా అటకెక్కాయి.

తొలిసారి సొంత గ్రామాల్లో పోలింగ్

- 'షెర్గావ్'కు 18 కిలోమీటర్లు నడిచి ఎన్నికల సిబ్బంది ఏర్పాట్లు
- గతంలో ఉత్రాజ్ గ్రామంలో ఓటేసిన షెర్గావ్ గ్రామస్తులు
- ఇదీ రాజస్థాన్ ఎన్నికల తీరు



జైపూర్ : రాజస్థాన్‌లోని అబు-పింద్వారా అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన షెర్గావ్ ఓటర్లు మొదటిసారిగా వారి స్వంత గ్రామంలో ఓటు వేయనున్నారు. ఈ గ్రామంలోని గ్రామస్తులు ఓటు వేసేందుకు ఎన్నికల సిబ్బంది 18 కిలోమీటర్ల మేర కాలినడకన పోలింగ్ కేంద్రానికి చేరుకుంటారని అధికారులు తెలిపారు. సులువుగా, సమ్మిళిత ఓటింగ్ కోసం తక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో కూడా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఎన్నికల శాఖ ఏర్పాట్లు చేసిందని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ప్రవీణ్ గుప్తా తెలిపారు. రాష్ట్రంలో ప్రవేశించలేని కొండ ప్రాంతాల నుంచి తక్కువ జనాభా ఉన్న ఎడారుల వరకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. సిరోహి జిల్లాలోని అబు-పింద్వారా అసెంబ్లీ నియోజకవర్గంలో 4921 అడుగుల ఎత్తులో ఉన్న షేర్‌గావ్ ఓటర్లు ఈ ఏడాది తొలిసారిగా తమ సొంత గ్రామంలో ఓటు వేయగలరని గుప్తా తెలిపారు. ఇక్కడ 117 మంది ఓటర్లకు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అంతకుముందు, షెర్గావ్ ఓటర్లు తమ ఓటు వేయడానికి మరో మారుమూల గ్రామం ఉత్రాజ్‌లోని పోలింగ్ బూత్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఈసారి ఉత్రాజ్ గ్రామంలో 238 మంది ఓటర్లకు పోలింగ్ బూత్ ఏర్పాటు చేయనున్నారు.

అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలో ఉన్న బార్మర్‌లోని పార్ గ్రామంలో 35 మంది ఓటర్ల కోసం మాత్రమే పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. బార్మర్ జిల్లాలోని మరో గ్రామమైన మంజోలిలో తొలిసారిగా 49 మంది ఓటర్ల కోసం పోలింగ్ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. ఈసారి ఈ గ్రామంలోని ఓటర్లు ఓటు వేయడానికి ఐదు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన అవసరం లేదు.అదేవిధంగా కంటల్ కా పార్ గ్రామంలో 50 మంది ఓటర్లకు పోలింగ్ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. జైసల్మేర్‌లోని మైనా పోలింగ్ స్టేషన్‌లో కేవలం 50 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఓటింగ్ రోజున అక్కడ టెంట్‌లో తాత్కాలిక బూత్‌ను ఏర్పాటు చేస్తారు. ధోల్‌పూర్ జిల్లా బసేరి అసెంబ్లీ నియోజకవర్గంలో తొలిసారిగా కలి తీర్ పోలింగ్ కేంద్రాన్ని కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. డాంగ్ ప్రాంతంలోని ఈ పోలింగ్ కేంద్రంలో 682 మంది ఓటర్లు ఉన్నారు. ముందుగా ఇక్కడి ఓటర్లు 7.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలింగ్ కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. రాష్ట్రంలోని మొత్తం 200 స్థానాలకు ఒకే దశలో నవంబర్ 25న పోలింగ్ జరగనుండగా డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరగనుంది.

ఎంపీలో ఎన్నికల 'కొట్లాట'

- కాంగ్రెస్, బీజేపీ భౌతికదాడి ఆరోపణలు

భోపాల్ : మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ తేదీ దగ్గర పడుతున్నా కొద్దీ రాజకీయం వేడేక్కుతున్నది. ఇప్పటి వరకు మాటల యుద్ధానికి పరిమితమైన రాజకీయ పార్టీలు భౌతిక దాడుల వరకు వెళ న్నాయి. ముఖ్యం రెండు ప్రధాన పార్టీలైన అధికార బీజేపీ, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మధ్య కొట్లాట పంచాయితీలు చోటు చేసుకుంటున్నాయి. గ్వాలియర్-ఛంబల్ ప్రాంతంలోని శివపురి జిల్లాలో ఇదే ఘటన చోటు చేసుకున్నది. అధికార బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రీతమ్ లోధి.. కాంగ్రెస్ పార్టీ వారు తనపై దాడికి దిగారని ఆరోపించారు. కరార్‌ఖేడా గ్రామంలో తన మద్దతుదారులతో ఉన్న సమయంలో సిట్టింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కె.పి సింగ్ 'కక్కాజు' అనుచరులు తనపై దాడికి దిగారని తెలిపాడు. ఈ దాడిలో ఆరుగురు బీజేపీ కార్యకర్తలు గాయపడినట్టు చెప్పాడు. అయితే, 'కక్కాజు' స్వంత గ్రామానికి వచ్చి లోధి వర్గీయులే ప్రచారం సందర్భంగా రభస సృష్టించారని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రత్యారోపణలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నాయకురాలైన ఉమాభారతి దూరపు బంధువైన లోధి.. పిచ్చోరే నియోజకవర్గం నుంచి అధికార పార్టీ టికెట్‌పై వరుసగా మూడోసారి పోటీ చేస్తున్నారు.

మధ్యప్రదేశ్‌లో యూరియా కోసం టోకెన్ల క్యూ

- శివరాజ్ చౌహాన్ సర్కారుపై రైతుల ఆగ్రహం



భోపాల్ : మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు శివరాజ్ ప్రభుత్వ నియంత్రిత ఎరువుల పంపిణీ యూనిట్ల వద్ద రైతులు పొడవైన క్యూలలో గుమిగూడారు. సహకార రిటైల్ దుకాణాల్లో ఎరువుల కొరత, పంపిణీలో జాప్యం పంటలపైనా, ఓట్లపైనా ప్రభావం చూపనుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో నవంబర్ 17న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ... మందసౌర్‌లోని పిపాలియా మండి దగ్గర క్యూలో ఉన్న అనేక మంది రైతులతో మాట్లాడగా.... 2017 జూన్‌లో కనీస మద్దతు ధర, తగిన పరిమాణంలో ఎరువులు, విత్తనాల కోసం నిరసన చేస్తున్నప్పుడు ఆరుగురు రైతులు పోలీసు కాల్పుల్లో మరణించిన ప్రాంతం ఇదే... అని చెప్పారు. "నేను రెండు రోజులుగా ఇక్కడ వేచి ఉన్నాను. నాకు 15 బస్తాల యూరియా అవసరం . సంబంధిత పత్రాలను సమర్పించిన తర్వాత నాకు లభించేది రెండు సంచులు (ఒక్కొక్కటి 45 కిలోగ్రాములు) అవి సరిపోవు" అని మందసౌర్‌కు చెందిన రైతు రాంలాల్ అన్నారు.

దుకాణంలో మహిళలు, వద్దులు కూడా తమ వంతు కోసం వేచి ఉన్నారు. 'మొదట వచ్చిన వారికి మొదట అందించిన ప్రాతిపదికన పరిమిత సంఖ్యలో టోకెన్లు మాత్రమే ఇవ్వబడతాయి. కాబట్టి నేను క్యూలో ముందుండటానికి రాత్రిపూట ఇక్కడ క్యాంప్ చేసాను. ఈ సమయంలో మేము మా పొలాలకు దూరంగా ఉండలేము కాబట్టి ప్రభుత్వం దీన్ని మెరుగ్గా నిర్వహించాలి. ఇది చాలా కీలకం' అని మోను గుజ్జర్ అనే మరో రైతు తెలిపారు.రద్దీని నియంత్రించేందుకు ఈ రిటైల్ అవుట్‌లెట్లలో పోలీసులను మోహరించారు. "అటువంటి ప్రతి రిటైల్ అవుట్‌లెట్‌లో పొడవైన క్యూలున్నాయి. ఇది కొత్త కాదు. గత కొన్నేండ్లుగా దీన్ని ఎదుర్కొంటున్నాం' అని మరో రైతు విజయ్‌సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. తనకున్న రెండెకరాల పొలంలో గోధుమలు, శనగలు విత్తుకున్నానని, తక్షణమే ఎరువులు అవసరమన్నారు. "రాబోయే ఏడు రోజుల్లో గోధుమలు , చిక్‌పాన్ నారులకు ఎరువులు అందించాలి. నేను ఎరువులు పొందకపోతే, ధరలు ఎక్కువగా ఉన్న ప్రైవేట్ రిటైలర్ల నుండి కొనుగోలు చేసి నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు. ఇటువంటి పొడవాటి క్యూలు రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న పూర్తి ఉదాసీనతను చిత్రీకరిస్తున్నాయని సంయుక్త కిసాన్ మోర్చాతో సంబంధం ఉన్న రైతు నాయకుడు కిషోర్ పాటిదార్ అన్నారు. "నెమ్మదైన బిల్లింగ్ వ్యవస్థ , ఇతర రవాణా సమస్యల సాకుతో, బీజేపీ ప్రభుత్వం రైతులను ప్రయివేట్ సరఫరాదారుల వైపు నెట్టివేస్తోంది. సహకార సంఘాలు ప్రభుత్వంచే నియంత్రించబడతాయి. అనేక సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించబడవు. రైతులు ఈ సహకార ఔట్‌లెట్‌లపై ఆధారపడతారు, తద్వారా ఇన్‌పుట్ ఖర్చులో కొంత ఉపశమనం లభిస్తుంది" అని శ్రీ పాటిదార్ చెప్పారు. ప్రైవేట్ రిటైలర్లు ఒక బాగ్ యూరియాకు సుమారు రూ.450 వసూలు చేస్తారు, అయితే సహకార దుకాణాల్లో ధర రూ.266. అదేవిధంగా రబీ సీజన్‌లో రైతులకు అవసరమైన నత్రజని, భాస్వరం, పొటాషియం ఎరువులు లేదా ఎన్పీకే ఎరువులు ప్రైవేట్ స్టోర్‌లలో సుమారు రూ.1,500 నుంచి రూ.1,800 వరకు విక్రయిస్తున్నారు. అయితే నిర్ణీత ధర రూ.1,350 (50 కిలోలకు). డి-అమ్మోనియం ఫాస్ఫేట్ ప్రైవేట్ రిటైలర్లతో కూడా ఖరీదైనది. "ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలతో కుమ్మక్కైంది." అని శ్రీ పాటిదార్ రాయితీలను నేరుగా బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం వంటి ప్రపంచ సంక్షోభం ఉన్నప్పటికీ ఈ సీజన్‌కు తగినన్ని ఎరువుల నిల్వలు దేశంలో ఉన్నాయని కేంద్రం చెబుతోంది. కేంద్ర రసాయనాలు , ఎరువుల మంత్రిత్వ శాఖ కూడా ఇంటిగ్రేటెడ్ ఇ-ప్లాట్‌ఫాం ద్వారా ఎరువుల సరఫరా , లభ్యతను రోజువారీగా పర్యవేక్షిస్తోంది.

'పొడవాటి క్యూలు, కొరత అనే ఆరోపణలు' అవాస్తవమని బీజేపీ పేర్కొంది. బీజేపీ అధికార ప్రతినిధి హితేష్ బాజ్‌పాయ్ ఈ ఆరోపణలను కొట్టిపారేశారు. "జిల్లా మేజిస్ట్రేట్ జోక్యం అవసరమయ్యే స్థానిక సమస్యలు ఉండవచ్చు. ఆందోళన చెందాల్సిన పని లేదు," అని డాక్టర్ బాజ్‌పాయ్ తెలిపారు.

మూడు వేల ఓటర్లుంటే.. మూడున్నర వేల ఓట్లేయండి

- రాజస్థాన్‌లోని చౌతాన్ బీజేపీ అభ్యర్థి వివాదాస్పద వ్యాఖ్యలు



జైపూర్ : బీజేపీ నేతలు, అభ్యర్థులు ఎన్నికల నియమనిబంధనల్ని తుంగలో తొక్కుతున్నారనటానికి సాక్ష్యం ఇది. రాజస్థాన్‌లోని బార్మర్ జిల్లా చౌతాన్ స్థానం నుంచి బరిలో ఉన్న బీజేపీ అభ్యర్థి అదు రామ్ మేఘ్వాల్ " బూత్‌లో మూడు వేల మంది ఓటర్లుంటే 3.5 వేల ఓట్లు వేయండి. తర్వాత ఎన్నికల సంఘం విచారణ కొనసాగిస్తుంది, విచారణ నిర్వహించడమే వారి పని" అంటూ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో రిటర్నింగ్ అధికారి అదురామ్‌కు నోటీసు జారీ చేసి, సమాధానం చెప్పాలని కోరారు. అదు రామ్ మాట్లాడుతూ ఇది నా మూడో ఎన్నిక, రెండుసార్లు ఓటమిని ఎదుర్కొన్నాను. మీరంతా ఏకతాటిపైకి వచ్చి ఎన్నికల్లో గెలిపించండి. బటన్‌ను నొక్కడం మిస్ అవ్వకండి. అని ప్రజలకు విజ్ఞప్తి చేసినట్లు చెబుతున్నారు.

బాబా బాల్కనాథ్ కూడా ....

గతంలో అల్వార్‌లోని తిజారా స్థానం నుంచి బీజేపీ అభ్యర్థి, ఎంపీ బాబా బాలక్‌నాథ్ కూడా ఇదే ప్రకటన చేశారు. వాళ్ల 100 ఓట్లకు 80 ఓట్లు వేస్తే, మేము 100కి 110 ఓట్లు వేస్తాము. ఈసారి ఈ స్ఫూర్తితో పనిచేయాలి. ఈసారి గ్రామంలో 1440 ఓట్లు పడగా.. 1450 ఓట్లు పోలయ్యాయి.

సుర్గుజాలో సీన్ రిపీటవుతుందా..!

- 2018లో కాంగ్రెస్ ఖాతాలో14 స్థానాలు.. మళ్లీ బీజేపీకి సవాలు విసురుతుందా?



రాయ్‌పూర్ : సుర్గుజా ఛత్తీస్‌గఢ్‌లోని ఒక అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్. ఈ బ్లాక్‌లో మొత్తం 14 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో 2018లో ఇక్కడ కాంగ్రెస్ 14 సీట్లు గెలుచుకుంది. ఇంత పెద్ద సంఖ్యలో సీట్లు గెలుచుకోవడం వల్ల ఆ పార్టీ భారీ మెజారిటీతో రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 15 ఏండ్ల తర్వాత ఛత్తీస్‌గఢ్‌లో 90 స్థానాలకు గాను 68 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించి బీజేపీని అధికారం నుంచి దింపింది. మళ్లీ ఇదే సుర్గుజా ప్రాంతంలో కాంగ్రెస్ 2018 లాంటి సీన్ రిపీట్ అవుతుందా..! ప్రస్తుతం పార్టీలో అధికార వ్యతిరేకతతోపాటు అంతర్గత విభేదాల మధ్య సాధ్యమా.. అనే ప్రశ్న ఉదయిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్, ఉప ముఖ్యమంత్రి టీఎస్ సింగ్‌దేయో ఇద్దరూ ఈ సర్గుజా ప్రాంతం నుంచి వచ్చారు. ఇది కాంగ్రెస్‌కు బలమైన అంశంగా మారడంతో పాటు బలహీనంగా కూడా మారిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. నిజానికి ఈ ఇద్దరు పెద్ద నేతల మధ్య అంతర్గత పోరు వల్ల ఎన్నికల్లో పార్టీకి నష్టం వాటిల్లుతుందనే చర్చ నడుస్తోంది. సుర్గుజాలో మొత్తం 6 జిల్లాలు ఉన్నాయి. ఇందులో జష్‌పూర్, కొరియా, సూరజ్‌పూర్, సుర్గుజా, బలరాంపూర్, కొత్తగా ఏర్పడిన మనేంద్రగఢ్-చిర్మిరి-భరత్‌పూర్ (ఎంసీబీ) ఉన్నాయి. వీటిలో, జష్‌పూర్ జిల్లాలోని కుంకూరి, పాతల్గావ్ , జష్‌పూర్‌టీ సుర్గుజా జిల్లాలోని అంబికాపూర్, లుంద్రా ,సీతాపూర్‌టీ బలరాంపూర్ జిల్లాలోని ప్రతాపూర్, రామానుగంజ్ ,సమ్రి ఉన్నాయి. సూరజ్‌పూర్ జిల్లాలో ప్రేమ్‌నగర్ , భట్‌గావ్‌టీ కొరియా జిల్లాలోని బైకుంత్‌పూర్ ఎంసీబీ జిల్లాలో మనేంద్రగర్ , భరత్‌పూర్-సోహ్నాత్‌తో సహా మొత్తం 14 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. నవంబర్ 17న రెండో దశ ఎన్నికల్లో ఈ స్థానాలకు ఓటింగ్ జరగనుంది. ఈ 14 సీట్లలో 9 షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేయబడ్డాయి. సుర్గుజా ప్రాంతం ఛత్తీస్‌గఢ్ ఉత్తర భాగంలో ఉంది. దట్టమైన అడవులు, ముఖ్యమైన ఖనిజ వనరుల ఉనికికి ప్రసిద్ధి చెందింది. ఒకప్పుడు ఇది మావోయిస్టు ప్రభావిత ప్రాంతంగా పరిగణించబడేది, కానీ ఆ తరువాత ఇక్కడ శాంతిని నెలకొల్పడంలో విజయం సాధించింది. ఈ ప్రాంతం ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ , జార్ఖండ్ సరిహద్దులుగా ఉంది. 2008 ఎన్నికల్లో ఈ ప్రాంతంలో బీజేపీ 9, కాంగ్రెస్ 5 సీట్లు గెలుచుకున్నాయి. అదే సమయంలో 2013 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ చెరో 7 సీట్లు గెలుచుకున్నాయి. అయితే 2018 ఎన్నికల్లో సుర్గుజాలోని అన్ని స్థానాల్లో బీజేపీ ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. భూపేష్ బఘెల్ నేతత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముగ్గురు మంత్రులు - టిఎస్ సింగ్‌దేవ్, అమర్జీత్ భగత్ , ప్రేమ్‌సాయి సింగ్ టేకం - సుర్గుజా ప్రాంతం నుంచి వచ్చారు. ఈ ఏడాది జులైలో టేకం మంత్రివర్గానికి రాజీనామా చేశారు. "కాంగ్రెస్ కచ్చితంగా చాలా స్థానాల్లో ఆధిక్యం సాధిస్తుంది. కాంగ్రెస్‌కు 10-11 సీట్ల కంటే తక్కువ రావని నేను భావిస్తున్నాను" అని టిఎస్ సింగ్‌దేవ్ ఓ సంభాషణలో తెలిపారు. అయితే ఈసారి పార్టీకి కొన్ని ఎదురుదెబ్బలు తగులుతాయని ఆయన అంగీకరించారు.

రాజస్థాన్‌లోని 30 స్థానాల్లో బీజేపీకి భయం

రెబల్ అభ్యర్థులు బరిలో నిలవడమే కారణం..



జైపూర్ : రాష్ట్రంలో అధికార మార్పిడి ఎజెండాతో ఎన్నికల బరిలోకి దిగిన బీజేపీ బాట ఈసారి అంత సులువయ్యేలా లేదు. పార్టీ కేంద్ర స్థాయిలో అభ్యర్థులను ఎంపిక చేసి టిక్కెట్లు పంపిణీ చేయగా పలువురి సిట్టింగ్ ఎమ్మెల్యేల టిక్కెట్లు రద్దు కావడంతో వారు రెబల్స్‌గా మారారు. పలువురు ప్రముఖ నేతలకు కూడా టిక్కెట్ రాకపోవడంతో వారు తిరుగుబాటు చేసి ఎన్నికల బరిలోకి దిగారు. దీంతో ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థులు బీజేపీ అభ్యర్థులకు పెద్ద సమస్యగా తయారయ్యారు. రాష్ట్రంలోని దాదాపు 30 స్థానాలపై పార్టీ అభ్యర్థుల రాజకీయ లెక్కలను స్వతంత్ర అభ్యర్థులు దెబ్బకొట్టే అవకాశమున్నది. కొన్ని చోట్ల ముక్కోణపు పోటీ, మరికొన్ని చోట్ల చతుర్ముఖ పోటీ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

చిత్తోర్‌గఢ్ - ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు గెలుపొందిన బీజేపీ ఎమ్మెల్యే చంద్రభన్ సింగ్ అక్యా టిక్కెట్‌ను ఆ పార్టీ రద్దు చేసింది. అక్యా టికెట్ రద్దుపై పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమైంది. పార్టీని పునరాలోచించాలని అభ్యర్థించినప్పటికీ పార్టీ సున్నితంగా తిరస్కరించింది. ఇక చంద్రభాన్ సింగ్ అక్యా తిరుగుబాటు చేసి ఎన్నికల రంగంలోకి దిగారు. ఇప్పుడు అక్కడ పార్టీ అభ్యర్థి నరపత్ సింగ్ రజావత్ గెలుపు ప్రమాదంలో పడినట్లే.

షాపురా - షాపురా (భిల్వారా) సీట్‌లో, మాజీ అసెంబ్లీ స్పీకర్ , సీనియర్ బీజేపీ నాయకుడు కైలాష్ మేఘ్వాల్ ఎన్నికల్లో విజయం సాధిస్తున్నారు. వసుంధర రాజేకు మద్దతుగా నిలిచిన 89 ఏండ్ల మేఘవాల్‌కు ఈసారి టికెట్ నిరాకరించడంపై ఆందోళన నెలకొంది. తాజాగా కేంద్ర మంత్రిపై అవినీతి ఆరోపణలు చేయడంతో బీజేపీ క్రమశిక్షణా రాహిత్యానికి నోటీసిచ్చింది. నోటీసుకు బదులిచ్చిన వెంటనే కైలాష్ మేఘవాల్ పార్టీని వీడారు. మేఘ్వాల్ పార్టీని వీడిన తర్వాత బీజేపీ లాలా రామ్ బైర్వాకు టికెట్ ఇచ్చింది. మరోవైపు కైలాష్ మేఘవాల్ కూడా ఎన్నికల బరిలోకి దిగారు. మేఘవాల్ పోటీలో ఉండటంతో బైర్వా గెలుపు ప్రమాదంలో పడింది.

లాడ్‌పురా - కోటలోని లాడ్‌పురా స్థానంలో వసుంధర రాజేకు మద్దతుగా నిలిచిన భవానీ సింగ్ రజావత్ టికెట్ ఈసారి కూడా రద్దైంది. సిట్టింగ్ ఎమ్మెల్యే కల్పనా దేవిని పార్టీ అభ్యర్థిని చేసింది. పార్టీ టిక్కెట్ ఇచ్చినా ఇవ్వకపోయినా ఎన్నికల్లో పోటీ చేస్తానని రజావత్ ఇప్పటికే ప్రకటించారు. అభ్యర్థిని ప్రకటించకముందే రాజావత్ నామినేషన్ దాఖలు చేశారు. ఆ తర్వాత పార్టీ టిక్కెట్టును తగ్గించడంతో రజావత్ స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. గతసారి కూడా రజావత్ నామినేషన్ దాఖలు చేసినప్పటికీ వసుంధర రాజే అభ్యర్థన మేరకు దానిని ఉపసంహరించుకున్నారు కానీ ఈసారి ఆయన రంగంలో నిలిచారు. ఇప్పుడు కల్పనా దేవి దారికి అడ్డంకులు వచ్చాయి.

సంచోర్ - సంచోర్ అసెంబ్లీ స్థానం నుంచి లోక్‌సభ ఎంపీ దేవ్‌జీ పటేల్‌ను బీజేపీ పోటీకి దించగా, మాజీ ఎమ్మెల్యేలు జీవరామ్ చౌదరి, దనరామ్ చౌదరి దీనిని వ్యతిరేకించారు. వీరిద్దరూ చౌదరి టికెట్ కోసం పోటీ పడ్డారు. పటేల్ టికెట్ రాగానే చౌదరిలిద్దరూ ఒక్కటయ్యారు.

వీరిద్దరిలో ఎవరికైనా టిక్కెట్ ఇవ్వాలని, లేనిపక్షంలో పార్టీపై చర్యలు తీసుకుంటానని ప్రకటించారు. పార్టీ అభ్యర్థిని మార్చకపోవడంతో మాజీ ఎమ్మెల్యే జీవరామ్ చౌదరి తిరుగుబాటు చేసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ స్థానం నుంచి కాంగ్రెస్ నుంచి సుఖరామ్ బిష్ణోయ్ పోటీ చేస్తున్నారు. దేవ్‌జీ పటేల్ గెలుపుపై బీజేపీ రెబల్స్ సంక్షోభం సష్టించారు.

ఈ స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు కూడా బీజేపీకి సమస్యగా మారారు

ఇటీవల విద్యార్థి నాయకుడు రవీంద్ర సింగ్ భాటి టిక్కెట్ ఇవ్వాలనే షరతుతో బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. శివను అభ్యర్థిని చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న తర్వాత, భాటి ఎన్నికలకు సిద్ధమయ్యారు, అయితే తరువాత భాటికి బదులుగా స్వరూప్ సింగ్ ఖరాకు టిక్కెట్ ఇచ్చారు. స్వతంత్ర అభ్యర్థిగా రవీంద్ర సింగ్ భాటి దీనికి కౌంటర్ ఇచ్చారు. అదేవిధంగా, జుంఝును నుంచి రాజేంద్ర భంబు, దివానా నుంచి మాజీ మంత్రి యూనస్ ఖాన్, బార్మర్ నుంచి ప్రియాంక చౌదరి, సూరత్‌గఢ్ నుంచి రాజేంద్ర భాదు, ఖండేలా నుంచి బన్షీధర్ బజియా, జోత్వారా నుంచి ఆషు సింగ్ సూర్పురా, సుజన్‌గఢ్ నుంచి రాజేంద్ర నాయక్, కోట్‌పుట్లీ నుంచి ముఖేష్ గోయల్, జాలోర్ నుంచి పవన్ మేఘ్. బస్సీ నుండి జితేంద్ర మీనా, సికార్ నుండి తారాచంద్ ధయాల్, సవాయ్ మాధోపూర్ నుండి ఆశా మీనా, ఫతేపూర్ నుండి మధుసూదన్ భిండా, పిలానీ నుండి కైలాష్ మేఘ్వాల్, డాగ్ నుండి రామచంద్ర సునేరివాల్, సంగ్రియా నుండి గుబల్ సిన్వార్, మసూదా నుండి జస్వీర్ సింగ్ ఖర్వా, జస్వీర్ సింగ్ ఖర్వా నుండి జస్వీర్ సింగ్ ఖర్వా, యోగి నుండి యోగి లక్ష్మణ్ నాథ్, బొందు నుంచి రూపేష్ శర్మ, అజ్మీర్ నార్త్ నుంచి జ్ఞాన్ చంద్ సరస్వత్, భిల్వారా నుంచి అశోక్ కొఠారీ, మక్రానా నుంచి హిమ్మత్ సింగ్ రాజ్‌పురోహిత్, బయానా నుంచి రీతూ బనావత్ కూడా బీజేపీ అభ్యర్థుల బాటను కష్టతరం చేశారు.

సంపాదకీయం

దూకుళ్లాట ఆగలే!

ఇది చిన్న పిల్లలు ఆడుకునే ఆట గురించి కాదు... పెద్దోళ్లు... పొలిటీషియన్స్... దిగజారిన బూర్జువా పొలిటీషియన్స్ ఆడుకునే దూకుళ్లాట గురించి... నవంబరు పదితో తెలంగాణలో 'దూకుడాగి' పోతుందని భ్రమించిన వారున్నారు. 'ఆశకు అంతెక్కడుందే పిచ్చిదానా!' అన్న గుండమ్మ కథలో రమణారెడ్డి డైలాగు చాలా మంది మరిచి పోయుంటారు. లేదా కొందరికి తెలిసే ఉండదు. కాని, రాజకీయ దూకుళ్లాటకు మరిగిన వారికి ఆ డైలాగు గురించి మాబాగా తెల్సు.

> రాజకీయాల్లోకి ప్రవేశిస్తే సులభంగా కోట్లు కూడగట్టు కోవచ్చనే దానికి ఎన్నో ఉదాహరణలు దేశంలో కన్పడుతున్నాయి. ఆర్థిక వ్యవస్థ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండి ఉంటే 2-జి స్పెక్ట్రమ్‌కు, కోల్ గేట్‌కు అవకాశాలే ఉండేవి కాదు కదా! అందుకే సరళీకృత ఆర్థిక విధానాలంటేనే అవినీతి. అందుకే ఆ విధానాల కోసం కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లు ఎగబడ్తున్నాయి. విధానాలను కూలగొట్టడానికి కార్మికులు పోరాడుతున్నారు.

తన ప్రస్థానం ఎక్కడ మొదలైందో ఆ మూలాలు మెదడులో నుండి తుడిపేసుకున్న తర్వాత ఒక వ్యక్తి కాషాయ పార్టీలో 'కుదిరితే కప్పు కాఫీ వీలైతే నాలుగు మాటల'న్నట్లు ముఖ్యమంత్రి పీఠం పై ఆశతో నిద్రలేని రాత్రులు గడుపుతుండగా, మరొకరు జస్ట్ మింగబోతుండగా మంచి నేతిగారెను 'గద్దొ'చ్చి తన్నుకుపోవడంతో వేములవాడ రాజన్న ముందు భోరున విలపిస్తే ఏం ఫాయిదా? రాబందులతో స్నేహానికి సిద్ధపడి, రాబందుల పార్టీలో స్థిరపడే ప్రయత్నం చేసిన వారికి ఆపాటి అవమానాలు 'టేకిటీజీ'గా తీస్కోవాలే! అయినా పోయిందేముంది? 'గులాబీ పుష్పకం' రెడీగ ఉందిగా! చిన్న దొర ఢంకా బజాయించి చెప్తున్నట్లు డిసెంబరు 3 తర్వాత మళ్లీ గులాబీలే వికసిస్తే 'మండలి' లేదా!? ఆ రూట్‌లో మంత్రి పదవి దొరక్కపోదా? ఇంతకింత కమాయించ లేకపోతమా? అనే 'ఆశో' సంతృప్తి నివ్వగా, కలల లోకంలో విహరిస్తూ గులాబీ పుష్పకంలోకి జంప్! పాల్వాయి వంశాంకురం కాంగ్రెస్ ద్రాక్ష తోటలో ఎగిరీ, ఎగిరి ఏ పండూ అందక పోయేసరికి జ్ఞానోదయమై "ఛీ...ఇది బ్రోకర్ల పార్టీ" అంటూ కంటతడి పెట్టింది. నెత్తిన కుండ ఉండటం, అదీ ఓటిది కావడం వల్ల స్త్రీలు ప్రతి విషయంలోనూ భోరుమంటూంటారనే పేరుంది. ఇది పూర్తిగా తప్పని రుజువు చేసిన ఎందరో పురుష పుంగవులున్నారు. జనగామ సీటు నుండి కిందకి నెట్టేసినందుకు ఆ నాయకుడు ఆర్టీసీ ఛైర్మన్ పదవి దొరికే దాకా ఏడ్పుగోల చేసిన సంగతికి మీడియానే సాక్షి. ఇక తాజాగా సూర్యాపేటలో, అంతకుముందు స్టేషన్ ఘన్‌పూర్‌లో భంగపడిన రమేష్, రాజాల ఎక్కిళ్ళు ఇంకా తగ్గనేలేదు.

"పుక్కట్లో ఇచ్చారా కాంగ్రెసోళ్ళు! వందకోట్లిచ్చి నాకు, నా కొడుక్కి ఫ్యామిలీ ప్యాక్ తెచ్చుకున్నా" అని ధైర్యంగా చెప్పి ఇట్నుంచి అటు జంపగల హన్మంతులున్నారు. పార్టీ



భక్తుల, పోస్టు భక్తుల కలగాపులగంగా నేటి ఎన్నికల సీన్ తెలంగాణలో నడుస్తోంది. వీరిలో దీర్ఘదర్శులెవరో, వచ్చిన దానికే తృప్తిపడే ప్రాప్తకాలజ్ఞులెవరో తేలాలంటే మరో పాతిక రోజులు ఓపిక పట్టాల్సిందే మరి.


కులాన్ని బట్టి, దాని కుండే ఓటింగు బలాన్ని బట్టి అభ్య ర్థుల ఫైనలైజేషన్ జరిగే కాలం గతించింది. అది బీజేపీ అయినా, కాంగ్రెస్ అయినా, బీఆర్ఎస్ అయినా 'పైకి' ఎంతిస్తాడు? కిందికి ఎంత 'వదల'గలడు? అనేదే కీలక విషయం నేడు. అందుకే దూకుళ్లాట ఫలితాలొచ్చిన తర్వాత కూడా సాగుతుందని గత తొమ్మిదేండ్లుగా కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ బుట్టలు ఖాళీ అయి 'గులాబీ' చెట్టుకు అంటుకట్టినట్లు అతుక్కోవడం చూస్తున్నాం కదా!

నడుచుకుంటూ వచ్చే 'ఆయారామ్ గయా రామ్'ల కాలం చెల్లిపోయి జంపింగ్ జిలానీల రోజులు రావడం వెనుక పరమార్థం ఈ ఐదున్నర దశాబ్దాల్లో పెరిగిన డబ్బు పాత్ర ఉదారవాద విధానాల 'పుణ్యం'. రాత్రికి రాత్రే శత కోటీశ్వరులయిపోయే మార్గాలు తెరుచుకోవడం దారులు పరుచుకోవడంతో పెట్టుబడిదార్లు పండగ చేసుకుంటున్నారు. దీనికి 'రాజకీయం' ఒక సోపానమవుతోంది. సంపద గుట్టలు తేలే పెట్టుబడిదారులను వదిలి రాజకీయాలంటేనే అవినీతిమయమన్నట్టు 'బుద్ధి'జీవులు కొందరు సమాజాన్ని కలుషితం చేశారు. 'కోల్‌గేట్' వెనుకున్న జిందాల్‌లను, ఇతర పెట్టుబడిదార్లను, 2జి స్పెక్ట్రమ్ వల్ల ప్రయోజనం పొందిన టాటాలను, అంబానీలను వదిలి కణిమొళి, రాజా చుట్టు కథనాలు అల్లిన మీడియా అసలు దొంగల్ని చూప లేదు. అదే మీడియా నేడు 261 బ్లాకులను వేలం పాటలో వదిలించుకున్న మోడీ ప్రభుత్వంపై పల్లెత్తుమాట అనదు. దాదాపు దేశంలోని విమా నాశ్రయాలను, పోర్టులను హస్తగతం చేసుకుం టున్న అదానీని బహిర్గతం చేయదు.

రాజకీయాల్లోకి ప్రవేశిస్తే సులభంగా కోట్లు కూడగట్టు కోవచ్చనే దానికి ఎన్నో ఉదాహ రణలు దేశంలో కనపడుతున్నాయి. ఆర్థిక వ్యవస్థ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండి ఉంటే 2-జి స్పెక్ట్రమ్‌కు, కోల్‌గేట్‌కు అవకాశాలే ఉండేవి కాదు కదా! అందుకే సరళీకృత ఆర్థిక విధానాలంటేనే అవినీతి. అందుకే ఆ విధానాల కోసం కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లు ఎగబడ్తు న్నాయి. విధానాలను కూలగొట్టడానికి కార్మికులు పోరాడుతున్నారు.

'కోర్టులు, పత్రికలు, మేధావులూ పట్టించు కోకుండాపోయిన వాస్తవా'లివి. ప్రజలు, మరీ ముఖ్యంగా యువత నలుపునీ, తెలుపునీ గుర్తించడంతో ఆగిపోకూడదు. కారణాలను శోధించి, మధించి నూతన వెలుగులను సాధించాలి.

పెరుగుతున్న నిరుద్యోగ సంక్షోభం



ప్రభాత్ పట్నాయక్

మన ఆర్థిక వ్యవస్థలో పని చేయగలిగిన వారిలో ఎంతమంది "ఉద్యోగులు", ఎంతమంది "నిరుద్యోగులు" అని స్పష్టంగా విభజించి చూడడం సాధ్యం కాదు. పలువిధాలుగా క్యాజువల్ ఉద్యోగాలు ఉండడమే గాక, ఆ విధమైన ఉద్యోగాల సంఖ్య కూడా భారీగా పెరుగుతోంది. అందుచేత స్పష్టంగా నిరుద్యోగం ఎంత ఉందో నిర్ధారించడం చాలా చిక్కులతో కూడుకున్న పని. "గత ఏడాది కాలంలోనో, గత ఆరు నెలల కాలంలోనో మీకు ఎన్ని రోజులు పని దొరికింది, రోజుకు ఎన్ని గంటల చొప్పున దొరికింది" అని సర్వేలో వ్యక్తులని అడగాలి. ఎంతగడువు ను కొలబద్దగా ఎంచుకున్నాం, ఎన్ని గంటల పని చేస్తే పూర్తి స్థాయి ఉపాధి దొరికినట్టు పరిగణిస్తాం అన్న దానిని బట్టి నిరుద్యోగం ఎంత మోతాదులో ఉందో నిర్ధారించడం జరుగుతుంది. జాతీయ శాంపిల్ సర్వేలో (1) సాధారణంగా ఉపాధి ఉంటోందా? (2)వారంలో ఎన్నిరోజులు ఉపాధి దొరుకుతోంది? (3) ఏ రోజుకు ఆ రోజు ఉపాధి దొరుకుతోందా?-ఇలా మూడు రకాల ప్రమాణాలను వాడతారు. ప్రతీ ఏడూ చిన్న సైజు శాంపిల్‌నే తీసుకున్నా ఐదేళ్ళకు ఒకసారి పెద్ద సైజు శాంపిల్‌ను తీసుకుని సర్వే చేస్తారు. జాతీయ శాంపిల్ సర్వే ఫలితాలను ఏడాదికొకమారు ప్రకటిస్తారు.

సెంటర్ ఫర్ మోనిటరింగ్ ఇండియన్ ఎకానమీ అనే ఒక ప్రభుత్వేతర సంస్థ ప్రతీ నెలా నిరుద్యోగ సర్వే నిర్వహిస్తుంది (పట్టణాల్లో ప్రతీ వారమూ నిర్వహిస్తారు). సర్వే జరిగిన రోజున ఉపాధి లభించినదీ లేనిదీ అడుగుతారు. పని చేయడానికి సిద్ధంగా ఉన్న మొత్తం శ్రామిక ప్రజానీకంలో ఎంత శాతానికి ఉపాధి లభించినదీ లెక్కించి దాని ఆధారంగా నిరుద్యోగం ఎంతశాతం ఉందో నిర్ధారిస్తారు. ఈ సంస్థ అనుసరించే విధా నం పట్ల ఎవరికైనా అభ్యంతరాలు ఉండవచ్చు కాని ఆ సంస్థ వెల్లడించే గణాంకాలు చాలా కాలంగా ఆమోద యోగ్యంగా ఉన్నాయి. అందుచేత నిరుద్యో గంలో ఉన్న ధోరణులను పరిశీలించడానికి అవి ప్రాతి పదికగా చాలామంది, ముఖ్యంగా పరిశోధ కులు తీసుకుంటున్నారు.

సి.ఎం.ఐ.ఇ తాజాగా విడుదల చేసిన గణాంకాలు 2023 అక్టోబరు మాసానికి సంబంధించినవి. వాటిని బట్టి చూస్తే దేశంలో నిరుద్యోగం 10.05 శాతం ఉంది. అందులో గ్రామీణ నిరుద్యోగం 10.82 శాతం ఉంటే, పట్టణాల్లో 8.44 శాతం ఉంది. సెప్టెంబరు మాసంలో 7.09 శాతం ఉంటే అక్టోబర్ నెలలో చాలా ఎక్కువ మోతాదులో పెరుగుదల కనిపిస్తోంది (2020లో మోడీ ప్రభు త్వం హఠాత్తుగా లాక్‌డౌన్ ప్రకటించాక నిరుద్యోగం అమాంతం పెరిగిపోయింది.). మే 2021లో కరోనా అదుపులోకి వచ్చాక మళ్ళీ ఎక్కువగా పెరుగుదల కనిపిస్తున్నది ఇప్పుడే.



గత ఐదు సంవత్సరాలుగా మన దేశంలో పని చేస్తున్నవారి సంఖ్య 40 కోట్లుగా, ఎటువంటి పెరుగుదలా లేకుండా ఉంటోంది. అంటే గడిచిన ఐదేళ్ళలోనూ కొత్తగా ఉపాధి అవకాశాలు పెరగలేదని గ్రహించాలి. ఈ అక్టోబర్ మాసంలో నిరుద్యోగంలో ఒక్కసారి ఎక్కువగా పెరుగుదల కనిపించింది. అదే నెలలో ఉపాధి కోసం ప్రయత్నించేవారి సంఖ్య కూడా అదే మోతాదులో పెరిగింది. అంటే ఉపాధి పొందుతున్నవారి సంఖ్యలో ఏ మార్పూ లేదు. దీనిని బట్టి భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఉపాధి అవకాశాలలో పెరుగుదల లేకపోవడం అనేది ప్రధాన ధోరణిగా ఉందని మనం గ్రహించాలి.

సిఎంఐఇ లెక్కల ప్రకారం 2019లో 5.27 శాతం ఉన్న నిరుద్యోగం 2020 లో 8 శాతానికి పెరిగింది. ఆ తర్వాత రెండు సంవత్సరాలలో అది 5.98 శాతం, 7.33 శాతం గా నమోదైంది. 2023లో అది మరింత పెరిగింది. ఇప్పుడు దేశంలో ఉపాధి కోరుతున్న శ్రామిక జనం సంఖ్య పెరుగుతున్నా లభిస్తున్న ఉద్యోగాలు మాత్రం ఏ పెరుగుదలా లేకుండా యథాతథంగా ఉన్నాయి. యుక్త వయస్సు వచ్చి ఉపాధి కోరుకుంటున్నవారి సంఖ్య ఏటా ఏ మోతాదులో పెరుగుతోందో, కనీసం ఆ మోతాదులో కూడా ఉపాధి అవకాశాలు పెరగడం లేదు.

కొంతమంది వ్యాఖ్యాతలు ఉపాధి అవకాశాలలో పెరుగుదల లేకపోడానికి కారణం మన దేశ ఆర్థిక వ్యవస్థ ఇంకా కరోనా మహమ్మారి దెబ్బ నుండి పూర్తిగా కోలుకోలేకపోవడమే అని అంటున్నారు. ఈ వ్యాఖ్యానంలో ఏ కాస్తైనా పస ఉన్నదని అనుకుంటే వాళ్ళు వాస్తవ జిడిపిలో వృద్ధిని ప్రమాణంగా తీసుకున్నట్టు భావించాలి. మహమ్మారి అనంతరం మన జిడిపి పుంజుకుంటున్న వేగం నిస్సందేహంగా చాలా నెమ్మదిగా ఉంది. కాని ప్రభుత్వం మాత్రం ప్రపంచంలోనే అతి వేగంగా జిడిపి పెరుగుతున్న దేశం మనది అంటూ గొప్పలు పోతోంది. ఏదేమైనా, ఈ జిడిపిలో వృద్ధి రేటు పెరుగుదల తక్కువగా ఉందనే ఒక్క విషయమే ప్రస్తుత పరిస్థితిని వివరించేందుకు సరిపోదు. ఉదాహరణకి, 2019తో పోల్చుకుంటే మన వాస్తవ జిడిపి 2023 నాటికి 16 శాతం పెరిగింది. మరి ఆ మేరకైనా ఉపాధి అవకాశాలు 2019తో పోల్చుకుంటే పెరగాలి కదా. కాని అలా పెరగలేదు. అంటే జిడిపి పెరుగుదల స్వభావం ఏమిటో మనం పరిశీలించాలి. కేవలం జిడిపి వృద్ధి రేటు పెరిగినంత మాత్రాన ఉపాధి అవకాశాలు వాటంతట అవే పెరిగిపోతాయని అనుకోలేము. ఈ వృద్ధి ఏ విధంగా సాధ్యపడింది అన్న అంశాన్ని మనం పరిశీలించాలి.

> అంతకు పూర్వపు కాలంతో పోల్చితే మన వృద్ధి పెరుగుదల స్వభావం గత కొన్ని సంవత్సరాలుగా మారిపోతున్నది. ఆర్థిక వృద్ధి నమోదౌతున్నా అది ఉపాధి వృద్ధికి దారి తీయడం లేదు. నయా ఉదారవాద విధానాల కారణంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం ప్రతికూల పరిస్థితులనెదుర్కుంటోంది. ఈ రంగానికి ప్రభుత్వం ఇచ్చే తోడ్పాటును క్రమంగా ఉపసంహరించారు. పైగా విదేశీ సరుకుల దిగుమతులమీద ఏ ఆంక్షలూ లేకపోవడంతో ఈ రంగానికి పోటీ బాగా పెరిగిపోయింది. ఆ పోటీని తట్టుకునే విధంగా ప్రభుత్వం తోడ్పడి వుండాలి. కాని దానికి భిన్నంగా అంతవరకూ ఉన్న తోడ్పాటునే వెనక్కి తీసుకున్నారు. పులి మీద పుట్రలాగా మోడీ ప్రభుత్వం పెద్దనోట్ల రద్దును హఠాత్తుగా అమలు చేసింది. జిఎస్‌టి విధానం గుది బండ అయింది. ఇవన్నీ చాలవన్నట్టు కోవిడ్ కాలంలో విధించిన లాక్‌డౌన్ దెబ్బకి ఈ రంగం పూర్తిగా కుదేలైంది. ఇప్పటికీ ఈ రంగం ఆ స్థితి నుండి కోలుకోనేలేదు.

అంతకు పూర్వపు కాలంతో పోల్చితే మన వృద్ధి పెరుగుదల స్వభావం గత కొన్ని సంవత్సరాలుగా మారిపోతున్నది. ఆర్థిక వృద్ధి నమోదౌతున్నా అది ఉపాధి వృద్ధికి దారి తీయడం లేదు. నయా ఉదారవాద విధానాల కారణంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం ప్రతికూల పరిస్థితులనెదుర్కుంటోంది. ఈ రంగానికి ప్రభుత్వం ఇచ్చే తోడ్పాటును క్రమంగా ఉపసంహరించారు. పైగా విదేశీ సరుకుల దిగుమతులమీద ఏ ఆంక్షలూ లేకపోవడంతో ఈ రంగానికి పోటీ బాగా పెరిగిపోయింది. ఆ పోటీని తట్టుకునే విధంగా ప్రభుత్వం తోడ్పడి వుండాలి. కాని దానికి భిన్నంగా అంతవరకూ ఉన్న తోడ్పాటునే వెనక్కి తీసుకున్నారు. పులి మీద పుట్రలాగా మోడీ ప్రభుత్వం పెద్దనోట్ల రద్దును హఠాత్తుగా అమలు చేసింది. జిఎస్‌టి విధానం గుది బండ అయింది. ఇవన్నీ చాలవన్నట్టు కోవిడ్ కాలంలో విధించిన లాక్‌డౌన్ దెబ్బకి ఈ రంగం పూర్తిగా కుదేలైంది. ఇప్పటికీ ఈ రంగం ఆ స్థితి నుండి కోలుకోనేలేదు. కోవిడ్ అనంతర కాలంలో ఆర్థిక వృద్ధిరేటు పెరిగినా, అది ఈ రంగానికి ఏ విధంగానూ ఉపయోగపడేదిగా లేదు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగంలో అత్యధిక స్థాయిలో ఉపాధికి అవకాశాలు ఉంటాయి. అటువంటి రంగం కోలుకోడానికి దోహదం చేయని ఆర్థిక వృద్ధి స్వభావం వలన ఒకపక్క ఆర్థిక వృద్ధిరేటు పెరుగుతున్నట్టు కనిపిస్తున్నా, ఉపాధి అవకాశాలు మాత్రం ఏమాత్రమూ పెరగలేదు.

బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక విధానాలు ఉపాధి అవకాశాలను పెంచడానికి ఏ మాత్రమూ తోడ్పడవని దీనిని బట్టి స్పష్టం అవుతోంది. పెట్టుబడిదారులు మరింత ఎక్కువగా పెట్టుబడులు పెట్టేలా వారిని ప్రోత్సహించడమే ప్రధాన సూత్రంగా మోడీ ప్రభుత్వ విధానాలు రూపొందాయి. పెట్టుబడులు ఎంత పెరిగితే ఆర్థికవృద్ధిరేటు అంత ఎక్కువ పెరుగుతుంది అన్నది దీని వెనుక ఆలోచన. ఐతే, ఈ విధానాలు నిరుపయోగం. మొదటి కారణం: కొద్దిమంది గుత్తాధిపతుల ఆధిపత్యంలో మార్కెట్ నడుస్తున్నప్పుడు మార్కెట్ లో కొనుగోలుశక్తి, లేదా డిమాండ్ ఎంతమేరకు పెరగవచ్చు అన్న అంచనాను బట్టి పెట్టుబడులను ఎంతమేరకు పెంచాలి అన్నది నిర్ణయించడం జరుగుతుంది. అంటే మార్కెట్ లో కొనుగోలుశక్తి పెంచే చర్యలను తీసుకుంటేనే అదనంగా పెట్టుబడులు వస్తాయి. డిమాండ్ ను పెంచే చర్యలు లేకపోతే పెట్టుబడిదారులు తమకు లభించిన ప్రోత్సాహకాలను చక్కగా దాచుకుంటారే తప్ప పెట్టుబడులు అదనంగా పెట్టరు. పైగా ఆ పెట్టుబడిదారులకు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వడానికి ప్రభుత్వం తాను చేసే వ్యయాన్ని కుదించుకుంటుంది. దాని ఫలితంగా సంక్షేమానికి పెట్టే ఖర్చు తగ్గి, మార్కెట్ లో డిమాండ్ తగ్గిపోతుంది. అంటే ప్రభుత్వం ఆశించిన వృద్ధి కూడా ఆచరణలో రాదు. రెండవది: ఒకవేళ ప్రభుత్వం కోరుకున్నట్టుగానే పెట్టుబడిదారులు అదనంగా పెట్టుబడులు పెట్టేరని, దాని ఫలితంగా జిడిపి వృద్ధిరేటు పెరిగిందని అనుకున్నా, ఆ వృద్ధి జరిగే రంగాలలో

ఉపాధి వృద్ధి మాత్రం జరగదు. ఉపాధి అవకాశాలను కల్పించగల చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వడం నిలిపివేసింది కదా. అదీ కారణం.

> బడా పెట్టుబడిదారులకు ఉపాధి అవకాశాల కల్పన పేరుతో ప్రభుత్వం అనేక రాయితీలు ఒక పక్క ఇస్తున్నా, తన వంతుగా ఉపాధి అవకాశాలను కల్పించే బాధ్యతను మాత్రం ఈ ప్రభుత్వం నెరవేర్చడం లేదు. ప్రభుత్వ రంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి పూనుకోవడం లేదు. ఆర్థిక వనరులు తగినంతగా లేకపోవడమే కారణం అని అంటోంది. కాని ఆర్థిక వనరుల కొరత దేని వలన వచ్చింది? పెట్టుబడిదారులకు అదనంగా రాయితీలు ఇచ్చినందువల్ల కాదా ? ఒకపక్క నిరుద్యోగం పెరిగిపోతోందని గణాంకాలు వెల్లడి చేస్తూంటే ప్రభుత్వం మరోపక్క గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వెచ్చించవలసిన నిధులలో కోత పెడుతోంది.

బడా పెట్టుబడిదారులకు ఉపాధి అవకాశాల కల్పన పేరుతో ప్రభుత్వం అనేక రాయితీలు ఒక పక్క ఇస్తున్నా, తన వంతుగా ఉపాధి అవకాశాలను కల్పించే బాధ్యతను మాత్రం ఈ ప్రభుత్వం నెరవేర్చడం లేదు. ప్రభుత్వ రంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి పూనుకోవడం లేదు. ఆర్థిక వనరులు తగినంతగా లేకపోవడమే కారణం అని అంటోంది. కాని ఆర్థిక వనరుల కొరత దేని వలన వచ్చింది? పెట్టుబడిదారులకు అదనంగా రాయితీలు ఇచ్చినందువల్ల కాదా ? ఒకపక్క నిరుద్యోగం పెరిగిపోతోందని గణాంకాలు వెల్లడి చేస్తూంటే ప్రభుత్వం మరోపక్క గ్రామీణ ఉపాధి హామీ పథకానికి వెచ్చించవలసిన నిధులలో కోత పెడుతోంది.

బడా పెట్టుబడిదారుల కొమ్ము కాసే ఈ బిజెపి ప్రభుత్వం ఆది నుంచీ ఈ ఉపాధి హామీ పథకానికి వ్యతిరేకమే. అధికారంలోకి వచ్చాక ఏదో ఒక కారణంతో ఆ పథకాన్ని నీరుగార్చడానికే ప్రయత్నిస్తోంది. ఇప్పుడు ఆ పథకంలో అవినీతి చోటు చేసుకుంటోందన్న సాకుతో దానిని దెబ్బ తీయడానికి పూనుకుంటోంది. నిరుద్యోగం పెరగడం అనే వాస్తవాన్నే కాకుండా, నిరుద్యోగ సమస్య పట్ల బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి ఎంత అర్థరహితమో దానినీ మనం చూడాలి. ■

(స్వేచ్ఛానుసరణ)

యువభారతాన్ని నైపుణ్య కేంద్రంగా మార్చలేమా?

ప్రతి విద్యావంతుడు ఓ మహత్తర శక్తి మాత్రమే కాదు, ఓ బహుళ అనువర్తిత వ్యవస్థ. మేధోశక్తి మాత్రమే సమాజ గతిని మార్చగలిగే అమూల్య వనరు అని మనకు తెలుసు. ప్రపంచ దేశాల అభివృద్ధిని విద్యా సంపన్నుల సంఖ్యతో ప్రమాణీకరించడం పరిపాటయ్యింది. విద్యలేని వాడు విలువ లేని వింతజీవి అంటున్నాం. దేశ ప్రగతికి ప్రథమ ప్రాధాన్యతనిస్తూ, కుటుంబ ఎదుగుదలకు, వ్యక్తిగత వికాసానికి దోహదపడగలిగేది మాత్రమే అసలైన విద్య. విద్యతో వివేకం తోడైతేనే ఉన్నత వ్యక్తిత్వం సిద్ధిస్తుంది. బుద్ధిలేని నిరక్షరాస్యుడి కన్న అనైతిక విద్యావంతుడు జాతికి అతి ప్రమాదకరం.

విద్య ప్రయోజనాలలో ప్రకాశవంతమైన వ్యక్తిత్వం, దేశాభివృద్ధికి దోహదపడడం, సమాజాన్ని జాగత పరచడం, అవకాశాలను వినియోగించుకోవడం, ఉద్యోగాన్ని పొందడం, ఆదాయం పెరిగి పేదరికం తగ్గడం, నాణ్య మైన జీవితాన్ని గడపడం, నేర ప్రవృత్తిని ద్వేషించడం, ఆర్థిక సామాజిక,



సాంస్కృతిక సమానత్వాన్ని నమ్మడం, మానవీయ విలువలను జీర్ణించుకోవడం, జీవన ప్రమాణాలు పెరగడం, కుటుంబ అభివృద్ధి జరగడం, చక్కటి జీవనశైలిని పాటించడం, వృత్తిలో ఎదగడం, ఆలోచనా విస్తృతి, సంభాషణా చాతుర్యం పెరగడం లాంటి పలు సుగుణాలు విద్యతో ప్రాప్తిస్తాయి. సన్మార్గంలో నడవడం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం, విజ్ఞానాన్ని కాచి వడబోయడం, శారీరక మానసిక సమతుల్యతను నిలుపుకోవడం, పలు రకాలైన నైపుణ్యాలను స్వంతం చేసుకోవడం, సరైన ప్రశ్నలకు ధీటైన సమాధానాలు ఇవ్వగలగడం, గౌరవాన్ని పొందడం, తార్కిక విశ్లేషణ కలిగి ఉండడం లాంటి అనువర్తనాలు అనేకం విద్యావేత్తలకు ఉంటాయి.

నేడు భారతదేశ అక్షరాస్యతా రేటు 77.7 శాతం మాత్రమే ఉంది. ఇండియాలో అధిక అక్షరాస్యత రేటు కలిగిన రాష్ట్రాలలో కేరళ (96.2 శాతం), ఢిల్లీ (88.7 శాతం), ఉత్తరాఖండ్ (87.6 శాతం), హిమాచల్ (86.6 శాతం)లు ముందు వరుసలో ఉన్నాయి. భారత్‌లో అల్ప అక్షరాస్యత రేటు ఉన్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ (66.4 శాతం), రాజస్థాన్ (69.7 శాతం), బీహార్ (70.9 శాతం), తెలంగాణ (72.8 శాతం)లు జాబితా చివరలో ఉన్నాయి. మన దేశ గ్రామీణుల్లో 73.5 శాతం, పట్టణాల్లో 87.7 శాతం అక్షరాస్యత రేటు నమోదైంది. భారత్‌లో పురుషుల్లో 84.7 శాతం, మహిళల్లో 70.3 శాతం గమనించబడింది. గ్రామీణ కుటుంబాల్లో 4 శాతం, పట్టణ కుటుంబాల్లో 23 శాతం కంప్యూటర్ వసతులు కలిగి ఉన్నాయి. 15 - 29 ఏళ్ల గ్రామీణ యువత 24 శాతం, పట్టణ యువత 56 శాతం కనీక కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నారు.


ప్రపంచ దేశాల్లో అమెరికా, చైనాల తర్వాత మన దేశం మూడో అతి పెద్ద ఉన్నత విద్యా వ్యవస్థను కలిగి ఉన్నది. విశ్వదేశాల్లో అత్యధిక యూనివర్సిటీలు కలిగిన దేశంగా భారత్‌కు పేరుంది. మన దేశంలో 56 కేంద్రీయ విశ్వ విద్యాలయాలు, 459 రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, 127 డీమ్డ్ విశ్వవిద్యాలయాలు, 430 ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. గుజరాత్‌లో అత్యధికంగా 94 యూనివర్సిటీలు ఉన్నాయి. భారతదేశంలో 1.5 మిలియన్ల పాఠశాలల్లో 260 మిలియన్ల విద్యార్థులు ఉన్నారని, పాఠశాల విద్యలో మన దేశం చైనా తరువాత 2వ స్థానంలో ఉన్నది. ఇండియా ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో, జీఆర్ఈ) 27.1 శాతం నమోదైంది. లక్ష జనాభాకు అందుబాటులో ఉన్న కళాశాలల సంఖ్యలో బీహార్‌లో 7, తెలంగాణలో 59 ఉండగా, దేశ సగటుగా 28 కళాశాలలు ఉన్నాయి. మన దేశంలో ఉన్నత విద్య పూర్తి చేసిన వారికి విజ్ఞానం, ఉద్యోగ సాధన నైపుణ్యాలు, సాంకేతిక నైపుణ్యాలు ఆశించిన స్థాయిలో కనిపించకపోవడం విచారకరం.

విద్యాలయాల్లో వసతుల లేమి, కనీస మౌలిక వనరుల కొరత, ఆర్థిక లోటు, అవినీతితో నిండిన విద్యాలయాల మాఫియా, విద్యను వ్యాపారంగా చూసే యాజమాన్యాలు, నిష్ణాతులైన అధ్యాపకుల కొరత లాంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. విద్యార్థి : ఉపాధ్యాయ నిష్పత్తి అమెరికాలో 13 : 1, చైనాలో 20 : 1 ఉండగా, ఇండియాలో 30 :1 ఉండడం మన విద్యావ్యవస్థ పట్ల పాలకుల అంకితభావం తేటతెల్లం అవుతున్నది. మన దేశంలో 25 శాతం కళాశాలలు/ విశ్వవిద్యాలయాలు మాత్రమే గుర్తింపు పొందగా, వీటిలో 30 శాతం కళాశాలలు, 45 శాతం విశ్వ విద్యాలయాలు మాత్రమే 'ఏ' గ్రేడ్ జాబితాలో ఉన్నాయి. పరిశోధనల్లో అల్ప ప్రమాణాలు, ఆధునిక ప్రయోగశాలల లోటు, ఇంటర్‌డిసిప్లినరీ పరిశోధనల లేమి, తక్కువ స్థాయి పరిశోధనలకు పిహెచ్‌డి పట్టాలు, పారిశ్రామిక అనుసంధానం లేకపోవడం లాంటి అవాంఛనీయ వాస్తవాలు బాధను కలిగిస్తున్నాయి. ఇండియా ఆర్ అండ్ డి (పరిశోధనలు, అభివృద్ధి) విభాగంలో జీడీపీలో 0.7 శాతం ఖర్చు జరిగితే, అమెరికాలో 2.8 శాతం, చైనాలో 2.1 శాతం, ఇజ్రాయిల్‌లో 4.3 శాతం ఖర్చు చేయబడుతున్నది.

ప్రపంచ అత్యుత్తమ 1000 విశ్వవిద్యాలయాలలో ఇండియాకు చెందిన 50 విశ్వవిద్యాలయాలు మాత్రమే ఉండ డం ఆశ్చర్యాన్నే కాదు బాధను కలిగిస్తున్నది. ఉత్తమ ప్రమాణాలతో ఉన్నత విద్యను, సద్గుణ సంపదలను, వివేకాన్ని, ఉద్యోగ సాధన నైపుణ్యాలను కలిగి యువ భారతమంతా సౌభాగ్య భారతిని నిర్మించడంలో సఫలం కావాలని ఆశిద్దాం.

- బీఎంఆర్

బాలల దినోత్సవాలు ఎవరి కోసం?




షేక్. కరిముల్లా
9705450705

నవంబర్ 14 బాలల దినోత్సవం ప్రతి ఏటా మొక్కుబడిగా జరుపుకోవటం ఆనవాయితీగా మారిపోయినది. ఈ సందర్భంగా బాలలు వారి హక్కుల గురించి విశ్లేషించుకుందాం! ఫ్రాన్స్ రాజనీతిజ్ఞుడు జె.జె.రూసో "స్వేచ్ఛగా పుట్టిన మానవుడు సర్వత్రా సంకెళ్ళలో బంధింపబడి ఉన్నాడు" అని వ్యాఖ్యానించాడు. ఇది అందరికి వర్తిస్తుంది. చరిత్ర గమనాన్ని పరిశీలిస్తే ఒక్క ఆదిమ కమ్యూనిస్ట్ వ్యవస్థ తప్ప మిగతా అన్ని దశలకు రూసో వ్యాఖ్య వర్తిస్తుంది. అందుకే ఆధునిక ప్రజాస్వామిక సమాజాలు స్వేచ్ఛను, హక్కులను గుర్తిస్తూ రాజ్యాంగ పరమైన రక్షణలు కల్పించబడ్డాయి. వ్యక్తి పరిపూర్ణ అభివృద్ధికి, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు ప్రాథమిక హక్కులు పెట్టనికోట. భారత ప్రజాస్వా మ్యానికి ఇవి పునాది రాళ్ళు. ప్రాథమిక హక్కులను మన రాజ్యాంగానికి 'మాగ్నాకార్టా'గా పేర్కొంటారు. 'మనిషి అవసరాలే మనిషి హక్కులు' జీవి పుట్టుకతో వచ్చిన హక్కులు అత్యంత సహజ సిద్ధమైనవి. బాలల హక్కులు కూడా మానవ హక్కులేననే స్పృహ పెరుగుతూ వచ్చిన క్రమంలో 1959లో ఐక్యరాజ్య సమితి బాలల హక్కుల ప్రకటన చేసింది. ఈ ప్రకటన బాలల హక్కులకు 'మాగ్నా కార్టా'గా చెప్పవచ్చు. దీని సారాంశం బాలలు, జాతి, లింగ, రంగు, భాష, మతం, జాతి, ఆస్తి, పుట్టుక తేడా లేకుండా అన్ని హక్కులకు అర్హులు. స్వేచ్ఛగా, గౌరవంగా, ఆరోగ్యంగా, శారీరకంగా, మానసికంగా, నైతికంగా ఎదగాలి. అందుకు సంపూర్ణ అవకాశాలు కల్పించబడాలి. సరైన పోషక ఆహారం, గృహ వసతి, వైద్యసేవలు పొందేహక్కు వుంది. పిన్న వయస్సులో ఎంతో అవసరమైతే తప్ప తల్లి నుండి వేరు చేయరాదు. పేద పిల్లలకు ప్రభుత్వం చేయూతనివ్వాలి. వారు ఉచిత, నిర్బంధ, విద్య పొందటానికి అర్హులు. జ్ఞానం, సమాజానికి ఉపయోగపడే పౌరుడు అవటానికి ఆస్కారమిచ్చే విద్యను ప్రభుత్వం అందించాలి. ఆటలు, వినోదం పొందటానికి పూర్తి అవకాశాలు పిల్లలు పొందాలి. ఈ హక్కును పొందటానికి సమాజం, ప్రభుత్వం చొరవచూపాలి. అన్ని రకాల నిర్లక్ష్యం, క్రూరత్వం, దోపిడీల నుండి బాలలకు రక్షణ లభించాలి. ఏరకమైన అక్రమ రవాణాకు వారు గురికాకూడదు. అని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. అయినా అనేక దేశాలలో ఈ ప్రకటనలోని అనేక అంశాలు అమలుకు నోచుకోలేదు. 20వ శతాబ్దంలో మానవ హక్కుల చట్టబద్ధత ప్రస్థావ-నలో బాలల హక్కులకు ప్రత్యేక స్థానం కల్పిం చుటకు 'ఎగ్లెంటిన్ జెబ్' అనే ఉపాధ్యాయురాలి చొరవతో ఐక్యరాజ్య సమితిలో ప్రత్యేక చర్చ జరిగింది. 1989 నవంబర్ 20న ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒడంబడికలో 180 దేశాలు సంతకాలు చేశాయి. ఈ అనేక ప్రయత్నాల మూలంగా ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ బాలల హక్కుల ఒప్పందంను నవంబర్ 20 1989న ఆమోదించినది. ఆ నాటి నుండి నవంబర్ 20 తేదిని 'బాలల హక్కుల పరిరక్షణ దినం'గా గుర్తించారు. భారత ప్రభుత్వం 1992 డిసెంబర్ 11 న సంతకం చేసి బాలల హక్కుల ప్రకటన జారీ చేసింది.

భారత రాజ్యాంగం బాలల హక్కులకు హామి ఇచ్చింది. కాని ఆచరణలో అవి అమలుకు నోచుకోలేదు. 1992లో మోహిని జైన్ ఉన్నికృష్ణన్ కేసులో ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా సుప్రీం కోర్టు గుర్తించింది. అప్పుడు మేల్కొన్న కేంద్ర ప్రభుత్వం విద్యను ప్రాథమిక హక్కుగా చేస్తూ 2002 లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 'విద్యా హక్కు బిల్లు 2005' ను ఆమోదించింది. అయితే 6-14 సం॥ల వయస్సు గల పిల్లలకు మాత్రమే విద్యాహక్కు పరిమితం చేస్తే సరిపోదు. రాజ్యాంగంలో 4వ భాగంలో 45వ అధికరణ ప్రకారం పూర్వ ప్రాథమిక విద్యను కూడా, హక్కుగా చేయాలి. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలోని 'ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య'ను ప్రాథమిక హక్కుగా మార్చినది. అందుకు రాజ్యంగంలోని 21వ అధికరణ అయిన జీవించే హక్కును 21-ఏను చేర్చి 'జ్ఞానంతో జీవించాలని' అనే అర్థాన్ని ఇచ్చింది. ఈ చట్టం 2010 ఏప్రిల్ 1న అమలులోకి వచ్చినది. దీనిలో పాఠశాల విద్యకు దూరంగా ఉన్న 7 కోట్ల మంది పిల్లలను బడిబాట పట్టించాలని వారికి మంచి ప్రమాణాలతో కూడిన ఉచిత నిర్బంధ విద్యను అందించాలని, పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ప్రవేటు విద్యా సంస్థలలో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలసి 55:45 నిష్పత్తిలో వచ్చే ఐదేండ్లలో ఈ లక్ష్య సాధనకు రూ.1,71,000కోట్లు వెచ్చించాల్సి వుందని లెక్క తేల్చారు.

వసతులు లేని తరగతి గదులు, అందుబాటులో లేని పాఠ్య పుస్తకాలు ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. ఎప్పటిలాగే పాఠశాలల్లో కనీస వసతులైన మంచినీరు, మరుగుదొడ్లు లేవు, క్రీడా స్థలాలు లేవు. అసలు పాఠాలు చెప్పటానికి తగినంత మంది ఉపాధ్యాయులే లేరు. పైగా ఉపాధ్యాయులపై, పాఠశాల నిధులపై అజమాయిషిని పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ లకు అప్పజెప్పినారు. తల్లిదండ్రులను ఉపాధ్యాయులను శిక్షించే నియమాలు పొందుపరచారు. 25శాతం సీట్లు పేద వర్గాల పిల్లల కేటాయింపును వ్యతిరేకిస్తూ ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా ఈ కేటాయిం పును సమర్థిస్తూ ధర్మాసనం 2012 ఏప్రిల్‌లో తీర్పు చెప్పింది. అసలు 25శాతం సీట్ల కేటాయింపు ప్రతిపాదన అనవసరమైనది ఇది కేవలం ప్రయివేటు స్కూళ్ళ యాజమాన్యాలను ధనవంతులను చేయటానికే. ఆ పిల్లల ఫీజులను ప్రభుత్వం ఎందుకు ప్రవేటు పాఠశాల యాజమాన్యాలకు చెల్లించాలి? ఈ రకమైన లోపాలతో ఈ చట్టం అమలులోకి వచ్చి ఏండ్లు గడుస్తున్న పాఠశాల విద్యాహక్కులో పొందుపరచిన వివిధ అంశాలు ఆచరణకు నోచుకోలేదు. మరోవైపు ప్రయివేటు రంగంలోని విద్యా సంస్థలు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను దోచుకొంటున్నాయి. ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పెద్ద మొత్తంలో ఫీజులతో పాటు, స్కూల్ వద్దే యూనిఫాంలను, పుస్తకాలు, డైరీ, బెల్ట్ కొనుగోలు చేయాలని ఒత్తిడి తీసుకు వచ్చి తల్లిదండ్రుల వద్ద నుండి పెద్దమొత్తంలో డబ్బులు గుంజుకొంటున్నాయి. ఇంత చెల్లించిన ప్రయివేటు పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు అర్హత ఉన్న ఉపాధ్యాయులు కాని, సరైన మౌలిక వసతులు కాని కల్పించటం లేదు. విద్యార్థులను ఉదయం నుంచి సాయంత్రం వరకు 10 గంటలకు పైగా తరగతి గదులలో బంధించి 'ఎద్దు మొద్దు' 'ఎద్దు మొద్దు' అనే బట్టీ పద్ధతులలో బలవంతంగా బోధించటం వల్ల పిల్లల సృజనాత్మక, జ్ఞానం, చైతన్యం, సమాజం పట్ల బాధ్యత పూర్తిగా లోపించి యాంత్రికంగా తయారవుతున్నారు. కొన్ని సంద ర్భాలలో పిల్లలను భౌతికంగా కొట్టటం, హింసించటం వంటి అమానవీయ పద్ధతులలో వారిని అవమానించటం జరుగుతుంది. క్రీడా మైదానాలు, విశాలమైన తరగతి గదులు లేవు. ఇరుకు భవనాలలో పాఠశాలలు నడుపుతున్నారు. శాస్త్రీయ విద్యావిధానం కాకుండా బట్టీవిధానాన్ని ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రోత్సహిస్తున్నాయి. ఈ అసంబద్ధ విధానాలు బాలల హక్కులను పూర్తిగా కాలరాస్తూ భావి భారత పౌరులను నిర్వీర్యం చేస్తున్నాయి. ఫలితంగా శారీరక వికాసం లేక చిన్న వయస్సులోనే అధిక బరువు, గుండె సంబంధిత వ్యాధులు, మధు మేహం, బి.పి. లాంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధలు పడుతూ తక్కువ వయస్సులోనే జీవితాన్ని చాలించే దశకు చేరుకుంటున్నారు. ఈ పరిణామాలన్ని బాలల హక్కుల ఉల్లంఘన కిందే పరిగణించాల్సి ఉంటుంది. ఈ ఒత్తిడి నుండి, ఈ బాలల హక్కుల ఉల్లంఘన నుండి బాలలను కాపాడే బాధ్యత మేధావి వర్గం, పౌర సమాజంపై ఉంది. మొత్తం విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయాలి. బాలల హక్కులు పరిరక్షిం చాలన్న వారు స్వయం సంపూర్ణంగా ఎదగాలన్న ప్రక్షాళన తప్పదు. సృజనాత్మకత, నైపుణ్యం, విజ్ఞానం, పరిజ్ఞానం, పరిశోధన ప్రజా అవసరాలకు అనుగుణంగా ఉండే విద్యా విధానం ఉండాలి. భారమైన విద్యా బోధన కాకుండా విద్యార్థి స్వేచ్ఛగా జ్ఞానం సముపార్జించుకొనే శాస్త్రీయ విద్యావిధానం ప్రవేశ పెట్టిలి. విద్యా వ్యవస్థ వారి వారి మాతృ భాషలలో జరగాలి. ఇందుకు మొత్తం సమస్త జ్ఞాన సంపదను దేశీయ, ప్రాంతీయ భాషలలో తర్జుమా కావాలి. ప్రభుత్వ, ప్రవేటు అనే రెండు రకాల విద్యా వ్యవస్థలు, మీడియంలు లేకుండా ప్రజలందరికి పేద, ధనిక, తేడాలు లేకుండా ఒకే రకమైన విద్యవ్యవస్థను సూచించిన డా॥డి.యస్. కొఠారి చెప్పిన (కొఠారి కమిషన్ 1964-66 సిఫార్సులు) కామన్ స్కూల్ విధానంను ప్రవేశపెట్టాలి. ఈ విధానంలోని పాఠశాలలో దేశ ప్రధాని మొదలు ముఖ్యమంత్రి, టీచర్లు, రిక్షాపుల్లర్ల వరకు తమ పిల్లలందరిని ఆవాస ప్రాంతంలోని పాఠశాలలో చదివించగలిగితే నెహ్రూజీ కలలు కన్న నిజమైన దేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మించబడుతుంది. పిల్లలు పుష్పాల్లా వికశించాలే గాని వారిని మొగ్గల్లోనే చిదిమేస్తే ఈ దేశ భవిస్యత్తు ఏమి కావాలి? ఇప్పటికే చాలా నష్టం జరిగింది, జరుగుతూ వుంది. స్వాతంత్ర్యం వచ్చాక పదేళ్ళలో సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని నిర్దేశించుకొన్నాం. ఏడు దశాబ్దాలు దాటినా లక్ష్య సాధనకు దూరంగా ఉన్నాం. ఇప్పటికీ సుమారు 8 కోట్ల మంది పిల్లలు బడికి దూరంగా ఉన్నారంటే మనం ఎక్కడ వున్నాం! దీని గురించి చర్చ జరగాలి. మేధావులు, పౌర సమాజం, ఉపాధ్యాయ వర్గం స్పందించాలి. లేకుంటే భారీ మూల్యం చెల్లించక తప్పదు. ■



> పాఠశాలలో దేశ ప్రధాని మొదలు ముఖ్యమంత్రి టీచర్లు, రిక్షాపుల్లర్ల వరకు తమ పిల్లలందరిని ఆవాస ప్రాంతంలోని పాఠశాలలో చదివించ గలిగితే నెహ్రూజీ కలలు కన్న నిజమైన దేశ భవిష్యత్తు తరగతి గదులలో నిర్మంచబ డుతుంది. పిల్లలు పుష్పాల్లా వికశించాలే గాని వారిని మొగ్గల్లోనే చిదిమేస్తే ఈ దేశ భవిస్యత్తు ఏమి కావాలి? ఇప్పటికీ చాలా నష్టం జరిగింది, జరుగుతూ వుంది. స్వాతంత్ర్యం వచ్చాక పదేళ్ళలో సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని నిర్దేశించుకొన్నాం. ఏడు దశాబ్దాలు దాటినా లక్ష్యసాధనకు దూరంగా ఉన్నాం. ఇప్పటికీ సుమారు 8 కోట్ల మంది పిల్లలు బడికి దూరంగా ఉన్నారంటే మనం ఎక్కడ వున్నాం!

బీఆర్ఎస్‌లో చేరిన వైఎస్ఆర్‌టీపీ నేతలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వైఎస్ఆర్‌టీపీ నేత గట్టు రాంచందర్‌రావు నాయకత్వంలో ఆ పార్టీ ముఖ్య నాయకులు, అన్ని జిల్లాల కో-ఆర్డినేటర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సోమవారం హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌టీపీని బీఆర్ఎస్‌లో విలీనం చేయడానికి వచ్చిన నాయకులను స్వాగతిస్తున్నామన్నారు. తండ్రి సమానులైన కేసీఆర్‌ని రాజకీయం కోసం నానా మాటలు తిట్టి ఈరోజు తన సొంత ఎజెండా కోసం పార్టీని గాలికి వదిలేసిన నాయకురాలు షర్మిళ అని విమర్శించారు. మన రాష్ట్ర పథకాలను దేశమే ఆదర్శంగా తీసుకునేలా చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కర్నాటకలో రైతులు రోడ్లమీదకొచ్చి ఆందోళన చేస్తున్నారనీ, కాంగ్రెస్ పార్టీ కేవలం మూడు గంటల కరెంటునే ఇచ్చి రైతుల ఉసురు పోసుకుంటున్నదని విమర్శించారు. రైతులకు రైతుబంధు దండగ అని కాంగ్రెస్ నాయకులు అంటున్నారనీ, తెలంగాణ ఉద్యమాన్ని కూడా వారు ఇలాగే అవహేళన చేశారని గుర్తుచేశారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదాన్ని కూడా అవహేళన చేసే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రానికి బియ్యం కావాలని తెలంగాణను అడుగుతున్నారంటే అక్కడ పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో 50కిపైగా స్థానాల్లో బలమైన అభ్యర్థులే లేని పరిస్థితి ఉందని విమర్శించారు. తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్‌నే అధికారంలోకి వస్తుందని నొక్కి చెప్పారు.

ప్రచారంలో పాల్గొనకుండా రేవంత్‌పై నిషేధం విధించండి...

- ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా ఆయనపై నిషేధం విధించాలని బీఆర్ఎస్... ఈసీకి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఎన్నికల సంఘం ప్రధానాధికారి వికాస్‌రాజ్‌ను ఆ పార్టీ ప్రతినిధులు సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. రేవంత్ తమ పార్టీ కార్యకర్తలను దుర్భాషలాడుతున్నారంటూ వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన దాడులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని కనీసం ఖండించకుండా కామెడీ చేస్తున్నారని వాపోయారు. అచ్చంపేటలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ దాడి చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పుడే ఇలాంటి ఘటనలు ఎందుకు జరుగుతున్నాయో అర్థం చేసుకోవాలంటూ బీఆర్ఎస్ లీగల్ సెల్ కన్వీనర్ సోమా భరత్ ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

స్వేచ్ఛ, సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- క్రైస్తవ సమావేశంలో రేవంత్ రెడ్డి
- మణిపూర్‌ను చూసి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వేచ్ఛ, సామాజిక న్యాయం, రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే దక్కుతాయని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్టియన్ డిక్లరేషన్ ఫర్ పొలిటికల్ పార్టీస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలు కేవలం రాష్ట్రంలో ప్రభుత్వ మార్పుకే పరిమితమైనవి కావనీ, కేంద్రంలో బీజేపీ మతోన్మాద ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు పునాది అని చెప్పారు. బీజేపీ పాలనలో మణిపూర్ దయనీయమైన పరిస్థితిని చూసి ఎన్నికల్లో ఒక నిర్ణయానికి రావాలని ఆయన సూచించారు. తెలంగాణలోనూ క్రైస్తవులకు మతస్వేచ్ఛను పూర్తిగా అనుభ వించలేని పరిస్థితులున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ చరిత్రను క్రీస్తు పూర్వం, క్రీస్తు శకంగా విభజించినట్టుగానే తెలంగాణ సమస్యలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడక మునుపు, ఏర్పడిన తర్వాత బేరీజు వేసుకోవాలని సూచించారు. మానవాళి కోసం క్రీస్తు త్యాగం చేసినట్టుగానే తెలంగాణ ప్రజల కష్టాలను తీర్చేందుకు సోనియాగాంధీ త్యాగం చేశారన్నారు. ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చూసి భయపడే పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయనీ, అలాంటి పరిస్థితుల నుంచి స్వేచ్ఛ కోసం కాంగ్రెస్ కు మద్ధతుగా నిలవాలని కోరారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీయే తిరిగి ప్రజలకు స్వేచ్ఛనిస్తూ, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తుందని తెలిపా రు. డిసెంబర్ మాసమంటే అద్భుతాల నెల అంటారనీ, 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన వచ్చిందనీ, 2023 డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. క్రైస్తవ నాయకులు ఇచ్చిన డిక్లరేషన్ ప్రజలకు ఉపయోగపడుతుందనీ, దాన్ని ఆమోదించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

బ్రిటన్ హోం మంత్రికి ఉద్వాసన

- విదేశాంగ శాఖ మంత్రిగా మాజీ ప్రధాని కెమరాన్
- సునాక్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

లండన్: అన్ని వైపుల నుంచి వస్తున్న ఒత్తిళ్లు పెరుగుతుండడంతో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ తన క్యాబినెటెట్ సహచరిణి, హోం మంత్రి సుయెల్లా బ్రేవర్‌మన్‌కు ఎట్టకేలకు ఉద్వాసన పలికారు. పాలస్తీనాకు సంఘీభావంగా లండన్‌లో నిర్వహించిన భారీ ర్యాలీని నిర్దాక్షిణ్యంగా అణచివేయకుండా పోలీసు అధికారులు పక్షపాతంతో వ్యవహరించారంటూ నోరుపారేసుకున్న ఆమెను మంత్రివర్గం నుంచి తొలగించాలని ప్రతిపక్ష పార్టీలతో సహా అన్ని వైపుల నుంచి ఒత్తిడి పెరిగింది. మొదట్లో ఆమెను వెనకేసుకొచ్చిన ప్రధాన మంత్రి చివరికి సొంత పార్టీ నుంచి కూడా విమర్శలు రావడంతో ఉద్వాసన పలకక తప్పలేదు.

'అవినీతి రాజధాని'గా మధ్యప్రదేశ్ : రాహుల్ గాంధీ

భోపాల్ : మధ్యప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ఆ రాష్ట్రాన్ని 'అవినీతి రాజధాని'గా మార్చివేసిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాష్ట్రంలోని నీముచ్ జిల్లాలోని జావద్‌లో సోమవారం జరిగిన ఎన్నికల బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. బడా పారిశ్రామిక వేత్తలతో కుమ్మక్కయి బీజేపీ ప్రభుత్వం మధ్యప్రదేశ్ ప్రజలను దోచుకుందని విమర్శించారు. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ కుమారుడి వీడియో గురించి కూడా రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఈ వీడియోలో తోమర్ కుమారుడు మీ డబ్బును దొంగిలిస్తున్నట్లు కనిపించిందని రాహుల్ తెలిపారు. 'మధ్యప్రదేశ్‌లోని బీజేపీ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా తక్కువ కాదు. రైతులు, కార్మికుల నుంచి డబ్బులు దోచుకోవడంలో తోమర్‌తో పోటీ పడుతున్నారు' అని రాహుల్ ఆరోపించారు. అదానీ వంటి పారిశ్రామిక వేత్తలకు ప్రయోజనం కలిగించేందుకే నోట్ల రద్దు జరిగిందని, నోట్ల రద్దు చిన్న దుకాణాల యజమానులు, సామాన్య ప్రజలు తీవ్రంగా దెబ్బతీసిందని రాహుల్ తెలిపారు. మధ్యప్రదేశ్‌లో 500 ఫ్యాక్టరీలను స్థాపించామని బీజేపీ ప్రభుత్వం 'బహిరంగంగా అబద్ధాలు' అడుతుందని, నీముచ్‌లో అలాంటి ఫ్యాక్టరీని ఒక్కటైనా చూశారా.. అని రాహుల్ ప్రజలను ప్రశ్నించారు. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కుల గణన నిర్వహిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. 230 మంది ఎమ్మెల్యేలు ఉన్న మధ్యప్రదేశ్‌లో ఈ నెల 17న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలకు ప్రివిలేజ్ నోటీసులు

- ఈనెల 28లోపు సమాధానం ఇవ్వాలని ఆదేశం

న్యూఢిల్లీ : బీఆర్ఎస్‌కు చెందిన రాజ్యసభ సభ్యులకు ప్రివిలేజ్ నోటీసులు జారీ అయ్యాయి. నోటీసులపై ఈనెల 28లోపు సమాధానం చెప్పాలని రాజ్యసభ చైర్మెన్ కార్యాలయం నోటీసుల్లో పేర్కొంది. బీఆర్ఎస్ ఎంపీలు కేశవరావు, సురేష్‌రెడ్డి, దామోదర్‌రావు, రవిచంద్ర, లింగయ్య యాదవ్‌లకు కోరింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో నిర్వహించిన పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో బీఆర్ఎస్ ఎంపీలు ప్లకార్డులు ప్రదర్శించడంపై బీజేపి ఎంపీ, ఉమెన్, చిల్డ్రన్, స్పోర్ట్స్ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ వివేక్ ఠాకూర్ రాజ్యసభ చైర్మెన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుంటూ... రాజ్యసభ డిప్యూటీ సెక్రటరీ అమిత్ కుమార్ ఎంపీలకు ప్రివిలేజ్ నోటీసులు ఇచ్చారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా సెప్టెంబర్ 18న రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు నిబంధనలకు విరుద్ధంగా సభలో ప్లకార్డులు ప్రదర్శించారని ఎంపీ నుంచి ఫిర్యాదు అందినట్టు అందులో పేర్కొన్నారు. కాగా మహిళలు, బీసీలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనీ, మహిళ, బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలని ఎంపీలు రాజ్యసభలో ప్లకార్డులు ప్రదర్శించారు.

హద్దు దాటారు

- దీపావళికి బాణాసంచా పేలుళ్లు
- ఢిల్లీలో పెరిగిన గాలి కాలుష్యం
- డబ్ల్యూహెచ్ఓ లిమిట్ దాటి 30 రెట్లు అధికం



న్యూఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీని గాలి కాలుష్య భూతం వదలటం లేదు. ప్రజలు కూడా తమ బాధ్యతను గుర్తెరగటం లేదు. దీపావళి పండుగ సందర్భంగా అన్ని రకాల బాణాసంచాను కాల్చటంపై నిషేధం ఉన్నా.. అవేమీ లెక్క చేయకుండా బ్యాన్‌ను ధిక్కరిస్తూ వాటిని కాల్చారు. ఇటు యంత్రాంగం కూడా కోర్టు ఆదేశాలను పటిష్టంగా అమలు చేయటంలో విఫలమైంది. ఫలితంగా ఆదివారం రాత్రి ఢిల్లీలో గాలి కాలుష్యం పడగ విప్పింది. ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ (డీపీసీసీ) ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నిర్దేశించిన పరిమితి కంటే 30 రెట్లు కాలుష్యం పెరిగింది. సోమవారం ఉదయం నాటికి ఇది మరీ దారుణంగా ఉన్నది. ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో డబ్ల్యూహెచ్ఓ లిమిట్‌కు 66 రెట్ల గాలి కాలుష్యం నమోదైంది. ఆ తర్వాత ఇది క్రమంగా దిగి వచ్చింది.

ఇక కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) ప్రకారం.. సోమవారం ఉదయం పది గంటల నాటికి ఢిల్లీలో మొత్తం గాలి నాణ్యత "చాలా పేలవం"గా ఉన్నది. దీపావళి తర్వాతే నగరం కాలుష్య పెరుగుదలను చూసింది. కేంద్ర ప్రభుత్వ గాలి నాణ్యత ముందస్తు హెచ్చరిక వ్యవస్థ సమాచారం ప్రకారం.. ఢిల్లీలో మంగళవారం(నేడు), బుధవారాల్లో గాలి నాణ్యత "తీవ్రం"గా ఉండే అవకాశం కనిపిస్తున్నది.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	60,490	▼	100
22 క్యారెట్లు	55,450	▼	90
కిలో వెండి	75,400	▼	600



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 99
రిటైల్ (లైవ్)	రూ. 121
స్కిన్‌తో	రూ. 175
స్కిన్‌లెస్	రూ. 200

ఐఐఎంలకు నియమాలు

రాష్ట్రపతికి గవర్నరు బోర్డును రద్దు చేసే అధికారం

- ఐఐఎం డైరెక్టర్ నియామకంలో విజిటర్ దే తుది నిర్ణయం
- కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ నోటిఫై

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో రాష్ట్రపతి ఇప్పుడు 'విజిటర్'గా ఉండాలనే కొత్త నిబంధనను కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. బోర్డ్ ఆఫ్ గవర్నర్ల ఛైర్మన్‌ను నియమించే అధికారాలు, డైరెక్టర్ల నియామకం, తొలగింపు, దాని విధులను నిర్వర్తించడంలో అసమర్థత కారణంగా బోర్డును రద్దు చేయడం, 'విజిటర్' ఇచ్చిన ఏదైనా నిర్దేశాన్ని పాటించడంలో ప్రజా ప్రయోజనాల కోసం నిరంతరం డిఫాల్ట్ చేయడం వంటి అధికారాన్ని కట్టబెట్టింది.

2018 ఐఐఎం నిబంధనలను మరింత సవరించడానికి తీసుకొచ్చిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (సవరణ) రూల్స్-2023 ఈ ఏడాది జులైలో పార్లమెంటులో ఆమోదించబడింది. నిబంధనలు, షరతులను పేర్కొంటూ నవంబరు 11న గెజిటెడ్ నోటిఫికేషన్‌లో కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కొత్త నిబంధనలను నోటిఫై చేసింది. ఇప్పుడు ప్రతి ఐఐఎం 'విజిటర్' అయిన రాష్ట్రపతికి, విధాన నిర్ణయాలు తీసుకోవడం, వార్షిక బడ్జెట్లను ఆమోదించడం, ఫీజులను నిర్ణయించడం వంటి నిర్ణయాలు తీసుకునే ప్రతి ఐఐఎం ప్రధాన కార్యనిర్వాహక సంస్థ అయిన బోర్డ్ ఆఫ్ గవర్నర్ల ఛైర్మన్‌ను నామినేట్ చేసే పూర్తి అధికారం ఉంటుంది. కొత్త డైరెక్టర్ల నియామకాల కోసం శోధన ప్యానెల్ (సెర్చ్ కమిటీ)లను నియమించే అధికారం ఉంటుంది.

అంతకముందు, నిర్వాహకులు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, నిర్వహణ నిపుణుల నుండి ఐదుగురు ప్రముఖులతో కూడిన సెర్చ్-కమ్-సెలక్షన్ కమిటీని బోర్డు ఏర్పాటు చేసేది. కొత్త నిబంధనల ప్రకారం, విజిటర్‌కు ఇప్పుడు బోర్డును ఏ సమయంలోనైనా రద్దు చేసే అధికారం ఉంటుంది. బోర్డు విధులను నిర్వర్తించడం సాధ్యం కాదని విజిటర్ భావిస్తే, రద్దు చేయవచ్చు.

'విజిటర్ ఉత్తర్వు ద్వారా బోర్డును రద్దు చేసి, ఒక వ్యక్తిని లేదా వ్యక్తులను తాత్కాలిక బోర్డుకు ఛైర్మన్‌గా, సభ్యులుగా నియమించవచ్చు. అటువంటి కాలానికి, ఆరు నెలలకు మించకుండా ఉండాలి' అని నోటిఫికేషన్ పేర్కొంది. ఇంతకముందు, బోర్డు రద్దుకు అటువంటి నిబంధన లేదు. కొత్త నిబంధనల ప్రకారం, ఏదైనా ఐఐఎం డైరెక్టరు నియామకంలో విజిటర్‌దే తుది నిర్ణయం. 'బోర్డు సిఫార్సు చేసిన పేర్లలో ఒకదానిని విజిటర్ నామినేట్ చేయాలి. వ్యక్తిని డైరెక్టరుగా నియమించడం కోసం బోర్డుకు పంపాలి. బోర్డు సిఫార్సు చేసిన పేర్లతో విజిటర్ సంతృప్తి చెందకపోతే, విజిటర్ అడిగితే, బోర్డు తాజా సిఫార్సులు చేస్తుంది' అని పేర్కొంది.

ఇంతకముందు డైరెక్టరు నియామకానికి పూర్తిగా బోర్డు బాధ్యత వహించేది. విజిటర్‌కు ఇప్పుడు డైరెక్టర్ సేవలను రద్దు చేసే అధికారం కూడా ఉంటుంది. 'ఈ విజిటర్ డైరెక్టర్ సేవలను రద్దు చేయవచ్చని లేదా డైరెక్టర్‌ను ఇన్‌స్టిట్యూట్ సేవల నుండి తప్పించవచ్చని నిర్ణయించుకుంటే, బోర్డు నిర్ణయాన్ని అనుసరించడానికి కట్టుబడి ఉంటుంది' అని నోటిఫికేషన్ పేర్కొంది. ఐఐఎం రూల్స్ 2018 ప్రకారం, బోర్డ్ ఆఫ్ గవర్నర్లకు మాత్రమే మూడింట రెండు వంతుల సభ్యులు హాజరై ఓటింగులో ఉండాలి. బోర్డులోని 50 శాతం కంటే ఎక్కువ మంది సభ్యులతో డైరెక్టరును తొలగించే అధికారం ఉంది. కొత్త నిబంధనలు ఐఐఎం డైరెక్టరుకు పిహెచ్‌డి, బ్యాచ్‌లర్, మాస్టర్స్ స్థాయిల్లో ఫస్ట్ క్లాస్ డిగ్రీలు విద్యార్హతలను' నోటిఫికేషన్‌లో పేర్కొంది.

శ్రామికవర్గ నేత బాసుదేవ ఆచార్య ఇకలేరు

(మొదటిపేజీ తరువాయి)

తపన్‌సేన్ తీవ్ర సంతాపాన్ని తెలిపారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీఐటియు అఖిల భారత నాయకులు ఎం సాయిబాబు, రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు, ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు, ఐద్వా హైదరాబాద్ కార్యదర్శి కె. నాగలక్ష్మి తదితరులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆచార్య భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు పశ్చిమ బెంగాల్‌కు తరలించారు.

బెంగాల్‌లోని బంకురా నియోజకవర్గం నుంచి తొమ్మిదిసార్లు (1980 నుంచి 2014 వరకూ) లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికైన ఆచార్య... శ్రామికులు, పేదల పక్షాన పార్లమెంటులో గళమెత్తటం ద్వారా ఎంపీగా చిరస్మరణీయమైన పాత్రను పోషించారు. రైల్వే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మెన్‌గా పని చేసిన ఆయన ఆ రంగంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నయా ఉదారవాద, ప్రయివేటు ఆధారిత చర్యలను వ్యతిరేకించటంలో కీలక పాత్రను పోషించారు. సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షుడిగా దశాబ్దాలపాటు సేవలందించిన ఆచార్య... ఆరేండ్ల నుంచి ఆ సంఘం జాతీయ సెక్రటేరియట్‌కు శాశ్వత ఆహ్వానితుడిగా వ్యవహరిస్తున్నారు.

శ్రామిక ప్రజలకు సంబంధించిన అన్ని సమస్యలపైనా ఆయన పోరాడారు. ఆయా సందర్భాల్లో పాలకులను పార్లమెంట్‌లో సూటిగా ప్రశ్నించేవారు. అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పటికీ వాటిని లెక్కచేయని ఆయన కార్మికవర్గ పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఒకట్రెండు సందర్భాల్లో తప్ప సీఐటీయూ సంస్థాగత సమావేశాలకు ఆయన క్రమం తప్పక హాజరయ్యేవారు. ఆలిండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా ఆచార్య దేశవ్యాప్తంగా వివిధ గనులను సందర్శించారు. నెల క్రితం కూడా లోకో రన్నింగ్ స్టాఫ్ ధర్నా, అద్రా, పురూలియా, పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ఎఫ్‌సీఐ గోడౌన్ కార్మికుల ప్రదర్శనలో సైతం పాల్గొన్నారు. ఈ రకంగా కార్మికవర్గ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తప్పించిన ఆచార్య... తన తుది శ్వాస వరకూ ఆయా పోరాటాల్లో పాల్గొన్నారు.

ముందు పీఠిన నిలబడ్డారు : డాక్టర్ హేమలత, తపన్‌సేన్

ఆచార్య మృతి పట్ల సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె. హేమలత, ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ తపన్‌సేన్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. 'కామ్రేడ్ బాసుదేవ ఆచార్యది చురుకైన రాజకీయ జీవితమే కాదు.. చురుకైన కార్మికోద్యమం కూడా. ఆయన సంఘటిత, అసంఘటిత రంగాలకు సంబంధించిన ట్రేడ్ యూనియన్ ఉద్యమాల్లో ముందు పీఠిన నిలబడ్డారు. మరణించే వరకూ ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్‌కు అధ్యక్షుడిగా ఉన్నారు. బొగ్గు కార్మికుల పోరాటాలకు నాయకత్వం వహించారు. లోకో రన్నింగ్‌తోపాటు రైల్వేలోని వివిధ విభాగాలకు చెందిన కాంట్రాక్టు కార్మికులను సమన్వయం చేయడంలో కూడా క్రియాశీలకంగా వ్యవహరించారు. తాత్కాలిక, సాధారణ, కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత కార్మికులుగా క్రమబద్ధీకరించడం లోనూ ఆయన కీలక పాత్ర పోషించారు. ఎఫ్‌సీఐ కార్మికుల ఉద్యమంతోపాటు అనేక ఇతర పోరాటాల్లోనూ పాల్గొన్నారు. ఆలిండియా యూనియన్ ఆఫ్ ఎల్‌ఐసీ ఏజెంట్ల సంఘానికి చివరి వరకూ ఆయన అధ్యక్షుడిగా వ్యవహరించారు...' అని హేమలత, తపన్‌సేన్ నివాళులర్పించారు.

నిబద్ధత గల నేత : సీఐటీయూ రాష్ట్ర కమిటీ

కార్మికవర్గ లక్ష్య సాధనకు తుది శ్వాస వరకూ నిబద్ధతతో పని చేసిన గొప్ప నేత ఆచార్య అని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సంతాపాన్ని ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతినబూనాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం, రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సంతాపం

ఆచార్య మరణం పట్ల సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం, రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు సంతాపం తెలిపారు. రైల్వే పార్లమెంటు స్టాండింగ్ కమిటీ చైర్మెన్‌గా, రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు కోసం, బొగ్గు బ్లాకుల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాడారని నివాళులర్పించారు.

తీరని లోటు : తమ్మినేని

బాసుదేవ ఆచార్య మృతి ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి, పార్టీకి తీరని లోటని పేర్కొంటూ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంతాపం ప్రకటించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కార్మికులు, ఉద్యోగుల సమస్యలు, హక్కులపై పార్లమెంట్‌లో తనదైనశైలిలో ఆయన గళం విప్పేవారని గుర్తు చేశారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల్లో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో క్రియాశీలక పోషించారని తెలిపారు. పార్లమెంట్ సభ్యుడిగా సుదీర్ఘకాలం పని చేసినా ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా నిరాడంబర జీవితం గడిపారని కొనియాడారు. ఆచార్య కుటుంబ సభ్యులకు తమ్మినేని ఈ సందర్భంగా తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సంతాపం

బాసుదేవ్ ఆచార్య మృతికి పార్టీ పొలిట్‌బ్యూరో తీవ్ర సంతాపం తెలియచేసింది. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపింది. విశిష్ట పార్లమెంటేరియన్‌గా ఆయన ఎల్లప్పుడూ ప్రజా సమస్యలనే ప్రస్తావించేవారని పేర్కొంది. 1980 నుండి 2009 వరకు లోక్‌సభకు 9సార్లు ఎన్నికయ్యారని తెలిపింది. కార్మికోద్యమంలో చురుకుగా పాల్గొన్న బాసుదేవ్ ఆచార్య ప్రధానంగా రైల్వే, బొగ్గు కార్మికుల నేతగా వున్నారు. కార్మిక వర్గ సిద్ధాంతాల పట్ల ధృఢమైన విశ్వాసాన్ని కలిగివుంటూ దోపిడీ వ్యవస్థ మార్పు కోసం జరిగే పోరాటంలో నిర్ణయాత్మక పాత్ర పోషించారని పేర్కొంది.

హమ్మయ్య.. కార్మికులు సేఫ్

- వారికి ఆహారం, నీరు అందజేత
- చిక్కుకున్నవారిని కాపాడటానికి మరో రెండు రోజులు పట్టొచ్చు
- ఉత్తరకాశీ టన్నెల్ కూలిన ఘటనపై అధికారుల వెల్లడి

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో సొరంగం కూలిన ఘటనలో కార్మికులు క్షేమంగానే ఉన్నారు. వారికి నీరు, ఆహారం అందజేస్తున్నట్టు అధికారులు తెలిపారు. అయితే, చిక్కుకున్న కార్మికులను రక్షించటం కోసం సహాయ చర్యలకు మరో రెండు రోజులు పట్టవచ్చని చెప్పారు. బ్రహ్మఖాల్-యమునోత్రిపై సిల్‌క్యారా, దండల్‌గావ్ మధ్య చార్‌దామ్ మార్గంలో నిర్మాణంలో ఉన్న సొరంగం ఆదివారం తెల్లవారుజామున కూలి 40 మంది కార్మికులు చిక్కుకున్న ఘటన తెలిసిందే. అయితే, చిక్కుకుపోయిన కార్మికులంతా క్షేమమేననీ, వారితో కమ్యూనికేషన్ జరుపుతున్నట్టు అధికారులు వివరించారని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. ఘటనా ప్రాంతాన్ని ఆయన సందర్శించారు.

ఆదివారం ఘటన జరిగిన అనంతరం సహాయక చర్యలను మొదలు పెట్టిన తక్షణమే చిక్కుకున్న కార్మికులకు ఆక్సిజన్‌ను అందించారు. అయితే, ఆదివారం అర్ధరాత్రి కార్మికులతో కమ్యూనికేషన్ ఏర్పడిన తర్వాత వారికి తాగటానికి నీరు, తేలికపాటి ఆహారాన్ని అందించినట్టు అధికారులు వివరించారు. మంగళవారం రాత్రికి లేదా బుధవారం నాటికి కార్మికులను బయటకు తీసే అవకాశం ఉన్నదని ఘటనా ప్రాంతాన్ని సందర్శించిన సెక్రెటరీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రంజిత్ కుమార్ సిన్హా వెల్లడించారు.

ఇద్దరు హైకోర్టు జడ్జీల బదిలీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ హైకోర్టుకు చెందిన ఇద్దరు న్యాయమూర్తుల బదిలీకి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్రవేశారు. తెలంగాణ, అలహాబాద్, కొల్‌కతా హైకోర్టులకు సంబంధించి ఐదుగురు న్యాయమూర్తుల బదిలీకి ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఈ సిఫారసులకు రాష్ట్రపతి సోమవారం ఆమోద ముద్ర వేసినట్టు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రాం మేఘ్వాల్ ట్విట్టర్ (ఎక్స్)లో వెల్లడించారు.

కాగా తెలంగాణ హైకోర్టుకు చెందిన జస్టిస్ ఎం సుధీర్ కుమార్‌ను మద్రాస్ హై కోర్టుకు, జస్టిస్ సి.సుమలతను కర్నాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. కల కత్తా హైకోర్టుకు చెందిన జస్టిస్ శేఖర్ బి. సరఫ్, జస్టిస్ బిబేక్ చౌదరి వరుసగా అలహాబాద్, పాట్నా హైకోర్టులకు బదిలీ అయ్యారు. అలహాబాద్ హైకోర్టు నుంచి జస్టిస్ వివేక్ కుమార్ సింగ్‌ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేశారు.

సీపీఎం కేంద్ర కార్యాలయాన్ని సందర్శించిన వియత్నాం బృందం

- కేరళతో వియత్నాం మరింత సహకారం కోరింది



న్యూఢిల్లీ : కేరళకు మరిన్ని రంగాల్లో సహకరించాలని వియత్నాం తన ఆకాంక్షను వ్యక్తం చేసింది. వియత్నాంలోని విన్‌లాంగ్ ప్రావిన్స్ ముఖ్యమంత్రి, వియత్నాం కమ్యూనిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు బుయ్ వాన్ ఘిమ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో జరిగిన సమావేశంలో తమ ఆసక్తిని వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల బృందానికి సోమవారం నాడిక్కడ సీపీఎం కేంద్ర కార్యాలయం (ఏకేజీ భవన్)లో స్వాగతం పలికింది. ద్వైపాక్షిక సంబంధాలకు అతీతంగా ప్రజలు, వియత్నాం పార్టీతో తనకు భావోద్వేగ బంధం ఉందని బుయ్ వాన్ ఘిమ్‌కు ఏచూరి తెలియజేశారు.తన తొలి భారత పర్యటనలో భాగంగా ఆయన సీపీఐ(ఎం) ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. విన్‌లాంగ్, దక్షిణ వియత్నాం ప్రావిన్స్, కేరళతో సహకారం గురించి కూడా చర్చించారు. ఏచూరితో పాటు, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఏ బేబీ, నీలోత్పల్ బసు, కేంద్ర కమిటీ సభ్యుడు మురళీధరన్‌తో పాటు భారతదేశంలోని వియత్నాం రాయబారి గుయెన్ థాన్ హై కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ పర్యటన 16 వరకు జరగనుంది. గత నెలలో వియత్నాం రాజధాని హెూ చి మిన్ సిటీకి కొచ్చి నుండి డైరెక్ట్ ఫ్లైట్ సర్వీస్ ప్రారంభించిన తర్వాత మరిన్ని రంగాలలో సహకారం కోసం వియత్నాం సంసిద్ధత వ్యక్తం చేసింది. ఇది పర్యాటక రంగానికి ఊతం ఇచ్చింది.

ఇండ్ల స్థలాలు, సాగు భూమి పంచిన చరిత్ర ఎర్రజెండాదే

నవతెలంగాణ-నల్లగొండ

పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు, సాగుభూమి పంచిన చరిత్ర ఎర్రజెండాదేనని నల్లగొండ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. తిప్పర్తి మండలంలోని పజ్జూరు, ఆర్లగడ్డగూడెం, వెంకటాద్రిపాలెం, సోమవారిగుడంలలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. డీ40 కాల్వ కోసం కృషి చేసిన వారిలో సీపీఐ(ఎం) ముఖ్యపాత్ర పోషించిందన్నారు. తాను జెడ్పీటీసీగా ఉన్నప్పుడు పజ్జూరు నుంచి ఎర్లగడ్డ గూడెం, వెంకటాద్రిపాలెం, సోమరిగుడం వెళ్ళే గ్రామాలకు రోడ్లు వేయించడంతోపాటు పాఠశాలలు, వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. తిప్పర్తి మండల కేంద్రంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ ఇప్పించినట్టు చెప్పారు. అలాంటి సీపీఐ(ఎం) పార్టీ తరపునుండి పోటీ చేసిన తనకు ప్రజా సేవ చేయడం కోసం అధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పాలేరులో ఎర్రజెండా ఎగరటం ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

వాయిద్యాలు, కోలాట నృత్యాలు, మంగళహారతులు, పూలమాలలతో తమ్మినేనికి జనం నీరాజనం పలికారు. ఆయా గ్రామాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత ఎన్నికల్లో బూర్జువా పార్టీలు భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించేలా, ప్రజాస్వామ్య విలువలను మంట కలిపేలా వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులు రాజకీయాల్లో చేరి కలుషితం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం అధికార దాహంతో పూటకో పార్టీ మారుతూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ వ్యక్తులు చట్టసభలకు వెళ్లడంతో పేదల సమస్యలను పట్టించుకోవడం లేదని, అసలు వాటిపై చర్చే ఉండటం లేదన్నారు. అసెంబ్లీలో ఏనాడు ప్రజా సమస్యలపై గళమెత్తని వారిని, అవకాశవాదం, డబ్బు మదం, అహంకారంతో రంగులు మార్చే రాజకీయాలను రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. అనంతరం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్ మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గం కార్పొరేట్లపరం కాకుండా రక్షించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు అమరవీరుల సాక్షిగా టీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించి జనం కోసం నికరంగా నిలిచే సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. తమ్మినేని ప్రతి ఓటరు మదిలో నిత్యం మెదిలే వ్యక్తి అన్నారు

బాధితులకు రూ.50 లక్షలు చెల్లించాలి

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నాంపల్లి బజార్‌ఘాట్ మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు చెల్లించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రమాద స్థలాన్ని సందర్శించిన అనంతర ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం రూ. 5 లక్షల పరిహారం ప్రకటించడాన్ని ఆయన తప్పు పట్టారు. బాధితులకు ఏమైనా భిక్ష వేస్తున్నారా? అంటూ ఆయన సర్కార్‌ను నిలదీసారు. బాధిత కుటుంబాలకు చెందిన వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. నివాస ప్రాంతంలో రసాయన డ్రమ్ములను ఉంచితే నిఘా వర్గాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. నాంపల్లి ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.

ప్రముఖ ఫార్మా కంపెనీపై ఐటీ దాడులు

- కంపెనీ చైర్మెన్ ఇంటితో పాటు 15 ప్రాంతాల్లో కొనసాగుతున్న సోదాలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో ఐటీ దాడుల పరంపర కొనసాగుతున్నది. తాజాగా ప్రముఖ ఫార్మా కంపెనీ చైర్మెన్‌తో పాటు అతనికి చెందిన 15 ప్రాంతాల్లో ఆదాయపు పన్ను శాఖాధికారులు సోమవారం మెరుపుదాడులు నిర్వహించారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న ఫార్మా కంపెనీ చైర్మెన్ నరేందర్‌రెడ్డి నివాసంతో పాటు హైదరాబాద్‌లోని ఆయనకు చెందిన 15 ఫార్మాస్యూటికల్ కంపెనీ కార్యాలయాలపై ఐటీ అధికారులు దాడులు నిర్వహించారు. తెల్లవారుజామున 5.30 గంటలకు ప్రారంభమైన ఈ దాడులు రాత్రి పొద్దుపోయేంత వరకు సాగాయి.

చైర్మెన్ నివాసంలో ఐటీ చెల్లింపులకు సంబంధించి పలు విలువైన డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారని తెలిసింది. ముఖ్యంగా, ఈ కంపెనీలకు చెందిన అకౌంట్స్ అధికారులను కూడా ప్రశ్నించారని సమాచారం. మొత్తమ్మీద, భారీ మొత్తంలోనే ఐటీ ఎగవేతలకు సదరు ఫార్మా కంపెనీ యాజమాన్యం పాల్పడినట్టుగా అధికారులు గుర్తించినట్టు తెలుస్తున్నది. కాగా, ఈ దాడుల్లో తాము ఏమేమి స్వాధీనం చేసుకున్నది సోదాలు పూర్తయ్యాక ఐటీ అధికారులు ప్రకటించే అవకాశం ఉన్నదని తెలిసింది.

ఐదేండ్ల పాటు మైతీ తీవ్రవాద సంస్థల నిషేధం

- కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఉత్తర్వు

న్యూఢిల్లీ : చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) కింద అనేక 'మైతీ' తీవ్రవాద సంస్థలను 'చట్టవిరుద్ధమైన సంఘాలు' గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. సోమవారం నుంచి ఐదేండ్లపాటు నిషేధం విధిస్తూ ఈ మేరకు కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సంస్థలు మణిపూర్ లో భద్రతా బలగాలు, పోలీసులు, పౌరులపై దాడులు, హత్యలు, అలాగే దేశ సార్వభౌమాధికారం, సమగ్రతకు విఘాతం కలిగించే కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ప్రభుత్వం భావిస్తున్నందున ఈ చర్య తీసుకోబడిందని నోటిఫికేషన్ లో పేర్కొంది. చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం, 1967లోని సెక్షన్ 3లోని సబ్-సెక్షన్ (1) ద్వారా అందించబడిన అధికారాలను ఉపయోగించి, కేంద్ర ప్రభుత్వం మైతీ తీవ్రవాద సంస్థలను ప్రకటించింది. అవి పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్‌ఏ), దాని రాజ కీయ విభాగం, రివల్యూషనరీ పీపుల్స్ ఫ్రంట్ (ఆర్పీ ఎఫ్), యునైటెడ్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ (యూ ఎన్‌ఎల్‌ఎఫ్), దాని సాయుధ విభాగం, మణిపూర్ పీపుల్స్ ఆర్మీ (ఎంపీఏ), పీపుల్స్ రివల్యూషనరీ పార్టీ ఆఫ్ కాంగ్లీపాక్, దాని సాయుధ విభాగం 'రెడ్ ఆర్మీ', కంగ్లీపాక్ కమ్యూనిస్ట్ పార్టీ (కేసీపీ), దాని సాయుధ విభాగం 'రెడ్ ఆర్మీ', కంగ్లీ యావోల్ కాన్న లుప్ (కైకెఎల్), కోఆర్డినేషన్ కమిటీ, సోషలిస్ట్ కోసం అలయన్స్ యూనిటీ కంగ్లీపాక్ తో పాటు వారి అన్ని వింగ్‌లు, ఫ్రంట్ ఆర్గనైజేషన్‌లు" చట్టవిరుద్ధమైన సంఘాలుగా ఉన్నాయని నోటిఫికేషన్‌లో పేర్కొంది. మణిపూర్‌లో మే 3 నుండి ఈశాన్య రాష్ట్రంలో ఆధిపత్య మైయితీ, గిరిజన కుకీ వర్గాల మధ్య జాతి హింస చెలరేగడంతో కనీసం 178 మంది మరణించారు. 50,000 మంది నిరాశ్రయులయ్యారు.

అపార్టుమెంట్‌లో అగ్నిప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

ఎటు వెళ్లాలో అర్థంకాక అయోమయానికి గురయ్యారు. రక్షించాలంటూ ఆహాకారాలు చేస్తూ అటూ ఇటూ పరుగులు తీశారు. విషయం తెలిసిన వెంటనే పోలీసు, అగ్నిమాపక సిబ్బంది, జీహెచ్ఎంసీకి చెందిన డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. అతికష్టంమీద భవనం లోపలికి వెళ్లిన రెస్క్యూ టీం మొదటి, రెండు అంతస్తుల్లో ఆపస్మారక స్థితిలో ఉన్న తొమ్మిది మందిని కిందకి దించి ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే వారు మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మంటల్లో చిక్కుకుని బయట పడిన 21 మందిలో ముగ్గురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు తెలిసింది. ఈ ప్రమాదంలో కార్లు, పలు ద్వి చక్ర వాహనాలు దగ్ధమయ్యాయి. కాగా, బజార్‌ఘాట్‌కు చెందిన వ్యాపారవేత్త రమేష్ జైస్వాల్‌కు ప్లాస్టిక్ వస్తువులు తయారు చేసే కర్మాగారం ఉంది. బాలానగర్‌లో కర్మాగారం ఉండగా తమిళనాడుకు చెందిన 'డాన్ కంపెనీ' పేరుతో ఉన్న కెమికల్స్‌ను తీసుకొచ్చిన రమేష్ బజార్‌ఘాట్‌లోని తన 'బాలాజీ రెసిడెన్సీ'లోని సెల్లార్‌లో 150 డ్రమ్ముల్లో నిల్వచేశాడు. ప్రస్తుతం రమేష్ జైస్వాల్ పరారీలో ఉన్నారు.

కెమికల్ డబ్బాల వల్లనే ఇంత తీవ్రత : అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖ

ఈ ఘటనలో సెల్లార్‌లో కెమికల్ డబ్బాలు ఉంచడం వల్లనే ప్రమాద తీవ్రత పెరిగిందని తెలంగాణ అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఉదయం 9.34 గంటలకు ఫైర్ కాల్ వచ్చిందని, వెంటనే జూబ్లీహిల్స్, గౌలిగూడ, సాలార్‌జంగ్ మ్యూజియం, యాకత్‌పుర సహా మొత్తం 7 అగ్నిమాపక యంత్రాలు ఘటనాస్థలికి చేరుకున్నాయని పేర్కొన్నారు. అక్కడికి వచ్చేసరికే భవనం మొత్తం మంటలు వ్యాపించాయని, వెంటనే సహాయక చర్యలు చేపట్టి మంటలార్పుతూ భవనంలో చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చామని వెల్లడించింది. భవనంలో మొత్తం 16ఫ్లాట్లు ఉన్నాయని, భవనానికి ఎలాంటి ఫైర్ సేఫ్టీ, ఫైర్ సెట్‌బ్యాక్ లేదని తెలిపారు. సెల్లార్‌లో కెమికల్ డబ్బాలు స్టోర్ చేసిన విషయంపై గతంలో ఎలాంటి ఫిర్యాదులు రాలేదని, అగ్నిప్రమాదానికి గల కారణాలపై విచారణ చేస్తున్నామని తెలిపింది.

మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు

ఈ ప్రమాదంలో మృతిచెందిన వారిని ఎండీ జకీర్ హుస్సేన్ (66), ఎండీ అజాం (57), రెహ్మాన్ సుల్తానా (50), నికత్ సుల్తానా (50), తహూరా ఫర్హీమ్ (35), హజేబుర్ రెహ్మాన్ (32), ఫైజా సమీనా (26), తరోబా (13), మన్న (6)గా పోలీసులు గుర్తించారు. మృతుల్లో ఆరుగురు ఒకే కుటుంబానికి చెందినవారు. ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి కేసీఆర్, గవర్నర్ తమిళిసై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సహాయం అందించడానికి తగు చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రమాద ఘటనపై పూర్తి వివరాలతో నివేదిక అందజేయాల్సిందిగా పోలీసులను గవర్నర్ ఆదేశించారు.

సంఘటనా స్థలాన్ని సందర్శించిన మంత్రులు

అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు కేటీఆర్, తలసాని, మేయర్ విజయలక్ష్మి స్థానిక నాయకులు ఫిరోజ్ ఖాన్, నందకిషోర్ వ్యాస్, కుమార్ గౌడ్, విహెచ్, తదితరులు సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును పోలీసులను అడిగి తెలుసుకున్నారు. బాధితులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. దీపావళి సందర్భంగా కాల్చిన పటాసుల నిప్పురవ్వలు సెల్లార్‌లో పడి రసాయనాలకు అంటుకుని మంటలు వ్యాపించి ఉంటాయని క్లూస్ టీం ప్రాథమికంగా నిర్ధారించినట్టు పోలీసులు తెలిపారు. ప్రమాద ఘటనపై కేసు నమోదుచేసిన నాంపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ వర్సెస్ ఎంఐఎం

విషయం తెలుసుకున్న కాంగ్రెస్ అభ్యర్థి ఫెరోజ్ ఖాన్ తన కార్యకర్తలతో కలిసి సంఘటనా స్థలానికి వచ్చారు. పాతబస్తీలో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపించారు. అప్పటికే అక్కడ ఉన్న ఎంఐఎం కార్యకర్తలు ఫెరోజ్ ఖాన్‌ను అడ్డుకోవడంతో ఇరుగ్రూపుల మధ్య తోపులాట జరిగింది. ఎంఐఎం పార్టీ అంటేనే అవినీతి అని, తనను అడ్డుకోవడం ద్వారా ఆ పార్టీ గుండాగిరి చేస్తుందని ఫెరోజ్‌ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అప్రమత్తమైన పోలీసులు ఇరువురిపై లాఠీఛార్జ్ చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు.

అధికారుల నిర్లక్ష్యం.. భారీ మూల్యం

నగరంలో వరస అగ్నిప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నగరంలో ఏదైనా సంఘటన జరిగిన సమయంలోనే రాజకీయ నాయకులు, అధికారులు హడావుడి చేస్తున్నారు. ఆ తర్వాత నిమ్మకుంటున్నారు. జీహెచ్ఎంసీ, అగ్నిమాపకశాఖ, పోలీసులు, పొల్యూషన్ బోర్డుతో పాటు సంబంధిత అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తుండడంతో నగరంలో అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నివాస ప్రాంతాల్లో స్క్రాప్, కెమికల్ గోదాములు ఏర్పాటు చేయడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. గతేడాది బోయిగూడ నివాసప్రాంతాల్లోని తుక్కుగోదాంలో తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో 11మంది బీహారీ కూలీలు సజీవ దహనమయ్యారు.

ఈ. సంఘటన మర్చిపోకముందే సికింద్రాబాద్‌లోని రూబీ ఎలక్ట్రిక్ బైక్ షో రూమ్‌లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 8 మంది సజీవదహనంకాగా, 11మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనపై కేంద్రం ఉన్నతస్థాయి విచారణకు సైతం ఆదేశించింది. నగరంలో నివాస ప్రాంతాల్లోని గోదాంలు, కర్మాగారాలు, ప్రమాదాలకు ఆస్కారంగా ఉన్న ఫ్యాక్టరీలను శివారు ప్రాంతాలకు తరలిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అక్రమంగా నిర్మించిన సెల్లార్లను కూల్చేస్తామని, సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు పెడతామని అధికారులు హెచ్చరించారు. కానీ ఆ మేరకు చర్యలు తీసుకోకపోవడంతో అక్రమార్కులు ఎలాంటి అనుమతులు లేకుండా జనావాసాల మధ్య గోడౌన్లు నిర్వహిస్తున్నారు. సెల్లార్‌లో ప్రమాదకరమైన రసాయనాలు నిల్వచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

గవర్నర్, సీఎం దిగ్భ్రాంతి

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. మతుల కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఘటనపై విచారణ జరిపి వెంటనే నివేదిక అందించాలని సీఎస్ శాంతి కుమారిని గవర్నర్ ఆదేశించారు. కాగా సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ మతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ప్రకటించారు. అస్వస్థతకు గురైన వారికి ఉస్మానియాలో మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు వెల్లడించారు. పరిస్థితి తీవ్రతను బట్టి అవసరం అయితే ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించనున్నట్టు తెలిపారు. భవనం సెల్లార్‌లో రసాయనాలు నిల్వ ఉంచడం వల్లే ప్రమాదం జరిగినట్టు ప్రాథమికంగా తెలిసినట్టు పేర్కొన్నారు.

విచారణ జరిపించాలి

(మొదటిపేజీ తరువాయి)

మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవడంతో పాటు గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లాంటి నగరంలో తరుచూ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు తగిన చర్యలు తీసుకోక పోవడాన్ని ఆయన తప్పు పట్టారు. ప్రజలు నివసించే ప్రాంతాల్లో రసాయన పదార్థాలు నిలువ చేసే గోదాములను ఉంచకుండా శివారు ప్రాంతాలకు తరలించాలని సూచించారు. పై ఘటనపై విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి విచారం

(మొదటిపేజీ తరువాయి)

నిలయంగా మారిపోయిందని తెలిపారు. వరస అగ్ని ప్రమాదలు జరుగుతున్నా ప్రభుత్వం నివారణా చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సోమవారం ఒక బహుళ అంతస్థుల భవనంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 9 మంది మరణించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఆ అపార్ట్ మెంట్ సెల్లార్ లో కారు మరమ్మతులు .. రెసిడెన్షియల్ ఏరియాలో కెమికల్ డ్రమ్ములు ఎలా నిలువ చేశారు..? అని ప్రశ్నించారు. ఈ ఘటన విషయంలో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మరణించిన వారికి ప్రగాఢ సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



ఆరు గ్యారెంటీలు కాదు..

6 నెలలకో సీఎం

- కరెంట్ కావాలా.. కాంగ్రెస్ కావాలా..?
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలతో కుల్కచర్లకే మొదటగా సాగునీరు
- మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ-కుల్కచర్ల

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వారు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు ఏమో కానీ ఆరు నెలలకు ఓ సీఎం మాత్రం తప్పకుండా మారతారని మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. 'కరెంట్ కావాలో.. కాంగ్రెస్ కావాలో..' ప్రజలు తేల్చుకోవాలన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మహేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కుల్కచర్ల మండలకేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. 'నేను మిమ్మల్ని ఒకటే కోరుతున్నా.. ఎన్నికలు వచ్చాయంటే ఆగం కావొద్దు.. నిదానంగా మంచి చెడు ఆలోచించాలి' అని ప్రజలను కోరారు. కేసీఆర్ ఒక్కడిని ఎదుర్కోవటానికి ఢిల్లీ నుంచి గెస్టులు దిగుతున్నారని, వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. హనుమంతుని గుడి లేని ఊరూ లేదు.. కేసీఆర్ ప్రభుత్వ పథకాలు అందని ఇల్లు లేదని తెలిపారు. గిరిజనుల రిజర్వేషన్లు 10 శాతానికి పెంచామని, తండాలను పంచాయతీలు చేశామని, పోడు భూములకు పట్టాలు ఇచ్చామని చెప్పారు. ప్రతి తండాలో సేవాలాల్ భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ముందుగా కుల్కచర్ల మండలానికే సాగునీరు వస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే మరో 4 కొత్త పథకాలు తీసుకువస్తామన్నారు. రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ బీమా పథకం అమలు చేస్తామని, గ్రామాల్లో మహిళల సౌకర్యం కోసం మహిళా భవనాలను నిర్మిస్తామని తెలిపారు. గండీడ్, మహమ్మదాబాద్ మండలాలను తిరిగి వికారాబాద్ జిల్లాలో కలుపుతామన్నారు. ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని మరో మారు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలను అభివృద్ధి చేశామని, మరోసారి ఆశీర్వదించండి, మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో మంత్రి మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

కరెంటోళ్ల సమస్యలు మ్యానిఫెస్టోలో చేర్చండి

- కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీకి టీఎస్‌యూఈఈయూ వినతి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కాంగ్రెస్‌పార్టీ మ్యానిఫెస్టోలో కరెంటోళ్ల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌యూఈఈయూ) కోరింది. ఈ మేరకు సోమవారం యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే ఈశ్వరరావు, వీ గోవర్థన్, కంపెనీ కార్యదర్శి కే సత్యం, ప్రసాద్‌రాజు తదితరులు గాంధీభవన్‌లో కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ సభ్యులు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు టీ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో దాదాపు 23వేల మంది ఆర్టిజన్లు పనిచేస్తున్నారనీ, వారందరినీ పర్మినెంట్ చేసినట్టు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించి, మోసం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఆర్టిజన్లను రెగ్యులరైజ్ చేస్తామనే హామీని ఇవ్వాలని యూనియన్ ప్రతినిధులు కోరారు. అలాగే విద్యుత్ పంపిణీ సంస్థల్లో (డిస్కంలు) దాదాపు 1,600 మంది అన్‌మేన్డ్ కార్మికులు పనిచేస్తున్నారనీ, వారిని ఆర్టిజన్లుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ప్రయివేటు బిల్‌కలెక్టర్లు, మీటర్ రీడర్లుగా దాదాపు 3,500 మంది పనిచేస్తున్నారనీ, వీరికి కనీస వేతనాలు ఇప్పించాలని కోరారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలనీ, అర్హులైన వారందరికీ పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న సర్వీసులకు అనుగుణంగా రిక్రూట్‌మెంట్లు చేస్తామనే హామీని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చేర్చాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మురళి, సురేష్, మల్లేష్, మోహన్, వెంకటేశ్వర్లు, మున్నాలాల్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం

మల్లారెడ్డి ఓటమి భయంతోనే జేఏసీ ప్రతినిధులతో మంత్రి కేటీఆర్ సమావేశం



- ఆరు గ్యారెంటీలు పక్కా అమలు చేస్తాం
- బీఆర్ఎస్ ఏ ఒక్క హామీ అమలు చేయలేదు
- మన భవిష్యత్ ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్/కొడంగల్

నాలుగేండ్ల నుంచి బోడుప్పల్ కార్పోరేషన్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వక్ఫ్ సమస్యకు పరిష్కారం చూపడంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మల్లారెడ్డి విఫలమయ్యారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే శాశ్వత పరిష్కారం చూపుతామని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను పక్కా అమలు చేస్తామని, టీఆర్ఎస్‌ల మడతతిప్పబోమని స్పష్టంచేశారు. బోడుప్పల్ కార్పోరేషన్‌లో వక్ఫ్ సమస్యపై జేఏసీ ప్రతినిధులు.. కాంగ్రెస్ మేడ్చల్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌తో కలిసి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం కలిశారు.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నాలుగేండ్ల నుంచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఏనాడూ సమస్యపై స్పందించని మంత్రులు కేటీఆర్, మల్లారెడ్డి.. ఎన్నికలున్నాయి కాబట్టే హడావుడిగా జేఏసీ ప్రతినిధులను పిలిపించుకొని సమావేశం ఏర్పాటు చేసి, వక్ఫ్ సమస్యపై మభ్యపెట్టే పనికి సిద్ధమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు భూ సమస్యకు పరిష్కారం చూపాలంటూ గతంలో ఆమరణ దీక్షకు దిగితే స్పందించని మల్లారెడ్డి నేడు ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఈ చర్చలు జరిపారన్నారు. బీఆర్ఎస్ బూటకపు మాటలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వక్ఫ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో కాంగ్రెస్ బోడుప్పల్ అధ్యక్షులు, కార్పోరేటర్ పోగుల నరసింహా రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, వక్ఫ్ బోర్డు భూముల బాధితుల జేఏసీ చైర్మెన్ శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారెంటీలు పక్కా అమలు చేస్తాం

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని చెప్పారు. సోమవారం వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికొక ఉద్యోగం ఇస్తానని మోసం చేసిందన్నారు. ఈ ప్రాంతానికి కృష్ణా జలాలతోపాటు కొడంగల్ మండలంలో సిమెంట్ ఫ్యాక్టరీ, రైల్వే లైన్ తీసుకువస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని తెలిపారు. నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు తీసుకువస్తే కేసీఆర్ దాన్ని మట్టిలో కలిపారన్నారు. పదేండ్లుగా సీఎం కేసీఆర్ ఈ ప్రాంతాన్ని వెనుకబాటుకు గురిచేశారన్నారు. సీఎం కేసీఆర్ రైతుబంధు ద్వారా రైతులకు పదివేల రూపాయలు ఇచ్చినా ఎరువుల ధరలు, విత్తన ధరలు పెరిగాయని, తాము అధికారంలోకి రాగానే రైతులకు రూ.15వేలు ఇస్తామన్నారు. కౌలు రైతులకు కూడా అమలుచేస్తామని చెప్పారు. గతంలో దౌల్తాబాద్ చెరువు కట్ట అలుగు పారితే ఆస్పత్రికి పోవాలన్న ఇబ్బందిగా ఉండేదని, బ్రిడ్జి నిర్మాణం చేసింది తనేనని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వచ్చిన తర్వాత కొడంగల్‌లో ఇసుక దందాలు పెరిగాయని ఆరోపించారు. కాంట్రాక్టర్లతో కమీషన్ తీసుకుంటున్నాడని, అమాయకులను పోలీస్‌స్టేషన్‌లో ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు మేలు జరగాలంటే చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరన్న, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్, వెంకట్ రాములు, సత్యపాల్, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ, బీఆర్ఎస్ మధ్య ఘర్షణ

పోలీసు స్టేషన్ ఎదుట ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బైటాయింపు

- రెండు పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు పలువురిపై కేసులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూరు (టి) నియోజకవర్గంలో ఆదివారం రాత్రి బహుజన సమాజ్ పార్టీ, భారత రాష్ట్ర సమితి నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ఈ రెండు పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. నియోజకవర్గంలోని కాగజ్‌నగర్ పట్టణంలో ఆదివారం రాత్రి ఏడు గంటల సమయంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతుండగా, బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రచార వాహనం సమీపంలోనే నిలిపి పెద్ద శబ్దంతో ప్రచారం చేపడుతుండటంతో ప్రవీణ్‌కుమార్ ఆ వాహనాన్ని అక్కడి నుంచి వెళ్లిపోవాలని, లేదా శబ్దం తక్కువ చేయాలని విజ్ఞప్తి చేశారు. అయినా వాహనం తీయకపోవడం, శబ్దం తక్కువ చేయకపోవడంతో అక్కడే ఉన్న బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు వాహనం వద్దకు వెళ్లగా వాహనం వద్ద ఉన్న బీఆర్ఎస్ నాయకులకు, వీరికి మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. దాంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. తమ ప్రచారాన్ని బీఆర్ఎస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేసినా పోలీసులు చోద్యం చూస్తుండడాన్ని నిరసిస్తూ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మధ్యలోనే సమావేశం ఆపి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి బైటాయించారు. తక్షణమే వారిపై చర్య తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు. దాంతో పోలీసులు బీఎస్పీ నాయకులు సయ్యద్ ఫయీమ్ ఇచ్చిన ఫిర్యాదు



మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పతో పాటు ఆ పార్టీ నాయకులు కోనేరు ఫణి, కోనేరు వాసు, లలిత్, అన్షుమన్, అలీంలపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా బీఎస్పీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు పలువురు తనను చంపుతానని బెదిరింపులకు పాల్పడుతూ తన వద్ద ఉన్న రూ. 25 వేలను లాక్కున్నారని బీఆర్ఎస్ ప్రచార వాహనం డ్రైవర్ అలీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు ఆయన కుమారుడు ఆర్ఎస్ పునీత్, నాయకులు ఎండీ షబ్బీర్, షేక్‌చాంద్, పి తిరుపతి, ముతాఫిజ్, అర్షద్‌హుస్సేన్, యూస్మాన్, తస్నీరు పోచం, దుర్గం ప్రవీణ్, ఓమాన్, సల్మాన్, మజీద్, నజీద్‌లపై కేసు నమోదు చేసినట్టు టౌన్ సీఐ బి స్వామి తెలిపారు.

ఓవైసీ శర్వాణి కింద కాకీ నిక్కర్ : రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసదుద్దీన్ ఓవైసీ శర్వాణి కింద పైజామా లేదనీ, కాకీ నిక్కర్ ఉందనీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విమర్శించారు. ముస్లీంల హక్కుల కోసం పోరాడాలని అసద్ తండ్రి అతన్ని బారిష్టర్ చదివిస్తే, అతను మాత్రం ముస్లీంలను ఇబ్బందిపెట్టే బీజేపీకి మద్దతుగా నిలిచారని తెలిపారు. సీఎం కేసీఆర్, పీఎం మోడీ లాంటి దొంగలను కాపాడేందు కు అబద్ధాలాడుతున్న ఓవైసీ, రాజాసింగ్‌పై ఎందుకు పోటీ చేయడం లేదు..? అని ప్రశ్నించారు. కర్నాటక ఎన్నికల సమయంలో మోడీ, అమిత్ షాల సన్నిహిం తునికి ఓవైసీ తన ఇంట్లో పార్టీ ఇచ్చారని ఆరోపిం చారు. దీనిపై భాగ్యలక్ష్మి దేవాలయమైనా? మక్కా మసీదులోనైనా సరే తాను ప్రమాణం చేసేందుకు సిద్ధమనీ, ఓవైసీ సవాల్‌కు సిద్ధమా? అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ ప్రచారాన్ని అడ్డగించిన గ్రామస్తులు

- పథకాలపై నిలదీత



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి ప్రచారం నిమిత్తం వచ్చిన బీఆర్ఎస్ నాయకులను సోమవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రచార రథం గ్రామానికి చేరగానే మాజీ సర్పంచ్ ఎల్లంకి గీత భర్త వెంకట్‌రెడ్డి, కొందరు కలిసి రైతుల రుణమాఫీ కాలేదని నాయకులను నిలదీశారు. బీసీబంధుకు ఇష్టానుసారంగా ఎంపిక చేశారని ఆరోపించారు. కొందరికి మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రశ్నించారు. వారిని మాజీ ఎంపీటీసీ మంజుల భర్త రేకులపల్లి సంతోష్‌రెడ్డి నెట్టేయడంతో గొడవ ప్రారంభమైంది. సమాచారం అందుకున్న రాజగోపాల్‌పేట ఎస్ఐ మోహన్ రెడ్డి పోలీసులతో గ్రామానికి చేరుకున్నారు. ఎవరైనా ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నాకే సీటివ్వలేదు.. బీసీని సీఎం ఏడ చేస్తరు?

- కార్యకర్తలను వాడుకునే అగ్రవర్ణాల పార్టీ బీజేపీ : తుల ఉమ
- కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'బీసీ బిడ్డను, మహిళా నేతనైన నాకే సీటివ్వలేదు. టికెట్ ఇచ్చినట్టు ఇచ్చి దొంగదారిన బీ-ఫాం వేరేవారికి ఇచ్చారు. మహిళల విషయంలోనే కాకుండా బీసీపట్ల బీజేపీ వైఖరికి ఇది నిదర్శనం. అలాంటి పార్టీలో బీసీని సీఎం ఏడ చేస్తారు? అది కల మాత్రమే' అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ సమక్షంలో తన అనుచరులతో కలిసి ఆమె బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉమ మాట్లాడుతూ..బీజేపీ నేతలు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండరని విమర్శించారు. బీజేపీ అగ్రవర్ణాల పార్టీ అనీ, కింది తరగతుల నాయకులను, కార్యకర్తలను వాడుకుని వదులేస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్‌లో మొదటి నుంచీ అనేక హోదాల్లో పనిచేశాననీ, అక్కడ ఇచ్చిన గౌరవం బీజేపీలో ఇవ్వలేదని చెప్పారు. రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకోవాలని చూస్తే బీజేపీ నేతల మాటల్ని విని కార్యకర్తలు ఆగంకావొద్దని చేతులెత్తి వేడుకున్నారు. బీఆర్ఎస్‌లో చేరడం సొంతింటికి వచ్చినట్టు ఉందని చెప్పారు. ఇదే ఉత్సాహంతో బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేస్తానని హామీనిచ్చారు. మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ సూచనతోనే ఉమక్కకు ఫోన్‌చేసి పార్టీలోకి ఆహ్వానించానన్నారు. తమ ఆడబిడ్డ తిరిగి గులాబీ గూటికి చేరడం సంతోషకరమన్నారు. ఉమక్కకు గతంలో కంటే సమున్నతమైన హోదా, బాధ్యతలను అప్పగించి గౌరవిస్తామనీ, ఆ బాధ్యతను తానే తీసుకుంటానని భరోసానిచ్చారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధితో పాటు రాష్ట్రంలోని మహిళా అభ్యున్నతికోసం ఉమక్క సేవలు అవసరమన్నారు. ఆమె రాకను స్వాగతిస్తున్నామని చెప్పారు.

ఎస్సీ వర్గీకరణపై కమిటీలెన్ని వేసినా పరిష్కారం కాలేదు

- బీఆర్ఎస్ పాలనలో బీసీలకు న్యాయం జరుగదు
- కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్వాతంత్ర్యం వచ్చాక ఎస్సీ వర్గీకరణపై ఎన్నో కమిటీలు వేసినా, చర్చలు జరిగినా సమస్య పరిష్కారం కాలేదని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలకు న్యాయం జరుగదన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ కత్రియాలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సమస్యపై ప్రధాని నరేంద్ర మోడీ అర్థం చేసుకుని కమిట్‌మెంట్‌తో మాట్లాడారని చెప్పారు. 30 ఏండ్ల వర్గీకరణ పోరాటం ఎవ్వరికీ వ్యతిరేకం కాదన్నారు. హుషార్ మెహర్ కమిటీ పేరుతో కాలయాపన చేశారనీ, కమిటీ నివేదికను చదివే ప్రయత్నాన్ని కూడా కాంగ్రెస్ ప్రధాని చేయలేదని ఆరోపించారు. సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణ అవసరమనీ, అవసరం లేదని రెండు బెంచ్‌లు వేర్వేరు తీర్పులు చెప్పాయన్నారు. అక్టోబర్ 2న మాదిగ సామాజిక నేతలు కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కలిశారన్నారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం తరుపున సానుకూలంగా ఉన్నామని సుప్రీం కోర్టుకు చెప్పామన్నారు. అక్టోబర్ 10న దానిపై సుప్రీం కోర్టు ధర్మాసనాన్ని ఏర్పాటు చేసిందనీ, డిసెంబర్ 14 వరకు అభ్యంతరాలు చెప్పాలని అందరికీ నోటీసులు సుప్రీం పంపిందని తెలిపారు. ఓట్ల రాజకీయం కోసం కాకుండా సామాజిక న్యాయం కమిట్‌మెంట్‌తో వర్గీకరణ చేస్తామన్నారు. బీసీ సంఘాలన్నీ బీజేపీ వైపు రావాలని పిలుపునిచ్చారు.

కేరళకు బకాయిలు

- చెల్లింపుల్లో కేంద్రం జాప్యం : బాలగోపాల్

కొచ్చి : సాంకేతిక కారణాలను సాకుగా చూపుతూ కేంద్ర ప్రభుత్వం కేరళకు బకాయిలు చెల్లించడంలో జాప్యం చేస్తోందని ఆ రాష్ట్ర ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్ విమర్శించారు. కేరళ ప్రభుత్వం ఇప్పటికే ఖర్చు చేసిన దానితోపాటు ఇతర బకాయిల్లో కొంత భాగాన్ని రాష్ట్రానికి కేంద్రం చెల్లించాల్సి ఉందని మంత్రి తెలిపారు. ఈ విధంగా చెల్లింపుల తిరస్కరణ కేంద్ర-రాష్ట్ర సంబంధాల స్ఫూర్తికి విఘాతమని అన్నారు. కొచ్చిలో విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం, కేంద్రం మధ్య సంబంధాలను బానిస-యజమాని బంధంగా నిర్బంధించకూడదని అన్నారు. .సాంఘిక సంక్షేమ పెన్షన్‌తో సహా కొన్ని బకాయి చెల్లింపులను మాత్రమే కేంద్రం చేసిందని మంత్రి తెలిపారు. ఫైనాన్స్ కమిషన్ కేటాయింపు రేటు 3.9 శాతం నుంచి ఇప్పుడు 1.9 శాతానికి తగ్గిందని మంత్రి చెప్పారు. కనీసం 2.5 శాతం ప్రకారం చెల్లించినప్పటికీ, కేరళకు రూ. 8 వేల కోట్ల నుంచి రూ.9 వేల కోట్ల వరకూ అదనంగా రావాలని తెలిపారు. కేరళ, కేంద్రం మధ్య సంబంధాలు కేవలం ఆర్థిక సమస్యల్లోనే చిక్కుకోలేదని, రాజకీయ, పాలనాపరమైన సమస్యలు కూడా ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన పార్లమెంటు సభ్యుల సంఖ్యపై నియంత్రణ తీసుకురావడం కేరళ వంటి రాష్ట్రాలు ఎదుర్కోబోయే పెద్ద ప్రమాదాల్లో ఒకటిగా తెలిపారు. దీంతో కేరళ వంటి రాష్ట్రంలో 20 లోక్‌సభ స్థానాలు దాదాపు 12కి తగ్గుతాయని, కొన్ని ఉత్తర భారత రాష్ట్రాల్లో 50 శాతం పెరగనున్నాయని ఆయన చెప్పారు.

పత్తి ధరను పడగొట్టేశారు...

సీసీఐ కంటే తక్కువగా నిర్ణయించిన వ్యాపారులు

- ఆదిలోనే తగ్గిపోవడంపై అన్నదాతల్లో ఆందోళన
- పది రోజుల్లో 29వేల క్వింటాళ్లే కొనుగోళ్లు
- మార్కెట్ వైపు దృష్టిసారించని అధికారులు



మార్కెట్‌లో పత్తి ధర దిగజారిపోయింది. భారత పత్తి సంస్థ(సీసీఐ) కల్పిస్తున్న మద్దతు ధర కంటే ప్రయివేటు వ్యాపారులు మరింత తగ్గించడంతో అన్నదాతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. నాణ్యమైన పత్తి ఉండే ఈ సమయంలో పెరగాల్సిన ధర తగ్గిపోవడం కారణంగా మార్కెట్‌కు తీసుకొచ్చేందుకు రైతులు జంకుతున్నారు. తొలిరోజున పట్టువిడుపుల మధ్య మద్దతు ధరకంటే రూ.60మాత్రమే ఎక్కువ చెల్లించేందుకు ముందుకొచ్చిన వ్యాపారులు క్రమంగా తగ్గించడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల సీజన్ కావడంతో అధికారులెవరూ దృష్టిసారించరనే కారణంగా ధర తగ్గిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కేంద్రం నిర్దేశించిన మద్దతు ధర తక్కువగా ఉండటంతో మార్కెట్‌లో కనీస గిట్టుబాటు ధరన్నా లభిస్తుందని ఆశపడిన అన్నదాతలకు నిరాశే ఎదురవుతోంది. మార్కెట్ ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు 29వేల క్వింటాళ్లు మాత్రమే పత్తి కొనుగోళ్లు జరగడం గమనార్హం. దీపావళి పండుగ తర్వాత ధర పెరిగే అవకాశం ఉందని, అప్పుడే కొనుగోళ్లు సైతం ఊపందుకుంటాయని అధికారులు చెబుతున్నారు.

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ పత్తి మార్కెట్‌లో అన్నదాతలకు గోస తప్పడం లేదు. పండించిన పంటకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించకపోవడంతో లబోదిబోమంటున్నారు. క్వింటాల్ పత్తికి ప్రభుత్వ మద్దతు ధర రూ.7020 ఉండగా.. తొలి రోజున మార్కెట్‌లో రూ.7080గా నిర్ణయించారు. మద్దతు ధర కంటే రూ.60మాత్రమే అధికంగా పెంచారు. సరైన ధర లేకపోవడంతో రైతులు మార్కెట్‌కు పత్తిని తీసుకొచ్చేందుకు వెనకాడుతున్నారు. మరికొన్ని రోజుల్లో ధర పెరుగుతుందని అప్పుడు పత్తిని తీసుకురావచ్చని రైతులు భావించారు. కానీ ధర అనూహ్యంగా దిగజారిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కిందటేడాది మద్దతు ధర కంటే రూ.10మాత్రమే అధికంగా నిర్ణయించిన వ్యాపారులు, ఈ ఏడాది పెంచడం మరిచిపోయి మరింత తగ్గించారు. ప్రస్తుతం క్వింటాల్‌కు రూ.6910 మాత్రమే చెల్లించేందుకు ముందుకొచ్చారు. సీసీఐ నిర్ణయించిన రూ.7020కంటే ప్రయివేటులో మరింత తక్కువగా ఉండటంతో పత్తిని విక్రయించేందుకు రైతులు ముందుకురావడం లేదని తెలుస్తోంది. ఇంట్లో క్వింటాళ్ల కొద్దీ పత్తిని నిల్వ ఉంచి గిట్టుబాటు ధర కోసం ఎదురుచూస్తున్నారు.

అదును చూసి తగ్గించేశారు..?

ప్రస్తుతం ఎన్నికల వాతావరణం రసకందాయంలో ఉంది. మరో 20రోజుల్లో పోలింగ్ జరగడంతో అందరూ ఇదే పనిలో నిమగ్నమయ్యారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష పార్టీలు, రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజల దృష్టి ఎన్నికలపైనే కేంద్రీకృతమైంది. ప్రతి ఏటా ఈ సీజన్‌లో ఆయా వర్గాలన్నీ పత్తి ధరపైనే దృష్టిపెట్టేవి. కానీ ఈ ఏడాది మార్కెట్ ప్రారంభమైన సమయంలోనే అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పత్తి మార్కెట్ వైపు ఎవరూ చూడటం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదే అదనుగా భావిస్తున్న వ్యాపారులు పత్తి ధరను అమాంతం దించేస్తున్నారనే విమర్శలున్నాయి. రెండ్రోజుల కిందట క్వింటాల్‌కు రూ.6870గా నిర్ణయించగా.. తాజాగా రూ.40పెంచి శనివారం రూ.6910గా నిర్ణయించారు. మద్దతు ధర కంటే తక్కువగా ఉండటంతో రైతులు ప్రయివేటు వైపు మొగ్గుచూపడం లేదని తెలుస్తోంది. చాలా మంది రైతులు సీసీఐకే విక్రయిస్తున్నారు. సీసీఐ ఇప్పటి వరకు 1224 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్టు అధికారులు చెబుతున్నారు.

పండుగ తర్వాత పెరిగే అవకాశం



మార్కెట్‌లో ప్రస్తుతం పత్తి కొనుగోళ్లు నెమ్మదిగా సాగుతున్నాయి. పండుగ తర్వాత పత్తి ధర పెరిగే అవకాశం ఉంది. దీంతో ఎక్కువ మంది రైతులు మార్కెట్‌కు పత్తిని తీసుకొచ్చేందుకు అవకాశం ఉంటుందని అనుకుంటున్నాం.

శ్రీనివాస్, మార్కెటింగ్ ఏడీ, ఆదిలాబాద్

మారో తీన్‌మార్



హాల్ ఆఫ్ ఫేమ్‌లో సెహ్వాగ్

దుబాయ్ : ప్రతిష్టాత్మక ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో భారత మాజీ క్రికెటర్లు వీరేందర్ సెహ్వాగ్, డయాన ఎదుల్జీ సహ శ్రీలంక స్టార్ అరవింద డిసిల్వకు చోటు దక్కింది. టీ20 ఫార్మాట్‌కు బీజం పడుతున్న దశలోనే వన్డేల్లో 100కు పైగా స్ట్రయికరేట్‌తో పరుగుల వరద పారించిన వీరేందర్ సెహ్వాగ్ ధనాధన్‌కు శ్రీకారం చుట్టాడు. భారత మహిళల క్రికెట్‌ను 70, 80వ దశకంలో నడిపించిన డయాన ఎదుల్జీ.. క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకునేందుకు వర్ధమాన మహిళలకు ప్రేరణగా నిలిచింది. 1996 ప్రపంచకప్ విజేత, సచిన్‌తో సమానంగా ఆరు ప్రపంచకప్‌ల్లో పోటీపడిన అరవింద డిసిల్వ శ్రీలంక క్రికెట్ దిగ్గజంగా ఎదిగాడు.





శ్రీలంక క్రికెట్లో జై షా పెత్తనం?

లంక దిగ్గజం అర్జున రణతుంగ విమర్శలు

నవతెలంగాణ-ముంబయి

భారతీయ జనతా పార్టీ (బిజెపి) అగ్రనేత, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా తనయుడు జై షా ప్రపంచ క్రికెట్లో అనుచిత జోక్యం చేసుకునే స్థాయికి చేరుకున్నారు!. అధికార పార్టీ, ప్రభుత్వం ఆశీస్సులతో వరుసగా రెండోసారి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన జై షా..ఆసియా క్రికెట్ కమిటీ (ఏసీసీ) చైర్మెన్‌గా సైతం కొనసాగుతున్నారు. 2023 ఐసీసీ ప్రపంచకప్‌లో దారుణ వైఫల్యంతో శ్రీలంక క్రికెట్‌లో ముసలం పుట్టింది. శ్రీలంక క్రికెట్ బోర్డు (ఎస్ఎల్‌బి)ను ఆ దేశ క్రీడాశాఖ మంత్రి రద్దు చేశారు. మాజీ కెప్టెన్ అర్జున రణతుంగ నాయకత్వంలో తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేశారు. క్రీడాశాఖ ఆదేశాలను న్యాయస్థానం కొట్టివేసి, శ్రీలంక క్రికెట్ బోర్డును కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మైదానంలో జట్టు పేలవ ప్రదర్శన, మైదానం వెలుపల అడ్మినిస్ట్రేషన్ సంక్షోభం ద్వీప దేశం క్రికెట్ బోర్డును ఉక్కిరిబిక్కిరి చేసింది. ఈ క్లిష్ట తరుణంలో ప్రభుత్వ జోక్యం కారణంగా శ్రీలంక క్రికెట్ బోర్డుపై అంతర్జాతీయ క్రికెట్ కమిటీ (ఐసీసీ) వేటు వేసింది. దీంతో శ్రీలంక క్రికెట్ కష్టాలు మరింత ఎక్కువయ్యాయి. శ్రీలంక క్రికెట్ బోర్డుపై ఐసీసీ వేటు వెనుక అమిత్ షా తనయుడు జై షా ఉన్నాడని, శ్రీలంక క్రికెట్‌ను శాసించేందుకు అతడు ప్రయత్నిస్తున్నాడని అర్జున రణతుంగ సంచలన ఆరోపణలు చేశారు.

రణతుంగ ఏమన్నాడంటే..

'భారత్‌లో ఓ కుటుంబ ప్రోద్బలంతో బలమైన స్థాయిలో ఉన్న ఓ వ్యక్తి మరో దేశం క్రికెట్ బోర్డు తలరాత, వ్యవహారాలను ప్రభావితం చేస్తున్నాడు. ప్రపంచ క్రికెట్ వ్యవస్థ, పనితీరుకు ఇదో నిదర్శనం. ఇది ఏమాత్రం మంచి పరిణామం కాదు' అని ది డైలీ మిర్రర్ పత్రికతో అర్జున రణతుంగ వ్యాఖ్యానించారు. అమిత్ షా తనయుడు జై షాను ఉద్దేశించి రణతుంగ ఈ వ్యాఖ్యలు చేశారు. ఐసీసీ రూల్స్‌ను అడ్డుపెట్టుకుని శ్రీలంక క్రికెట్‌ను అమిత్ షా నడిపిస్తున్నాడని ఆయన విమర్శలు గుప్పించారు.

గతంలోనూ..

భారత క్రికెట్ ఆఫీస్ బేరర్లుగా కొనసాగిన బిజెపి నాయకులు గతంలోనూ ఐసీసీని అడ్డుపెట్టుకుని పెత్తనం చెలాయించేందుకు ప్రయత్నం చేశారు. జస్టిస్ లోధా కమిటీ సిఫారసులు అమలు చేస్తే ఐసీసీ నుంచి సస్పెన్షన్ ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందని ఓ లేఖ ఇవ్వాలని అప్పటికి బోర్డు అధ్యక్షుడు, కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ఐసీసీ చైర్మెన్ శశాంక్ మనోహర్‌ను కోరారు. అందుకు శశాంక్ మనోహర్ నిరాకరించగా.. కోర్టు ధిక్కరణ కేసులో అధ్యక్ష, కార్యదర్శి పదవులకు అనురాగ్ ఠాకూర్, అజయ్ షిర్కే దూరమయ్యారు. 2018లో బీసీసీఐ అధ్యక్ష, కార్యదర్శులను భారత సుప్రీంకోర్టు నేరుగా తొలగించింది. ఐసీసీ నిబంధనల ప్రకారం ఇది స్వతంత్ర క్రికెట్ సంస్థలో జోక్యమే. అయినా, ఐసీసీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. శ్రీలంక క్రికెట్ బోర్డు అంశంలో మాత్రం ఐసీసీ అనూహ్యంగా స్పందించింది. న్యాయస్థానం క్రీడాశాఖ ఆదేశాలను నిలుపదల చేసినా.. ప్రభుత్వ జోక్యం అంటూ ఐసీసీ కొరఢా ఝులిపించింది. ఐసీసీ చర్యల వెనుక జై షా ఉన్నారనే శ్రీలంక క్రికెట్ బోర్డు బలంగా విశ్వసిస్తోంది.



శుభ్‌మన్ గిల్

భారత్ అజేయం

- గ్రూప్ దశలో భారత్ 9వ విజయం
- 160 పరుగులతో నెదర్లాండ్స్ చిత్తు
- శ్రేయస్ అయ్యర్, రాహుల్ శతకాలు

ఐసీసీ 2023 ప్రపంచకప్

నవతెలంగాణ-బెంగళూర్

భారత్ అజేయం. ప్రపంచకప్ గ్రూప్ దశలో వరుసగా తొమ్మిదో విజయం. అజేయ జైత్రయాత్రతో సెమీఫైనల్‌కు సిద్ధమైన టీమ్ ఇండియా ఆదివారం చిన్నస్వామిలో నెదర్లాండ్స్‌ను చిత్తు చేసింది. బ్యాటర్లు, బౌలర్లు రాణించటంతో 160 పరుగుల తేడాతో డచ్ జట్టును దంచికొట్టారు. శ్రేయస్ అయ్యర్ (128 నాటౌట్, 94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్స్‌లు), కెఎల్ రాహుల్ (102, 64 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లు) సెంచరీలకు కెప్టెన్ రోహిత్ శర్మ (61, 54 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు), శుభ్‌మన్ గిల్ (51, 32 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), విరాట్ కోహ్లి (51, 56 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలతో తోడవటంతో తొలుత భారత్ 50 ఓవర్లలో 4 వికెట్లకు 410 పరుగులు చేసింది. ఛేదనలో నెదర్లాండ్స్ 47.5 ఓవర్లలో 250 పరుగులకు కుప్పకూలింది. తేజ నిడమనూరు (54, 39 బంతుల్లో 1 ఫోర్, 6 సిక్స్‌లు), సైబ్రాండ్ (45, 80 బంతుల్లో 4 ఫోర్లు) ఆకట్టుకున్నారు. బుమ్రా, కుల్దీప్ రెండేసి వికెట్లతో మెరువగా.. శ్రేయస్ అయ్యర్ ' మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.



శ్రేయస్

పరుగుల మోత

టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. భారీ స్కోరు దిశగా దంచికొట్టింది. ఓపెనర్లు రోహిత్ (61), గిల్ (51) దూకుడుతో పవర్‌ప్లేలోనే భారత్ 91/0తో నిలిచింది. ఓపెనర్లు ఇద్దరూ అర్ధ సెంచరీలు బాదటంతో డచ్ బౌలర్లు తేలిపోయారు. విరాట్ కోహ్లి (51) సైతం అర్ధ శతకంతో మెరిశాడు. కానీ టాప్-3 బ్యాటర్లు అర్ధ సెంచరీ తర్వాత వికెట్ కోల్పోవటంతో అభిమానుల్లో కాస్త అసంతృప్తి!. ఆ లోటు శ్రేయస్ అయ్యర్ (128 నాటౌట్), కెఎల్ రాహుల్ (102) తీర్చారు. ఆరు ఫోర్లతో 48 బంతుల్లో అర్ధ సెంచరీ బాదిన అయ్యర్..9 ఫోర్లు, రెండు సిక్సర్లతో 84 బంతుల్లో ప్రపంచకప్‌లో తొలి సెంచరీ నమోదు చేశాడు. ఇక కెఎల్ రాహుల్ ఇన్నింగ్స్ రెండెంచెల్లో సాగింది. ఏడు ఫోర్లతో 40 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన రాహుల్.. శతకానికి ఎన్నో బంతులు తీసుకోలేదు. మరో 22 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. డెత్ ఓవర్లలో రాహుల్ విధ్వంసంతో భారత్ 400 మార్క్ దాటేసింది. 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి భారత్ 410 పరుగులు చేసింది.

డచ్ పోరాటం

రికార్డు లక్ష్య ఛేదనలో నెదర్లాండ్స్ ఫర్వాలేదు అనిపించే ప్రదర్శన చేసింది. తెలుగు కుర్రాడు తేజ (54), సైబ్రాండ్ (45)లు మాత్రమే చెప్పుకోదగిన పరుగులు చేశారు. తేజ ఏకంగా ఆరు సిక్సర్లతో డచ్ శిబిరాన్ని అలరించాడు. బుమ్రా, కుల్దీప్ రెండేసి వికెట్లు పడగొట్టగా.. నెదర్లాండ్స్ బ్యాటింగ్ లైనప్‌పై రోహిత్ శర్మ పార్ట్‌టైమ్ బౌలర్లను ప్రయోగించాడు. రోహిత్, కోహ్లి, గిల్, సూర్యలు సైతం బంతి అందుకుని వికెట్ల వేట సాగించారు. 47.5 ఓవర్ల పాటు భారత్‌ను విజయం కోసం ఎదురుచూసేలా చేసిన నెదర్లాండ్స్..గ్రూప్ దశలో ఏడో పరాజయంతో ప్రపంచకప్ నుంచి నిష్క్రమించింది. పది జట్లు పోటీపడిన ప్రపంచకప్‌లో 9, 10 స్థానాల్లో నిలిచిన శ్రీలంక, నెదర్లాండ్స్ మాత్రమే ఐసీసీ 2025 చాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించలేదు. టాప్-8లో నిలిచి అఫ్గనిస్థాన్, ఇంగ్లాండ్, బంగ్లాదేశ్‌లు చాంపియన్ ట్రోఫీకి అర్హత సాధించాయి.



కెఎల్ రాహుల్

స్కోరు వివరాలు :

భారత్ ఇన్నింగ్స్ : 410/4 (శ్రేయస్ 128, రాహుల్ 102, లీడె 2/82, వాండర్‌మెర్వె 1/53)

నెదర్లాండ్స్ ఇన్నింగ్స్ : 250/10 (తేజ 54, సైబ్రాండ్ 45, బుమ్రా 2/33, కుల్దీప్ 2/41)

ముంబయిలో టీమ్ ఇండియా

రేపు న్యూజిలాండ్‌తో సెమీస్ సవాల్



ముంబయి : ఐసీసీ 2023 ప్రపంచకప్ సెమీఫైనల్ కోసం టీమ్ ఇండియా క్రికెటర్లు ముంబయికి చేరుకున్నారు. ప్రపంచకప్ గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌ను చిత్తు చేసిన రోహిత్‌సేన సోమవారం బెంగళూర్ నుంచి ముంబయికి చేరుకుంది. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి మరోసారి జట్టు కంటే ముందుగానే ఒంటరిగా ముంబయికి చేరుకోగా.. జట్టుతో పాటు రోహిత్ శర్మ ఎయిర్‌పోర్ట్‌లో దిగాడు. గ్రూప్ దశలో 9 మ్యాచుల్లో విజయాలు సాధించి అజేయంగా నిలిచిన భారత్.. బుధవారం వాంఖడెలో సెమీఫైనల్లో న్యూజిలాండ్‌తో తలపడనుంది. కివీస్ క్రికెటర్లు సోమవారం ప్రాక్టీస్ సెషన్లో చెమటోడ్చగా.. టీమ్ ఇండియా క్రికెటర్లు నేడు నెట్స్‌లోకి దిగనున్నారు.

విజేత అనురుధ్,సిద్దార్థ్ జోడీ


- హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ



హైదరాబాద్ : మూడు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన 15వ హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ఆదివారం సికింద్రాబాద్ క్లబ్‌లో ఘనంగా ముగిసింది. దేశవ్యాప్తంగా 300కు పైగా క్రీడాకారులు పోటీపడిన ఈ టోర్నమెంట్‌లో పురుషుల డబుల్స్ (30 ప్లస్) విజేతగా అనురుధ్, సిద్దార్థ్ జోడీ నిలిచింది. టైటిల్ పోరులో విజయానంద్, కన్నన్‌లపై 10-8తో గెలుపొందిన అనురుధ్, సిద్దార్థ్ డబుల్స్ టైటిల్‌ను సొంతం చేసుకున్నారు. 30 ప్లస్ సింగిల్స్‌లో మంజునాథ్‌పై కన్నన్ 10-9 (7-4)తో గెలిచి టైటిల్ సాధించాడు. 40 ప్లస్ డబుల్స్‌లో ఎల్. శ్రీనివాస్, వాహీద్‌లు 10-7తో బోస్ కిరణ్, అఫ్రోజ్‌లపై నెగ్గగా.. సింగిల్స్‌లో అఫ్రోజ్ 10-3తో రజాపై గెలుపొంది విజేతగా నిలిచారు. 50 ప్లస్ డబుల్స్‌లో మణికందన్, కెవిఎస్ మూర్తి జోడీ 10-2తో నంద్యాల నర్సింహారెడ్డి, నీల్‌కాంత్‌లపై గెలుపొందారు. సింగిల్స్‌లో నీల్‌కాంత్ 10-0తో మణికందన్‌పై ఏకపక్ష విజయం నమోదు చేశారు. మెహర్ ప్రకాశ్, అంకయ్యలు వరుసగా 60, 70 ప్లస్ సింగిల్స్‌లో విజేతగా నిలువగా.. డబుల్స్‌లో ఆనంద్ స్వరూప్, శ్రీనివాస్.. అంకయ్య, గజపతి జోడీలు చాంపియన్లుగా నిలిచాయి. నార్త్ జోన్ ఐజీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, మిస్ ఆసియా రష్మి ఠాగూర్, తుమటి వెంకట నరసింహారెడ్డి, హెచ్‌ఓటీఏ అధ్యక్షుడు నంద్యాల నర్సింహారెడ్డి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.



'ఈగల్'లో రవితేజ



'సైంధవ్'లో వెంకటేష్



'భీమా'లో గోపీచంద్



'సలార్'లో ప్రభాస్



'ఫ్యామిలీ స్టార్'లో విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్

దీపావళి సర్‌ప్రైజ్‌లు

దీపావళి గిఫ్ట్‌గా తమ అభిమాన హీరోల సినిమాలకు సంబంధించి సరికొత్త అనౌన్స్‌మెంట్లు ఇచ్చి ఫ్యాన్స్ అందరినీ మేకర్స్ సర్‌ప్రైజ్ చేశారు.

సలార్

ప్రభాస్, ప్రశాంత్ నీల్ కాంబోలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'సలార్'. దీపావళి గిఫ్ట్‌గా ఈ చిత్ర ట్రైలర్‌ను డిసెంబర్1న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. డిసెంబర్ 22న వరల్డ్‌వైడ్‌గా రిలీజ్‌కి రెడీ అవుతోంది.

సైంధవ్

వెంకటేష్ నటిస్తున్న తన 75వ చిత్రం 'సైంధవ్'. శైలేష్ కొలను దర్శకుడు. దీపావళి పర్వదినం నేపథ్యంలో మేకర్స్ ఈనెల 21న సినిమాలోని ఫస్ట్ సింగిల్-'రాంగ్ యూసేజ్'ని లాంచ్ చేసి మ్యూజికల్ జర్నీని స్టార్ట్ చేయబోతున్నట్లు అనౌన్స్ చేశారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 13న విడుదల కానుంది.

ఈగల్

రవితేజ, కార్తీక్ ఘట్టమనేని కాంబినేషన్‌లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న చిత్రం "ఈగల్'. దీపావళి పండగ కానుకగా చిత్ర కాన్సెప్ట్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. 'ఈగల్' టైటిల్‌ని పోస్టర్ కాన్సెప్ట్ జస్టిఫికేట్ చేస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 13న ఈ సినిమా విడుదల కానుంది. ఈ చిత్రానికి నిర్మాత: టిజి విశ్వ ప్రసాద్.

భీమా

గోపీచంద్ హీరోగా కన్నడ దర్శకుడు ఎ హర్ష దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'భీమా'. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. గోపీచంద్ సరసన ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. దీపావళి పండుగ సందర్భంగా గోపీచంద్ యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో ఉన్న కొత్త పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.

ఫ్యామిలీ స్టార్

విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న సినిమా 'ఫ్యామిలీ స్టార్'. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. పరశురామ్ పెట్ల దర్శకుడు. క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్న ఈ సినిమా నుంచి దీపావళి శుభాకాంక్షలతో కొత్త పోస్టర్‌ని రిలీజ్ చేశారు. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమా సంక్రాంతి రిలీజ్‌కు రెడీ అవుతోంది.

నవచిత్రం

చివరి 45 నిమిషాలు..



అజయ్ భూపతి


దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన కొత్త సినిమా 'మంగళ వారం'. పాయల్ రాజ్ పుత్, 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ జంటగా నటించారు. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి గునుపాటి, ఎం సురేష్ వర్మతో కలిసి అజయ్ భూపతి 'ఎ' క్రియేటివ్ వర్క్స్ సంస్థ చిత్రాన్ని నిర్మించింది. ఈనెల 17న తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల అవుతోంది.

ఈ సందర్భంగా దర్శకుడు అజయ్ భూపతి మీడియాతో మాట్లాడుతూ, 'కాంటెంపరరీ కథతో క్యారెక్టర్ బేస్డ్ సినిమాగా కమర్షియల్ విలువలతో తీశా. నెక్స్ట్ లెవల్‌లో ఎండ్ అవుతుంది. ఇందులో పాయల్ క్యారెక్టర్ చూసి ప్రేక్షకులందరూ షాక్ అవుతారు. దాంతో పాటు భావోద్వేగాలు కూడా ఉంటాయి. జీవితంలో మళ్ళీ చేయలేనటువంటి పెర్ఫార్మన్స్ ఈ సినిమాలో చేసింది. ఇందులో జీరో ఎక్స్‌పోజింగ్. థియేటర్ల నుంచి వచ్చే ప్రేక్షకులు ఏడుస్తూ వస్తారు. ఆమెను చూసి ఫీల్ అవుతారు. పాయల్, నందిత కాంబో చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. సినిమాలో ఒక్క ట్విస్ట్ కాదు, చాలా ఉన్నాయి. మాస్క్ వెనుక ఎవరు ఉన్నారో చూస్తే షాక్ అవుతారు. లాస్ట్ 45 నిమిషాలు నెక్స్ట్ లెవల్ ట్విస్టులు ఉంటాయి. 'రంగస్థలం' సౌండ్ డిజైనర్ ఎంఆర్ రాధాకృష్ణ ఈ చిత్రానికి నెక్స్ట్ లెవల్‌లో చేశారు. సంగీత దర్శకుడు అజనీష్ సూపర్బ్ మ్యూజిక్ డైరెక్టర్. 'గణగణ మోగాలిరా' పాటలో కొత్త సౌండింగ్ ఇచ్చారు. ఆరు రోజులు ఆ పాట తీశాం. 400 షాట్స్ ఉంటాయి. థియేటర్లలో పాట వచ్చినప్పుడు పూనకాలు వస్తాయి. నేపథ్య సంగీతం కూడా అద్భుతం. ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో అల్లు అర్జున్ నుంచి ప్రతి ఒక్కరు ప్రశంసించారు. అల్లు అర్జున్‌కి ఏడాదిన్నర క్రితమే కథ చెప్పాను. దీంతో ట్రైలర్ చూసిన తర్వాత సినిమా ఎలా ఉంటుందో ఆయన ఊహించారు. ఈ సినిమాకు పొడిగింపు అయితే ఉంటుంది. నాకు ప్రొడ్యూస్ చేయాలని ఎప్పటి నుంచో ఉంది. మా బ్రదర్ సురేష్ వర్మకి చెబితే స్వాతికి పరిచయం చేశారు. దీంతో మా కాంబోలో ఈ సినిమా కుదిరింది. నెక్స్ట్ సినిమాకి జోనర్ మార్చా. ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేయబోతున్నా. హీరో ఇంకా ఎవరూ ఫిక్స్ కాలేదు' అని తెలిపారు.

అరుదైన విషయాలతో.. చే

క్యూబా పోరాటయోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారంగా తెలుగులో రూపొందుతున్న చిత్రం 'చే'. లాంగ్ లైవ్ అనేది ట్యాగ్ లైన్. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.

నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్‌పై బీఆర్ సభావత్ నాయక్ టైటిల్ రోల్ పోషిస్తూ, దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్ర ట్రైలర్ విడుదలైన కొన్ని గంటల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ ఫస్ట్ లుక్, టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది.



బి.ఆర్.సభావత్ నాయక్

క్యూబా తరువాత ప్రపంచంలోనే తొలిసారి భారతీయ చిత్ర పరిశ్రమలో రూపొందుతున్న చేగువేరా బయోపిక్ ఇది. సూర్య, బాబు, దేవేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీలో లావణ్య సమీరా, పూల సిద్దేశ్వర్, కార్తీక్ నూనె, వినోద్, పసల ఉమా మహేశ్వర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. రవిశంకర్ సంగీతం అందిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో సెన్సార్‌కు వెళ్లనుంది.

ఈ సందర్భంగా దర్శకుడు బి.ఆర్ సభావత్ నాయక్ మాట్లాడుతూ, "చేగువేరా బయోపిక్ తీయాలన్నది నా ఇరవై ఏళ్ల కల. విప్లవ వీరుడు చేగువేరా లైఫ్‌లో జరిగిన ఎన్నో అరుదైన విషయాలతోపాటు అనాటి పరిస్థితులను కళ్లకు కట్టినట్టు రాజీపడకుండా తెరకెక్కించాం. ఈ చిత్రాన్ని డిసెంబర్ ఫస్ట్ వీక్‌లో గ్రాండ్‌గా విడుదల చేస్తాం' అని తెలిపారు.

యూత్‌కి బాగా నచ్చే జమాన

మంచి కథాబలంతో ఈ తరం యువత ఆలోచనలకు అద్దం పట్టే ఆసక్తికరమైన కథ, కథనాలతో తెరకెక్కుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'జమాన'. 'బ్రో' సినిమాతో సుపరిచితుడైన సూర్య శ్రీనివాస్, సంజీవ్ కుమార్ ప్రధాన పాత్రలలో నటిస్తుండగా శ్రీ లక్ష్మీ వల్లభ క్రియేషన్స్, వీఎస్ అసోసియేట్స్ పతాకాలపై తేజస్వి అడప, బొద్దుల లక్ష్మణ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భాస్కర్ జక్కుల దర్శకుడిగా పరిచయమవుతున్నారు.

తాజాగా ఈ చిత్ర టైటిల్ ప్రోమోను దర్శకుడు వెంకీ కుడుముల విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'టైటిల్ ప్రోమో చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. దర్శకుడు మంచి కథని ఎంపిక చేసుకున్నారు. ఆయన విజన్ కూడా చాలా బాగుంది. ఈ సినిమా తప్పకుండా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు. 'నేటి యువతకు సంబంధించి ఒక అద్భుతమైన కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యేలా మా దర్శకుడు మంచి విజన్‌తో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు' అని హీరో సూర్య శ్రీనివాస్ చెప్పారు.



దర్శకుడు భాస్కర్ జక్కుల మాట్లాడుతూ, 'ఛార్మినార్, ఓల్డ్ సిటీ బ్యాక్‌డ్రాప్‌లో యూత్‌కి నచ్చే విధంగా ఈ చిత్రాన్ని రూపొందించాం' అని చెప్పారు.



మహిళలను శక్తివంతం చేస్తున్న కుదుంబశ్రీ

దేశంలోనే అతి పెద్ద మహిళా స్వయం సహాయక గ్రూపుల్లో కేరళ రాష్ట్రంలో నడుస్తున్న కుదుంబశ్రీ మిషన్ ఒకటి. మహిళలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా శక్తివంతంగా తయారు చేస్తున్న ఈ మిషన్‌కు మంచి గుర్తింపు వచ్చింది. దీని ఆధ్వర్యంలో నడుస్తున్న బ్యాక్ టు స్కూల్ కార్యక్రమం లక్షల మంది మహిళలను తిరిగి పాఠశాలలకు రప్పించింది. అక్టోబర్ 1న తన రెండు నెలల తిరికే స్కూల్ (బ్యాక్ టు స్కూల్) ప్రచారాన్ని ప్రారంభించి డిసెంబర్ 10న ముగించనుంది. ఈ సందర్భంగా 35 లక్షల మంది మహిళల కలలను నిజం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ అక్టోబర్ 1న దేశంలోనే అతిపెద్ద మహిళల స్వయం సహాయక గ్రూపులలో ఒకటైన కుటుంబశ్రీ మిషన్ 46 లక్షల మంది సభ్యులను తిరిగి పాఠశాలకు పంపించడానికి రెండు నెలల ప్రచారాన్ని ప్రారంభించింది. నవంబర్ 6 నాటికి 'తిరికే స్కూల్' (స్కూల్ టు స్కూల్) కార్యక్రమం కేరళలోని మొత్తం 14 జిల్లాల్లో 2 వేల పాఠశాలల్లో నిర్వహించిన వారాంతపు తరగతులకు 20 లక్షల మంది మహిళలను ఆకర్షించింది. 20,000 ప్రాంత అభివృద్ధి సంఘాలు, 1,070 కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీలు(సిడిఎస్), 15,000 రిసోర్స్ పర్సన్, కుదుంబశ్రీ స్నేహిత, వివిధ శిక్షణా సమూహాల సభ్యులు, రాష్ట్ర, జిల్లా మిషన్ సిబ్బందితో సహా 50 లక్షలకు పైగా ప్రజలు ఈ ప్రతిష్టాత్మక ప్రచారంలో భాగమయ్యారు.

పాఠాలు మాత్రమే కాదు

తరగతి గదిలో మహిళలపైనే దృష్టి పెడతారు. అందరూ దశాబ్దాల కిందట పాఠశాలలో గడిపిన రోజులను గుర్తుచేసుకుంటూ కొత్త విషయాలను నేర్చుకుంటున్నారు. కుదుంబశ్రీలో అనేక సమూహాలు ఉన్నాయి. అందరికీ ప్రత్యేక యూనిఫామ్‌లు ఉంటాయి. గులాబి, నారింజ, ఆఫ్ వైట్‌లోని కేరళ చీరతో కూడా అద్భుతమైన తేడాలు ఉన్నాయి. శిక్షకురాలైన శ్రీశ్మా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠాలు చెబుతారు. సుమారు 50 మంది విద్యార్థులు ప్రతి పదాన్ని జాగ్రత్తగా వింటారు. ఇక్కడ పాఠాలు మాత్రమే కాదు మహిళలకు స్థానిక పాలనలో ఇస్తున్న ప్రాముఖ్యత, పితృస్వామ్యాన్ని బద్దలు కొట్టడం వంటి విషయాల గురించి కూడా మాట్లాడుతారు. కిడ్నీ మార్పిడి కోసం డబ్బు సహాయం, భర్తను కోల్పోయిన వారికి సహాయం చేయడానికి కూడా ఈ సమూహాలు ముందుకు వస్తాయి. శ్రీశ్మా కుదుంబశ్రీ మిషన్ లక్ష్యాలు, ఆర్థికంగా, డిజిటల్‌గా అక్షరాస్యులు, మహిళలు తమ సొంత వ్యాపారాలను ప్రారంభించాల్సిన అవసరాన్ని వివరిస్తారు. 'వేసవిలో మీ ఇళ్లలో పెరిగే జాక్‌ఫ్రూట్, మామిడితో మీరు ఏమి చేస్తారు?' ఆమె అడుగుతుంది. ఒక మహిళ లేచి నిలబడి 'నేను జాక్‌ఫ్రూట్‌తో జామ్‌లు, మామిడితో ఊరగాయలను తయారు చేసి వాటిని అమ్ముతాను' అని చెబితే చుట్టూ చప్పట్లు మోగాయి.



విభిన్న ప్రతిభ ఉన్న మహిళలు

మనప్పడమ్‌లోని అలథూర్ బ్లాక్‌లో నేను సందర్శించే మూడు పాఠశాలల్లో అంజుమూర్తి మంగళం లోని గాంధీ స్మారక పాఠశాల, పుతుకోడ్‌లోని సర్వజానా హయ్యర్ సెకండరీ స్కూల్స్ ఉన్నాయి. తరగతులకు హాజరయ్యే మహిళలు వేర్వేరు నేపథ్యాల నుండి వచ్చారు. వీరంతా విభిన్న ప్రతిభను కలిగి ఉన్నారు. రాధా గత రెండున్నరేండ్లుగా పంచాయతీ క్యాంటీన్ నడుపుతుంది. ఈమె సిడిఎస్ సభ్యురాలు కూడా. 'ఇక్కడ నేను ఇంతకు ముందు తెలియని విషయాలు చాలా నేర్చుకుంటున్నాను. ఇది నా వ్యాపారాన్ని మెరుగుపరుస్తానని ఆశిస్తున్నాను' అని ఆమె చెప్పింది.

జీవితాలను మారుస్తుంది

స్టేట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అయిన నిషద్ సిసి మాట్లాడుతూ 'కుదుంబశ్రీ మిషన్ 2023లో 25 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఇది 1997లో పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత కార్యక్రమంగా ప్రారంభమైంది. మహిళలను శక్తివంతంగా తయారు చేయడానికి ఇదొక మంచి కార్యక్రమంగా మేము నిర్ణయించుకున్నాము. రాష్ట్రంలో మైక్రో-ఫైనాన్స్ కార్యకలాపాలను నిర్వహిస్తున్న మూడు లక్షల మంది సభ్యులకు అవగాహన కల్పించడం అత్యవసరమని భావించాము. ఆర్థిక ప్రణాళిక, మైక్రోఫైనాన్స్, సంస్థ లక్ష్యాలు, అది ఎందుకు ఉనికిలో ఉంది, సామాజిక సమైక్యత, జీవనోపాధి అవకాశాలకు, డిజిటల్ అక్షరాస్యతకు పరిచయం చేయడం వంటి వాటి గురించి మహిళలకు అవగాహన కల్పించడం మా లక్ష్యంగా పెట్టుకున్నాం' అన్నారు.



సమాజ ప్రయత్నం

కుదుంబశ్రీ ప్రచారం విజయవంతం కావడానికి స్థానిక పాలన కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. పుతుకోడ్ పంచాయతీలో అకౌంటెంట్‌గా పని చేస్తున్న దీపా మాట్లాడుతూ 'మహిళలు తమ యూనిఫాం ధరించి పాఠశాలకు రావడం చాలా సంతోషంగా ఉంది. మా పంచాయతీలో 4,300 గ్రూపులు ఉన్నాయి. మహిళలు వ్యవసాయం, క్యాటరింగ్, ఊరగాయ తయారీ మొదలైనవి చేస్తున్నారు. వారు బ్లాక్ యూనిట్ల నుండి సబ్సిడీ, కుదుంబశ్రీ నుండి రుణాలు పొందారు' అన్నది. బ్యాక్ టు స్కూల్ తరగతులు జరుగుతున్న NUP పాఠశాల అధ్యక్షులు హసీనా టీచర్ ఈ ప్రచారానికి అన్ని విధాలుగా మద్దతు ఇస్తున్నారు. 'ఇప్పుడు 50 నుండి 60 ఏండ్ల వయసు గల మా పాత విద్యార్థులు చాలామంది తిరిగి పాఠశాలకు రావడం చాలా అద్భుతంగా ఉంది. వీరి ఉత్సాహం ఇతరులను కూడా ప్రోత్సహిస్తోంది' అని ఆమె చెప్పింది. రోజు అసెంబ్లీ సమయంలో మహిళలు మైదానంలో సమావేశమై కుదుంబశ్రీ ముద్రా గీతం(గీతం) పాడతారు.

వ్యాపారాలు ప్రారంభించి...

15 ఏండ్లు సిడిఎస్ చైర్‌పర్సన్‌గా పనిచేసిన పుష్పలాథ మనపద్దమ్‌లో ఫ్యాషన్ డిజైనింగ్ యూనిట్‌ను నడుపుతోంది. 'మహమ్మారికి ముందు నేను అద్దెకు భవనం తీసుకొని పూర్తి స్థాయి యూనిట్‌ను నడిపాను. 100 మంది అమ్మాయిలకు ఫ్యాషన్ డిజైన్ నేర్పించాను. మహమ్మారి సమయంలో జరిగిన నష్టంతో యూనిట్‌ను నా ఇంటి పైన ఉన్న పెద్ద గదికి మార్చాను. ఇక్కడ 10 మంది బాలికలు కుట్టు పనిలో నాకు సహాయం చేస్తున్నారు. ఇప్పుడు మేము ఆన్‌లైన్‌లోకి ప్రవేశించాము, స్థానిక ఆర్డర్లు తీసుకుంటున్నాము' అని చెప్పింది. దివ్య తన పంచాయతీలో 22 మంది సభ్యుల హరితా కర్మ సేన సమూహాన్ని ప్రారంభించింది. బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను సేకరించి రీసైక్లింగ్ కోసం పంపింది. శృతి ట్యూషన్ సెంటర్‌ను నడుపుతుంది. ఈ మహిళలందరూ తమ వ్యాపారాలను ప్రారంభించడానికి లేదా స్కేల్ చేయడానికి కుదుంబశ్రీ పథకాలను సద్వినియోగం చేసుకున్నారు.



రాజకీయాలకు చోటు లేదు

'మొదటి బ్యాచ్ కోసం మేము చాలా మంది సభ్యులు హాజరయ్యేలా కృషి చేశాం. రెండవ సెషన్ నాటికి ఇది మరింత విస్తరించింది. మహిళలు తమంతట తామే రావడం ప్రారంభించారు. కొన్ని చోట్ల మహిళలు తరగతులకు హాజరవకపోతే రుణాలు రావాలనే విమర్శలు కూడా ఉన్నాయి. ఇది రాజకీయంగా చేస్తున్న ప్రచారం. కానీ ఈ మిషన్‌లో రాజకీయాలకు చోటు లేదని నిషద్ నొక్కిచెప్పారు. ఇది పూర్తిగా లౌకిక స్వభావం కలిగి ఉందన్నారు. 'అయితే మా అతిపెద్ద సవాలు ఏమిటంటే జీవనోపాధి పథకాలను చేపట్టడానికి, సొంత వ్యాపారాలను ప్రారంభించడానికి ఎక్కువ మంది మహిళలను ప్రేరేపించడం మా లక్ష్యం. దీనిని వార్షిక ప్రచారంగా మార్చడం, కొత్త విషయాలను పరిచయం చేయడం' అని వారు చెప్పారు.

- సలీమ



వయసు కేవలం ఒక సంఖ్య

అలప్పుజా జిల్లాలో 100 ఏండ్ల రహెల్ రోహేకే స్కూల్ ప్రోగ్రామ్‌తో బాల్యంలోకి తిరిగి వచ్చింది. వృద్ధాప్య బలహీనతలు, నొప్పులను మరచిపోయి ఇతరుల సహాయంతో పాఠశాల మెట్లు ఎక్కింది. తరగతి గదిలో ఆమె మళ్ళీ ఒక పిల్లగా మారి ఆసక్తిగా అన్నీ నేర్చు కుంటుంది. మన ప్పడంలో కాంచనా (77), తంగం (73) తమ కుమార్తెలతో కలిసి తరగతులకు వెళుతున్నారు. 'నేను ఏడవ తరగతి వరకు మాత్రమే పూర్తి చేసాను. ఇప్పుడు మరోసారి విద్యార్థిగా తిరిగి పాఠశా లకు రావడం చాలా బాగుంది. నాకు సొంత వ్యా పారం లేనప్పటికీ నేను అయల్కూటంలో భాగంగా ఉన్నాను. కుదుంబశ్రీ గురించి మరింత తెలుసుకో వాలని, నా జీవితాన్ని మార్చుకోవాలని ఆశిస్తున్నాను' అని కంచనా చెప్పారు. త్రిస్సూర్ జిల్లా లోని పోయా పంచాయతీలో 84 ఏండ్ల అమ్మిని తన జీవితంలో మొదటిసారి పాఠశాలకు హాజర య్యారు. ఆమె పూతతి సారావతి విద్యాలయలో బ్యాక్ టు స్కూల్ క్యాంపెయిన్ తరగతులకు వెళ్లారు. ఆమెకు అధికారిక విద్య లేకపోయినప్పటికీ ఇక్కడ చాలా నేర్చుకుంటున్నానని చెప్పారు. ఆమె చాలా ఏండ్లుగా వ్యవసాయ కార్మికురాలు.



ఈఎస్ఐలో మరో కుంభకోణం..?

(మొదటిపేజీ తరువాయి)

మారుమూల ప్రాంతాలకు బదిలీ చేస్తామని ఒత్తిడి తెస్తున్నట్టు సిబ్బంది ఆవేదన చెందుతున్నారు. డిస్పెన్సరీల రికార్డులు ఏసీబీ వద్ద ఉంటే వాటిని తెప్పించుకుని మరీ రాసి పంపాలని అధికారులు ఒత్తిడి పెంచుతున్నారనీ, తమకు సంబంధం లేని దాని గురించి ఏసీబీకి రాసి, రికార్డులు తెప్పించుకుని, సంతకాలు చేసి తామెందుకు ఇరుక్కోవాలని? ఐఎంఓలు వాపోతున్నారు.

నీరుగారుతున్న డాక్టర్లు

కార్మికులకు, ఇన్సూర్డ్ పర్సన్స్ కు వైద్య సేవలందించి ధైర్యం చెప్పాల్సిన డాక్టర్లు ఆ శాఖలో నెలకొన్న పరిస్థితిలో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఈ పరిస్థితి నుంచి తమను గట్టెక్కించేదెవరు? ఆదుకునేది ఎవరు? అని ఎదురుచూసే పరిస్థితులు నెలకొన్నాయి. సంబంధిత కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి జోక్యం చేసుకుంటే తప్ప సిబ్బంది ఆవేదన తీరేలాగా లేదు.

స్కామ్‌ను అడ్డుకోండి

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ.. తెలంగాణ ఈఎస్ఐ డైరెక్టరేట్‌లో మందులు, ల్యాబ్ కిట్స్ కొనుగోళ్లలో జరిగిన రూ. వందలకోట్ల కుంభకోణంపై విచారణ సందర్భంగానే టెలి మెడిసిన్ పేరుతో భారీ స్కాం జరుగుతోందని ఫిర్యాదు చేసినప్పటికీ అవినీతి నిరోధక శాఖ పెడచెవిన పెట్టిందన్నారు. టెలి మెడిసిన్, ఈసీజీల పేరుతో ఎలాంటి పనులు చేయకపోయినా రెండు కంపెనీలు (నానో రే మెడికల్ టెక్నాలజీ ప్రయివేట్ లిమిటెడ్, వీఆర్ టెలి హెల్త్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్) సేవలు అందించామని కోట్లాది రూపాయల నేరం చేశాయన్నారు. నానో రే సంస్థకు చాటుమాటుగా గతేడాది ఐఎంఎస్ డైరెక్టరేట్ రూ. 10 కోట్లు చెల్లించిందని తెలిపారు. అలాగే వీఆర్ టెలి హెల్త్ సర్వీసెస్‌కు మరో రూ.10 కోట్లు చెల్లించేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తూ సంతకాలు చేయాలని ఈఎస్ఐ డిస్పెన్సరీ ఇన్‌చార్జి, మెడికల్ ఆఫీసర్ (ఐఎంఓ)లపై ఒత్తిడి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. వీఆర్ టెలిహెల్త్‌కు చెల్లింపుల కోసం సంతకాలు చేయాలని ఓ ఐఏఎస్ అధికారిణి అండదండలతో ఈఎస్ఐ జాయింట్ డైరెక్టర్ హోదా కలిగిన వ్యక్తి, ఒక ఈఎస్ఐ ఆస్పత్రి సూపరింటెండెంట్ ఈ స్కామ్‌ను ముందుండి నడిపిస్తున్నారని ఆరోపించారు. టెలిమెడిసిన్ పేరుతో కోట్లాది రూపాయలు చెల్లింపులతో పాటు ఈఎస్ఐ, స్కామ్‌కు పాల్పడిన డ్రగ్ కంపెనీలకు కూడా చెల్లింపులు చేయడానికి ఈ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. ఈ స్కాంపై వెంటనే విచారణ జరపాలని, అక్రమ చెల్లింపులకు పాల్పడిన అధికారులను సస్పెండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ ముషీరాబాద్ నాయకులు దశరథ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మోడీది మొసలి కన్నీరు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మాదిగల విశ్వరూప మహాసభకు హాజరైన ప్రధాని మోడీ మాదిగల పట్ల మొసలి కన్నీరు పెట్టాడు. పదేండ్లుగా దేశంలో అధికారంలో ఉండి, పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకుండా మాదిగల ఓట్ల కోసం కమిటీ వేస్తానని కొత్తనాటకానికి తెరలేపారు'అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్ వెస్లీ, టి స్కైలాబ్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. మాదిగలను మనువాదం వైపు నడిపించటానికి మందకృష్ణ మాదిగను పావుగావాడుకోనున్నదని తెలిపారు. మోడీ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కార్పొరేట్లకు కట్టబెడుతున్నదనీ, ప్రయివేట్ పరిశ్రమల్లో రిజర్వేషన్లు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్న రిజర్వేషన్లకే విఘాతం కలిగిస్తున్నదని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపైన 300 రెట్లు దాడులు పెరిగాయని తెలిపారు. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని నీరుగారుస్తున్నదని పేర్కొన్నారు. దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించకుండా ప్రణాళికా సంఘాన్ని ప్రయోగించిందని తెలిపారు. పదేండ్ల కాలంలో వర్గీకరణ గురించి మోడీ పల్లెత్తు మాట మాట్లాడలేదని గుర్తు చేశారు. మోడీ దగ్గర మాదిగల ఆత్మగౌరవాన్ని మంద కృష్ణ తాకట్టు పెట్టటం విచారకరమని తెలిపారు.

కుట్రలతో గెలిచేందుకు బీఆర్ఎస్ యత్నం

(మొదటిపేజీ తరువాయి)

కనిపించిన వారిపై దాడులు చేస్తారు. అసెంబ్లీలో కూడా గువ్వల బాలరాజు ప్రవర్తన అందరూ చూశారు. జెడ్పీ సమావేశంలో మక్తల్ ఎమ్మెల్యేపై దాడి చేశారు. గువ్వల బాలరాజు డబ్బులు పంచుతున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసులకు చెప్తే మా వారిపైనే కేసులు పెట్టారని రేవంత్ తెలిపారు. "గువ్వల బాలరాజుపై దాడి అనేది అంతా డ్రామా. ప్రశాంత్ కిషోర్ వ్యూహకర్తగా ఉన్న రాష్ట్రాల్లో ఇలాంటి కుట్రలు సాధారణం. రాజకీయ లబ్ది కోసమే ఇలాంటి ఘటనలు. ఏపీలో కోడికత్తి ఘటన, బెంగాల్‌లో మమతా బెనర్జీ కాలి గాయం. ఘటనలే ఇందుకు ఉదాహరణ. కొత్త ప్రభాకర్‌రెడ్డి, గువ్వలపై దాడి ఘటనలు కుట్రలో భాగమే. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన నిందితుడిని ఇప్పటివరకు మీడియాకు ఎందుకు చూపలేదు. కొత్త ప్రభాకర్‌రెడ్డి దాడి ఘటన విచారణ వివరాలు బయటపెట్టాలి. ఇప్పటివరకు నిందితుడు రాజు రిమాండ్ రిపోర్టు బయటపెట్టలేదు." అని రేవంత్ రెడ్డి విమర్శించారు. గాయపడ్డ ప్రభాకర్ రెడ్డి నడుస్తుంటే.. మంత్రి హరీష్ పరుగెత్తి సురభి డ్రామాను మించి నాటకాలాడారని విమర్శించారు.ఈ దాడి వెనక కాంగ్రెస్ ఉందని కేసీఆర్ కుటుంబమంతా ప్రచారం చేసింది...కానీ దాడిలో కుట్ర కోణం లేదని పోలీసులే చెప్పారన్నారు. హరీష్ రావుకు... దాడికి పాల్పడ్డ యువకుడి ఫోన్ సంభాషణ ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. హరీష్ అనుచరులు, రాజుకు మధ్య ఫోన్ సంభాషణ ఏమైనా ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు.. మరో 15 రోజుల్లో ఇంకో మూడు ఘటనలు జరుగుతాయి అని కేటీఆర్ చేసిన ప్రకటనపై ఎన్నికల అధికారులు ఎందుకు సుమోటోగా కేసు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కర్ణాటక నుంచి కూలి మనుషులను తెచ్చి కాంగ్రెస్‌పై దుష్ప్రచారం చేస్తే ప్రజలు తిప్పికొట్టారని చెప్పారు. గువ్వల బాలరాజును పరామర్శ పేరుతో డ్రామారావు మరో నాటకానికి తెర తీశారు. కర్నాటక మాజీ సీఎం కుమారస్వామి ప్రెస్‌మీట్‌ను తెలంగాణలో ప్రసారం చేయాలని మంత్రి హరీష్ ఛానళ్లకు ఫోన్‌లు చేశారు. ఆ రాష్ట్ర రాజకీయాలను ఈ రాష్ట్రంలో ప్రసారం చేయాలని చెప్పడంలో ఆంతర్యం ఏంటి? బీజేపీతో పొత్తులో ఉన్న కుమారస్వామి ప్రెస్‌మీట్ మంత్రి హరీష్ సమన్వయం చేయడం ఏంటి?" అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను బద్నాం చేయాలని ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మాదిగలను మోసం చేసిన మోడీ

మాదిగలను మరోసారి మోడీ మోసం చేశారు. ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన కమిటీలు ఎప్పుడో నివేదిక ఇచ్చాయి. ఇప్పుడు పార్లమెంటులో బీజేపీ ప్రభుత్వం బిల్లు పెడితే సరిపోతుంది. అందుకే డిసెంబర్ 4 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెడితే కాంగ్రెస్ బేషరతుగా మద్దతిస్తుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

17న తెలంగాణకు రాహుల్..



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఆరు రోజులపాటు రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగానే ఆయన టూర్ ఖరారైనట్లు తెలుస్తున్నది. రాహుల్ 23 వరకు ఇక్కడే ఉండనున్నట్లు సమాచారం. 17న పాలకుర్తి, వరంగల్, భువనగిరిలో కాంగ్రెస్ నిర్వహించే సభల్లో పాల్గొంటారు. అక్కడి నుంచి వరుసగా ఆరు రోజుల పాటు సభల్లో పాల్గొననున్నారు.ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ప్రతీ నియోజకవర్గం లోనూ పార్టీకి చెందిన అగ్రనేతల పర్యటనలు ఉండేలా కాంగ్రెస్ కసరత్తులు చేస్తున్నది. ఈ క్రమంలోనే ఒకే రోజు కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సమావేశాలు ఉండేలా ప్లాన్ చేస్తున్నది.

కాంగ్రెస్ వస్తే ఆగమాగమే

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొని మాట్లాడారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడులో నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. వ్యవసాయం గురించి రాహుల్ గాంధీకి ఏం తెలుసని, గోల్‌మాల్ మాటలతో కాంగ్రెస్ నాయకులు.. మిమ్మల్ని బురిడీ కొట్టించాలని చూస్తున్నారని, ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. రాహుల్ గాంధీ, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి.. ధరణిని తీసి బంగాళా ఖాతంలో వేస్తామని బహటంగానే ప్రకటిస్తున్నారని, ధరణిని రద్దు చేస్తే దళారుల, పైరవీదారుల, లంచాల రాజ్యం వస్తుందని, ప్రజలందరూ ఏది కావాలో తేల్చుకోవాలని సూచించారు. రైతుల కష్టాలు తెలిసిన తాను రాష్ట్రంలో 24 గంటల పాటు కరెంటు ఇస్తుంటే.. కాంగ్రెస్ వాళ్ళు ఐదు గంటలు చాలు.. మూడు గంటలు చాలు.. అంటూ మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శమన్నారు. అవగాహన లేని కాంగ్రెస్ వల్ల ఈ రాష్ట్రానికి మేలు కంటే కీడే ఎక్కువ జరుగుతుందని, కాంగ్రెస్ అధికారం కోసం తహతహలాడుతుందని, కాంగ్రెస్ వస్తే ప్రజా క్షేమాన్ని విస్మరిస్తారని ఆరోపించారు. గోదావరి వరదల వల్ల మన్య ప్రాంతం అతలాకుతలమవుతుందని., దీనిపై కరకట్ట నిర్మాణానికి రూ.2500 కోట్లతో ప్రతిపాదన తయారు చేశామని, అధ్యయనం జరుగుతుందని, మళ్లీ ఎన్నికల్లో గెలిచి కరకట్ట నిర్మాణాన్ని చేపడతామని, తానే స్వయంగా శంకుస్థాపన చేస్తానని ప్రకటించారు. పినపాక నియోజవర్గంలో రేగా కాంతారావును, భద్రాచలంలో తెల్లం వెంకటరావు, అశ్వారావుపేటలో మెచ్చా వెంకటేశ్వరరావును గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపెడతానని తెలిపారు. సభల్లో ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీలు నామా నాగేశ్వరరావు, మాలోతు కవిత, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఇన్‌చార్జి కోనేరు సత్యనారాయణ, దిండిగల రాజేందర్, జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఆరునూరైనా... గెలుపు తథ్యం

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో నిర్వహించిన సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. ప్రజలు మా వైపే ఉన్నారని, ఆరునూరైనా గెలుపు తథ్యమని.. కిందటి సారి కన్నా ఎక్కువ సీట్లలో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దామని, ఏటా 3 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించగలిగామని తెలిపారు. తలసరి ఆదాయ సాధనలో నెంబర్ వన్‌గా నిలబెట్టామన్నారు.

గులాబీ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం.. తద్వారా ప్రజల ఆకాంక్షలు నేరవేర్చడం కోసమని, ఈ పదేండ్లలో కృష్ణ, గోదావరి నదులపై ప్రాజెక్టులు నిర్మించుకున్నామని తెలిపారు. ఇంటింటా తాగు నీటిని సరఫరా చేస్తున్నామని, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులతో ప్రతి ఎకరానికి సాగు నీరు అందించామన్నారు. జిల్లాకు ఆనుకొని రెండు నదులున్నా గత కాంగ్రెస్ ముఖ్యమంత్రులు మంచినీళ్లు ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. ధరణి లేకపోతే రైతు బంధు, రైతు బీమా, బ్యాంకుల్లో అప్పు ఎట్లొస్తది అంటూ ప్రశ్నించారు. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కరెంట్ లేదని, ఒక్క తెలంగాణలోనే 24 గంటల కరెంట్ ఇస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల్లో ఏ పార్టీ ఏంటో.. దాని వైఖరేంటో తెల్సుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ పార్టీ నుంచి నిలబడే అభ్యర్థి చిత్తశుద్ధి ఏంటో పరిశీలించి ఓటు వేయాలని సూచించారు. అభివృద్ధిపై ఊర్లల్లో.. బస్తీల్లో చర్చ పెట్టాలని, నిజనిజాలపై నిగ్గు తేల్చాలని, అప్పుడే పరిణితి చెందిన ప్రజాస్వామ్య వ్యవస్థ నిలబడుతూ ప్రజలు గెలుస్తారని తెలిపారు. మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సభలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోతు కవిత, బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి, వీ.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపసంహరణకు రేపటి వరకు గడువు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌లో భాగంగా ఇప్పటికే నామినేషన్ల దాఖలు ముగిసిన విషయం తెలిసిందే. సోమవారం స్థానికంగా ఎక్కడిక్కడ రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల పరిశీలనను పూర్తిచేశారు. కొందరు అభ్యర్థులు నామినేషన్ పత్రాల్లో ఖాళీలు వదలడంతో వారికి సమాచారం ఇచ్చి, వాటిని భర్తీ చేయాలని కోరారు. మొత్తం 119 నియోజకవర్గాల్లో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసింది. దీనితో బుధవారం మధ్యాహ్నం 3 గంటలలోపు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. దీనితో రాజకీయపార్టీల్లో బుజ్జగింపుల పర్వం ప్రారంభమైంది. ఆయా పార్టీల్లో రెబల్ అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన వారిని ఉపసంహరించుకోవాలని ఆయా పార్టీల అధిష్టానాలు విజ్ఞప్తులు చేస్తున్నాయి. పార్టీల తరపున బీ ఫారమ్ తీసుకున్న అధికారిక అభ్యర్థులు కూడా తమ విజయానికి ఆటంకం కలుగుతుందని భావించే అభ్యర్థులను బుజ్జగించేపనిలో పడ్డారు. మరికొందరు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా ఓట్లను చీల్చే అవకాశం ఉండటంతో కుల సమీకరణాలు, ఇతరత్రా అంశాలపై దృష్టిపెట్టి, సాధ్యమైనంత తక్కువ మంది పోటీలో ఉండేలా ప్రధాన పార్టీల అభ్యర్థులు వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నారు. మొత్తం 119 నియోజకవర్గాల్లో 4,798 నామినేషన్‌లు దాఖలైన విషయం తెలిసిందే. నామినేషన్ల ఉపసంహరణ తర్వాతే ఏ నియోజకవర్గంలో ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉంటారో స్పష్టంగా తేలనుంది. అలాగే ఈనెల 30న పోలింగ్, డిసెంబర్ 3వ తేదీ ఫలితాలు వెల్లడవుతాయి.

ఆర్థిక నేరస్థులకు సంకెళ్లు వేయొద్దు

(మొదటిపేజీ తరువాయి)

15 రోజులకు మించి పోలీసు కస్టడీలో ఉంచినప్పుడు సంబంధించిన మార్పులను సూచించింది.

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్(సీఆర్పీసీ) బ్రిటిష్ కాలంనాటిదని, దానిని అనుసరించే అవసరంలేదని పేర్కొంది. మూడు ప్రతిపాదిత చట్టాలు క్రిమినల్ ప్రొసీజర్ యాక్ట్(సీఆర్పీసీ)-1898, ఇండియన్ పీనల్ కోడ్(ఐపీఎస్)-1860, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్(ఐఈఏ)-1872ల స్థానంలో తెచ్చిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్-2023), భారతీయ సాక్ష్య అధినియం (బీఎస్ఏ-2023) బిల్లులతో పాటు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్-2023) బిల్లును ఆగస్టు 11న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బీఎన్ఎస్ఎస్ క్లాజ్ 43(3)లో పేర్కొన్న విధంగా, తీవ్రమైన నేరాలకు పాల్పడిన వ్యక్తులు తప్పించుకోకుండా పోలీసు అధికారులు, సిబ్బంది విధించే శిక్షలకు పరిమితి విధించింది. అయితే 'ఆర్థిక నేరాలను' ఈ కేటగిరీలో చేర్చకూడదని కమిటీ అభిప్రాయపడింది.

ఎందుకంటే ఆర్థికనేరాల్లో అనేక రకాలుంటాయి. చిన్న నుంచి పెద్ద స్థాయి వరకు అన్ని నేరాలకు చేతికి సంకెళ్లు వేయడం సరికాదని కమిటీ అభిప్రాయపడింది. 'ఆర్థిక నేరాలు' అనే పదాన్ని తొలగించడానికి క్లాజ్ 43(3)ని సవరించవచ్చని ప్యానెల్ సూచించింది. ఆ క్లాజ్ ప్రకారం.. పోలీసు అధికారి నేర స్థాయినిబట్టి కస్టడీ నుంచి మాటిమాటికి తప్పించుకుంటున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో చేతికి సంకెళ్ళు ఉపయోగించవచ్చు అని పేర్కొంది.

వ్యవస్థీకృత నేరం, ఉగ్రవాద చర్య, మాదకద్రవ్యాలకు సంబంధించిన నేరం లేదా అక్రమంగా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని కలిగి ఉండటం, హత్య, లైంగికదాడి, యాసిడ్ దాడి, నకిలీ నాణాలు, ఫేక్ కరెన్సీ నోట్లతో పట్టుబడటం, మానవ అక్రమ రవాణా, పిల్లలపై లైంగిక నేరాలు ఇలాంటివాటికి పాల్పడేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని పేర్కొంది.

ఈ క్లాజ్ వివరణలో మరింత స్పష్టత ఇవ్వడానికి తగిన సవరణను తీసుకురావాలని కమిటీ సిఫార్సు చేసింది. బీఎన్ఎస్ఎస్ క్లాజ్ 482లో, 'నిందితుడు మొదటి 15 రోజులకు మించి పోలీసు కస్టడీకి అవసరం కావచ్చు' అనే పదాలను కూడా కమిషన్ జోడించింది. ప్రస్తుత కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సీఆర్పీసీ) ప్రకారం, విచారణ సందర్భంగా నిందితుడిని గరిష్టంగా 15 రోజుల వరకు మాత్రమే పోలీసు కస్టడీ కోరవచ్చు. పార్లమెంటరీ ప్యానెల్ నివేదికలను శుక్రవారం రాజ్యసభకు సమర్పించింది.



మార్క్సిస్టులే 'మార్గ' నిర్దేశకులు



ఖమ్మం జిల్లా ప్రగతికి కమ్యూనిస్టులే మూలం.. భద్రాద్రి కరకట్టల నిర్మాణానికీ వారిది అలుపెరుగని పోరాటం.. పేర్లు, డిజైన్లు మారినా ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటి కష్టాలు తీర్చాలనే తలంపు.. నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ నేడు 'సీతారామ' అనిపించు కుంటున్నా.. నాడు 'దుమ్ముగూడెం' ప్రాజెక్టు బీజం.. అడవి బిడ్డల కోసం ఆరాటం.. తునికాకు పోరాటాలు, 1/70 చట్టాలు, పోడు పట్టాలు.. 'మిషన్ భగీరథ' కంటే 30 ఏండ్ల ముందే మార్క్సిస్టులు తెచ్చిన 'బోడేపూడి సుజల స్రవంతి పథకం'.. ఇలా ఒక్కటా రెండా.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అనేకం.. కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉన్న కారణంగా ప్రజలకు అందిన ప్రతిఫలాలు. అందుకే కమ్యూనిస్టులు లేని చట్టసభలు దేవుడు లేని దేవాలయాలయ్యాయి.

ప్రగతి సాధనలో ఎప్పుడూ ఆదర్శమే..!

- 'దుమ్ముగూడెం' నీటి కోసం ప్రజా ఉద్యమం
- సాగర్ ఆయకట్టు స్థిరీకరణకు బీజం
- బోడేపూడి సుజల స్రవంతితో తీరిన దాహం

అడవిబిడ్డల కోసం ఆరాటం.. కులవివక్షపై పోరాటం చట్టసభల్లో ప్రజావాణి వినిపించేది కమ్యూనిస్టులే

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం నగరంలో రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం, ప్రణాళికాబద్ధంగా పట్టణాన్ని రూపుదిద్దడంలో కమ్యూనిస్టుల పాత్ర ఎనలేనిది. ఖమ్మం మున్సిపల్ చైర్మెన్‌గా 30 ఏండ్లపాటు పనిచేసిన చిర్రావూరి లక్ష్మీనర్సయ్య, ఆ తర్వాత అఫ్రోజ్‌సమీనా హయాంలో నగరం అభివృద్ధి బాటలో పయనించింది. ఖమ్మం టూటౌన్ ప్రాంత అభివృద్ధిలో నాడు ఖానాపురం పంచాయతీ సర్పంచ్‌గా బుగ్గవీటి సరళ ప్రశంసలు అందుకున్నారు. 2004లో ఖమ్మం అసెంబ్లీ స్థానం నుంచి ఎన్నికైన, ప్రస్తుత పాలేరు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, అంతకుముందు మంచికంటి రాంకిషన్‌రావు, సీపీఐ నాయకులు నల్లమల గిరిప్రసాద్, మహ్మద్ రజబ అలీ, పువ్వాడ నాగేశ్వరరావు ఎమ్మెల్యే లుగా ఖమ్మానికి ఓ రూపం తీసు కొచ్చారు. నేడు ఆ మూలాల ఆధారం గానే ఏ అభివృద్ధి అయినా కొనసాగు తోంది. చివరి మజిలీ కాల్వొడ్డు వైకుంఠధా మానికి సైతం తమ్మినేని ఎంపీగా ఉన్నప్పుడే ఓ రూపం వచ్చింది. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ తరలకుండా కమ్యూనిస్టులు క్రియాశీలక పాత్ర పోషించారు.



దుమ్ముగూడెం టూ సీతారామ

ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు పొరుగున ఉన్న మహబూబాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు నేడు నిర్మిస్తున్న సీతారామ ఎత్తిపోతల పథకం కమ్యూనిస్టుల పోరాట ఫలితం. 2004లో తమ్మినేని వీరభద్రం ఖమ్మం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం 2,662 కి.మీటర్ల, వంద రోజులపాటు పాదయాత్ర చేశారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిపై చట్టసభల్లో ఒత్తిడి తీసుకొచ్చారు. ఫలితంగా వైఎస్ఆర్ దుమ్ముగూడెం నిర్మాణానికి ముందుకొచ్చారు. ఆ తర్వాత నిధుల కేటాయింపుల్లో జాప్యం చోటుచేసు కోవడంతో తమ్మినేని అసెంబ్లీలో గళం విప్పారు. ఈ నేపథ్యంలో నాటి ప్రభుత్వం రూ.600 కోట్లు కేటాయించింది. ఆ తర్వాత డిజైన్లు, పేర్లు మారుతూ ఈ ప్రాజెక్టు ప్రస్తుతం సీతారామ ఎత్తిపోతల పథకంగా రూపుదిద్దుకుంది. కృష్ణా గోదావరి జలాల అనుసంధానంతో సాగర్ జలాల స్థిరీకరణ కోసం చేపట్టిన ఈ ఎత్తిపోతల పథకానికి మూలం సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు, ఎంపీలు చట్టసభల్లో చేసిన పోరాటాలే..

బోడేపూడి సుజల స్రవంతి



తాగునీటి అవసరాల కోసం నేటి ప్రభుత్వం రూ.4వేల కోట్లకు పైగా ఖర్చు చేసి చేపట్టిన మిషన్ భగీరథ కంటే ముందే సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు ముందుచూపుతో వ్యవహరించారు. మధిర, వైరా నియోజకవర్గాల్లోని ప్రజల దాహార్తిని తీర్చేందుకు నాటి మధిర ఎమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వరరావు 1993లోనే వైరా రిజర్వాయర్ ఆధారంగా సమగ్రమైన ప్రణాళికతో మంచినీటి పథకానికి శ్రీకారం చుట్టారు. అకుంఠిత దీక్షతో పోరాడి సాధించారు. అందుకే ప్రభుత్వ ప్రభుత్వమే స్వయంగా ఈ పథకానికి "బోడేపూడి సుజల స్రవంతి"గా నామకరణం చేసింది. నేటికీ ఈ నియోజకవర్గాల్లోని వందకు పైగా గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చడంలో ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతోంది. సాగర్ జలాలు చివరి భూములకు చేర్చడంలోనూ సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలు బోడేపూడి వెంకటేశ్వర రావు, కట్టా వెంకటనర్సయ్య కృషి అనిర్వచనీయం.

అడవి బిడ్డల కోసం చట్టసభల్లో గళం

అడవి బిడ్డల కోసం పోరాటం సాగించటంతోపాటు చట్టసభల్లో గళం విప్పడం ద్వారా సీపీఐ(ఎం)కు చెందిన భద్రాచలం ఎమ్మెల్యేలు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యతో పాటు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథాకు చెందిన గుమ్మడి నర్సయ్య ప్రధాన భూమిక వహించి గిరిజనాభివృద్ధికి కృషి చేశారు. 1996లో ఖమ్మం పార్లమెంట్ స్థానానికి ఎన్నికైన తమ్మినేని వీరభద్రం, రాజ్యసభ్యులు వై.రాధాకృష్ణమూర్తి, ఆ తర్వాత 2004లో పార్లమెంట్‌కు ఎన్నికైన సీపీఐ(ఎం) నేత మిడియం బాబూరావు తునికాకు ధర, గిరిజన ఉత్పత్తులకు ప్రాధాన్యం, గిరిజనుల హక్కులు, అడవి బిడ్డల హక్కుల కోసం విశేషంగా కృషి చేశారు. ఫలితంగానే 1/70, వాల్టా, పీసా వంటి చట్టాలు, జీవో 4 వంటివెన్నో వెలుగులోకి వచ్చి అడవిబిడ్డలకు ఉద్యోగ నియామకాల్లో సముచిత ప్రాధాన్యం లభిస్తోంది. వైఎస్ఆర్ హయాంలో పోడు హక్కు పట్టాలు సైతం ఇప్పించారు. ఇల్లెందు, బూర్గంపాడు (నేడు పినపాక), భద్రాచలం, ఇటు వైరా తదితర ఎస్టీ నియోజకవర్గాల్లో ఈ రోజు అడవిబిడ్డలు అంతోఇంతో స్వేచ్ఛాగాలులు పీల్చుతున్నారంటే చట్టసభల్లో కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు, ఎంపీల పోరాట ఫలితమే. నేడు చట్టసభల్లో లేనప్పటికీ కేసీఆర్‌పై ఒత్తిడి తెచ్చి 4.50 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఇప్పించడంలోనూ కమ్యూనిస్టులే కీలక భూమిక పోషించారనే విషయాన్ని గుర్తించాలి. ఈ ప్రగతి ధార కొనసాగాలంటే కమ్యూనిస్టులను చట్టసభలకు పంపాలి.

సామాజిక తెలంగాణ కోసం

కుల, మత అంతరాలులేని సామాజిక తెలంగాణ సాధనే ధ్యేయంగా కమ్యూనిస్టులు పోరాటం సాగిస్తున్నారు. తెలంగాణ తొలి శాసనసభలో సున్నం రాజయ్య వంటి కమ్యూనిస్టు యోధుడు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తమ్మినేని వీరభద్రం సామాజిక న్యాయం కోసం 2016లో 9 మంది సభ్యులతో దాదాపు ఐదునెలల పాటు రాష్ట్రవ్యాప్తంగా మహాజన పాదయాత్ర చేపట్టారు. సామాజిక న్యాయం కోసం రాజయ్య అసెంబ్లీలో గళం విప్పారు. 2018 తర్వాత ఒక్క కమ్యూనిస్టు సభ్యుడు కూడా శాసనసభలో లేని ఫలితంగా పీడిత తాడిత ప్రజల పక్షాన గళం విప్పేవారే కరువయ్యారు. అందుకే కమ్యూనిస్టులను ప్రజల పక్షాన చట్టసభలకు పంపించాలి.

భువనగిరిలో సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నర్సింహకు సంపూర్ణ మద్దతు

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ - భువనగిరి

నవంబర్ 30న జరిగే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న కొండమడుగు నర్సింహకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక, సామాజిక అసమానతలు భారీగా పెరిగిపోతున్న క్రమంలో, వాటి నివారణకు కృషి చేస్తున్న నర్సింహ సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీలో ఉన్నారన్నారు. తాను ఎమ్మెల్సీగా ఎన్నికైన నాటి నుంచి ఆర్థిక, సామాజిక అసమానతలు తొలగిపోవాలని, ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందాలని కృషి చేస్తున్నానన్నారు. కొండమడుగు నర్సింహ అదే లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు. అందువల్లనే ఆయనకు తన సంపూర్ణ మద్దతు తెలుపుతూ, భువనగిరి నియోజకవర్గ ప్రజలు ఓటు వేసి నర్సింహను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దారుణంగా దెబ్బతీస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల ప్రభుత్వాలకు కూడా ఎలాంటి ప్రయోజనమూ లేదన్నారు. ఈ పథకంలో ఉద్యోగుల వాటా, ప్రభుత్వ వాటా డబ్బు మొత్తాన్ని పెట్టుబడిదారులకు అప్పనంగా అర్పించడమే కన్పిస్తోందన్నారు. కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని నికరంగా వ్యతిరేకించినవని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, నాయకులు దాసరి పాండు, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, వడ్డబోయిన వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు పాల్గొన్నారు.

విజయుడి నామినేషన్ పెండింగ్‌లో పెట్టండి : కాంగ్రెస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అలంపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడు సమర్పించిన నామినేషన్ ను పెండింగ్‌లో పెట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘాన్ని కోరింది. ఈ మేరకు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ ఒక ప్రకటన విడుదల చేశారు. విజయుడు పుల్లూరు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న విజయుడు రాజీనామా చేసినట్టు గాని, రాజీనామా ఆమోదం పొందినట్టు గాని సమాచారం లేదని తెలిపారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంపత్ కుమార్ అభ్యంతరం వ్యక్తం చేసినట్టు గుర్తుచేశారు. విజయుడు నామినేషన్ విషయంపై తాము ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. విజయుడుపై పూర్తి సమాచారం వచ్చే వరకు ఆ నామినేషన్‌ను పెండింగ్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు.



నేను మీవాడిని.. నన్ను గెలిపించండి..

ప్రజల పక్షం పోరాడే కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపండి .... జూలకంటి విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మిర్యాలగూడ :మిర్యాలగూడలో 45 సంవత్సరాలుగా నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నాను.. నేను మీ వాడిని.. నేను లోకల్.. నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపించండి.. చట్టసభల్లో కమ్యూనిస్టులు ఉంటేనే ప్రజాపక్షం ఉంటుంది.. అని సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి విస్తృత ప్రచారం చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంపు, ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో వాకర్స్‌ను, ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులను, రైతు బజార్‌లో కూరగాయలు, పండ్లు, నిత్యావసర వస్తువులు అమ్మే వారిని కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోసం పోరాడే కమ్యూనిస్టు నాయకులు అసెంబ్లీకి వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. తనను గెలిపిస్తే ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. మీ వాడిగా నన్ను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరుశురాములు, వధూద్, పల్లా బిక్షం, దేవయ్య, శివ, రామారావు పాల్గొన్నారు.

మల్లారెడ్డి మూడు కాలేజీల 'ఇంటర్' చదువు

అఫిడవిట్‌పై అభ్యంతరం • మేడ్చల్ ఆర్వోకు ఫిర్యాదు

నవతెలంగాణ-హైదరాబాద్

కార్మిక శాఖ మంత్రి, బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి అఫిడవిట్‌పై అభ్యంతరం వ్యక్తమైంది. ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్‌పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం రాంపల్లి దాయార గ్రామ నివాసి కందాడి అంజిరెడ్డి సోమవారం మేడ్చల్ ఆర్వో రాజేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. 2014లో మల్లారెడ్డి ఎంపీగా పోటీ చేసిన సమయంలో సమర్పించిన అఫిడవిట్‌లో తన ఇంటర్ విద్యాభ్యాసం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్యాట్నీలో 1973 పూర్తి చేసినట్టు తెలిపారు. 2018లో మేడ్చల్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ఇంటర్ విద్యాభ్యాసం వెస్లీ కాలేజ్, సికింద్రాబాద్ 1973లో పూర్తి చేసినట్టు పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం అంటే 2023 జనరల్ ఎన్నికల్లో మాత్రం రాఘవ లక్ష్మీదేవి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1973లో ఇంటర్ విద్య పూర్తి చేసినట్టు పేర్కొన్నారు.

ఒకే సంవత్సరంలో మూడు కాలేజీల్లో మంత్రి మల్లారెడ్డి ఇంటర్ విద్యాభ్యాసం ఎలా పూర్తి చేశారో అర్థం కావడం లేదని, ఆ అఫిడవిట్ ఓటర్లను, అధికారులను తప్పుదోవ పట్టించేలా ఉందని, తిరస్కరించాలని రిటర్నింగ్ అధికారిని కందాడి అంజిరెడ్డి కోరారు. అలాగే, 2014లో ఎంపీగా పోటీ చేసిన సమయంలో తన వయసు 56 సంవత్సరాలుగా పేర్కొన్న మంత్రి మల్లారెడ్డి 2023లో మాత్రం తన వయసు 70 సంవత్సరాలుగా పేర్కొన్నారని.. అంటే 9 ఏండ్లలో మాల్లారెడ్డి వయసు 15 సంవత్సరాలు ఎలా పెరిగిందో అర్థం కావడం లేదని అంజిరెడ్డి ఎన్నికల అధికారికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలు కూడా తప్పుగానే ఇచ్చారని తెలిపారు.

పంచ్ తంత్రం!



మధ్యాహ్నమూ రోజుమటను బిర్యానీలు
మస్తుగా తీరైన మందు తోడ
సాయంత్రం రోజూ సమ్మగా విందుండు
మందు లోపల నంజుముక్కలుండు
తీరైన చేపలు పేరైన రొయ్యలు
పీతలుండును నాల్క ప్రీతి కొరకు
చికెను ముక్కలు లేకచిందేయగారాదు
లెగ్గు పీసుంటేనే పెగ్గు దిగును

తిండి లేకున్న ఎన్నికల తీపి ఏమి
మందు లేకున్నమాధుర్యమేమియుండు
అందరన్ని పార్టీల వారందజేస్తు
నాలుగు రోజులు నడిచేనునాటకాలు

- ఏనుగు నరసింహారెడ్డి

ఖరీదైన నియోజకవర్గాలు..!

పార్టీ, అభ్యర్థి ఎవరైనా డబ్బే ప్రాధాన్యం

- కోట్లు ఖర్చుపెట్టేందుకు వెనుకాడని నేతలు
- వార్డు మెంబర్ నుంచి రాష్ట్ర స్థాయి నేత వరకూ ముడుపులు
- చేరికలు, ప్రచారాలకు భారీగా ఖర్చు

ఎన్నికలు అంటేనే డబ్బు. నేడు రాజకీయాల్లో గెలుపోటములను ఈ డబ్బే తీవ్ర ప్రభావం చేస్తోంది. 'బ్యాలెట్ బాక్స్ నుంచి ప్రజా సేవకుడు ప్రజాప్రతినిధిగా వస్తాడని' అంబేద్కర్ చెప్పిన మాటలు కాస్తా పక్కకు పోయి 'డబ్బు సంచుల నుంచి ప్రజాప్రతినిధి వస్తాడు' అనేది ప్రచారంలోకి వచ్చింది. గతంలో హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో ఎంత ఖర్చు చేశారు అన్నది ఊహకు అందని విషయం. ప్రస్తున్న ఎన్నికల్లో కూడా కొన్ని నియోజకవర్గాలు ఖరీదైనవిగా మారాయి. కోట్లల్లో ఖర్చు చేసే పరిస్థితి నెలకొంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 'ఖరీదైన' నియోజకవర్గాలపై కథనం.



కొడంగల్, మహేశ్వరం, తాండూరు, శేరిలింగంపల్లిలో తీవ్ర పోటీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఆయా రాజకీయ పార్టీలు రూ.కోట్లు ఖర్చు చేయగల అభ్యర్థులను బరిలో దింపడంతో ఎన్నికలు చాలా ఖరీదైనవిగా మారాయి. ఒక్కో నియోజకవర్గంలో సుమారు రూ.100 కోట్లుకుపై మాటే ఖర్చు చేయడానికి అభ్యర్థులు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా అర్బన్ ప్రాంతమైన శేరిలింగంపల్లి, రాజేందర్‌నగర్, మహేశ్వరం, ఎల్‌బీనగర్, తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల్లో ఎన్నికల ఖర్చు కోట్లల్లో ఉండనుంది. డబ్బు ఎంత ఖర్చు అనేది కాదు.. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రచార కూలి నుంచి అగ్రనాయకత్వం వరకు ఎవరినీ వదలకుండా డబ్బులతో కొనుగోలు చేస్తున్నారు. కుల సంఘాలు మొదలుకుని, ప్రభుత్వ ఉద్యోగ సంఘాలతోనూ బేరసారాలు చేస్తున్నారు. అంగట్లో సరుకును కొనుగోలు చేసిన చందంగా వార్డు మెంబర్ల నుంచి రాష్ట్ర స్థాయి నేత వరకు రేటు కడుతున్నారు. మరోవైపు ఎన్నికల ప్రచారానికి పెరిగిన సాంకేతికను ఉపయోగించుకుంటున్నారు. డిజిటల్ మొబైల్స్ ద్వారా ప్రచారం మొదలు, ఇంటింటికీ కరపత్రం పంపిణీ చేసేందుకు కూలి వరకు డబ్బులు పే చేయాల్సిందే. ఒక పార్టీ అభ్యర్థి ప్రచార కూలికి రూ.500 ఇస్తే.. మరో పార్టీ అభ్యర్థి రూ. వెయ్యి ఇచ్చేందుకు కూడా వెనకాడటం లేదు.

తగ్గేదేలే...!

ఎన్నికల ఖర్చులో తగ్గేదేలేదని అభ్యర్థులు పోటీ పడి మరీ డబ్బులు కుమ్మరిస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సుమారు రూ.500 కోట్లు చేతులు మారనున్నట్టు తెలుస్తోంది. ఒక్కో అభ్యర్థి రూ.200 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధమైనట్టు ఆ పార్టీ శ్రేణులే చెబుతున్నారు. ఇంటింటికీ పార్టీ గుర్తును, మ్యానిఫెస్టోను ప్రచారం చేసే వ్యక్తికి ఇక్కడ రోజుకు రూ. 1500 నుంచి 2000 వరకు ఖర్చు చేస్తున్నారు. రాజేందర్‌నగర్ నియోజవర్గంలో సైతం ఇదే తంతు కొనసాగుతోంది. ఇక్కడ ఎన్నికల బరిలో నిలిచిన వారుసైతం రియల్ ఎస్టేట్ వ్యాపారులు కావడంతో ఎన్నికల సైతం వ్యాపారం మూడ్‌లో కొనసాగనున్నాయి.

మహేశ్వరం నియోజకవర్గం అర్బన్, సెమీ అర్బన్ ప్రాంతమైనప్పటికీ ఎన్నికల ఖర్చు అర్బన్ ప్రాంతాన్ని మించనుందని ఆయా పార్టీల శ్రేణులు చెబుతున్నాయి. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మంత్రి సబితాఇంద్రారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, బీజేపీ అభ్యర్థి శ్రీరాములు ముగ్గురి మధ్య తీవ్ర పోటీ ఉంది. ఎంతైనా ఖర్చు పెట్టేందుకు అభ్యర్థులు సిద్ధమయ్యారు. ఎక్కడికక్కడ లీడర్లను కొనుగోలు చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి మధ్య ప్రచారంలో కాసుల వర్షం కురుస్తోంది. కొండగల్ నియోజకవర్గంలో టీపీసీసీ రేవంత్‌రెడ్డి గెలుపు కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకం కావడంతో అక్కడ కూడా డబ్బు ప్రభావం తీవ్రంగా ఉండనుంది. రేవంత్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్ సైతం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఇక్కడ పోటాపోటీగా డబ్బు ఖర్చు చేస్తున్నారు.

సన్నగిల్లుతున్న సామాన్యుడి ఆశలు..

ప్రస్తుతం ఎన్నికల ఖర్చును చూసిన సామాన్యుడు ప్రజాప్రతినిధి కావాలన్న ఆశలు అవిరి అవుతున్నాయి. ఎన్నికల్లో వ్యాపారవేత్తల రంగప్రవేశంతో ఓటు సరుకైంది. ఓటు అనే సరుకును కొనుగోలు చేసే శక్తి పెట్టుబడిదారులకు మాత్రమే సాధ్యమన్న పరిస్థితి నెలకొంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.